# THE ANDHRA LEGISLATIVE ASSEMBLY DEBATES

# OFFICIAL REPORT

[illegible]

VOL. [illegible]

# ANDHRA LEGISLATIVE ASSEMBLY.

**Tuesday, the 6th March 1956.**

---

The House met in the Assembly Hall, Kurnool, at half-past eight of the clock, Mr. Speaker, (Hon. Sri R. Lakshminarasimham Dora) in the chair.

---

## I. QUESTIONS AND ANSWERS.

### STARRED QUESTIONS

*Malaria allowance to the Local Board Teachers of Rapur taluk in Nellore district.*

394—

* 71 Q.—SRI S. VEMAYYA: Will the Hon. the Chief Minister be pleased to state—

(*a*) whether the Government have received any representation made by S. Vemayya, M.L.A., in the month of December 1953, regarding disbursement of malaria allowance to the Local Board Teachers of Rapur taluk in Nellore district, in pursuance of G.O. Ms. No. 1372, (Finance), dated 19th December 1951; and

(*b*) if so, the action taken thereon ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(*a*) The answer is in the negative.

(*b*) Does not arise.

*Water-supply Channel Scheme to the tanks in Pakala, Bitragunta, etc.*

395—

* 390 Q.—SRI G. YELLAMANDA REDDI:—Will the Hon. Deputy Chief Minister be pleased to state the stage at which the Water-supply Channel Scheme to the tanks in Pakala, Bitragunta, Kandukur taluk, Nellore district stands now ?

THE HON. SRI N. SANJEEVA REDDI: —The scheme is included in the list of medium projects for execution under the provision of two crores in the Second Five-Year Plan. The remarks of the Board of Revenue on the financial and administrative aspects of the scheme are awaited.

SRI P. SUNDARAYYA:— ఈ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చాలా స్కీములు చేర్పించారు. ఆ విధముగా చేర్పించినవన్నీ ఆరంభిస్తారా? లేకపోతే ఏదో ప్రజలను ఊరకనే తృప్తిపరచటానికి యీ స్కీములన్నీ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చేర్పించామని చెప్పి బడ్జెటులో చూపించారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ద్వితీయపంచవర్ష ప్రణాళికలో యింకాచాలా స్కీములు చేర్పించాము. ఇవికాదు. కేంద్ర ప్రభుత్వమువారికి పంపినవాటిల్లో వారు approve చేసినవే యిందులో చూపించబడ్డాయి. Approve అయినవి మాత్రమే తీసుకుంటున్నాము. మనకు రెండు కోట్లవరకు provision ఉంటే, నాలుగు కోట్ల విలువగల స్కీములు పంపాము. అన్నీ approve అయి ఎట్లాగోరావు. Approve అయివచ్చేవి యీ రెండు కోట్లవరకు limit అయి approve అయివస్తాయి. అందువల్ల approve అయినవిమాత్రమే మనము తీసుకుంటాము. అవి రెండు కోట్లవరకే limit పెట్టుకొని ప్రారంభిస్తాము.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా, నాలుగు కోట్ల విలువగల స్కీములు కేంద్ర ప్రభుత్వానికి పంపించామని మంత్రిగారు చెప్పారు. అయితే యీ స్కీములకు ఏదైనా priority అనేది వున్నదా? ఈ స్కీములు పంపేముందు ఫలానా స్కీముకు priority యిస్తాము అనేది నిర్ణయము చేసే పంపించారా? లేకపోతే, అన్నిచేర్చి priority సంగతి ఆలోచించకుండానే పంపించారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— Investigate అయినవి యీ ప్రభుత్వానికి చాలా స్కీములున్నాయి. అందులో కొంచెము better గా వున్నవిగాచూచి పంపించాము. కేంద్ర ప్రభుత్వమువారు approve చేసినవే మనము తీసుకుంటాము. Approve అయివచ్చినతరువాతనే priority fix చేస్తాముగాని ముందుగా fix చేసి పంపడము అనేదిలేదు.

6th March 1956]

SRI PILLALAMARRI VENKATESWARLU :— కేంద్ర ప్రభుత్వానికి పంపించేవి రెండు కోట్లకు సరిపోతాయో లేదో చూడడము వారే నిర్ణయించడముకంటే మనయొక్క అవసరములకు తగినట్లుగా చూచి మనమే యీ రెండు కోట్లకు సరిపోయేవి పంపించడము మంచిదని అంటారా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— కేవలం రెండు కోట్లకుపంపితే చాలదు అని నాలుగు కోట్లకు స్కీములు పంపించాము. కేంద్రమువారు రెండు కోట్లకు అనే చెబితే రెండు కోట్లకు ఎందుకు మనము ఒప్పుకొనిపంపించాలి ? నాలుగు కోట్లకు స్కీములు పంపితే అందులో రెండు కోట్లకు సరిపోయేవరకు స్కీములు వారు approve చేసిపంపుతారు. మనము రెండు కోట్లకేపంపితే అందులోనివి ఏవైనా కొన్ని approve కాకపోతే వారు approve చేసినంతవరకే మనము limit చేసుకోవలసివుంటుంది. అప్పుడు యీ రెండు కోట్లకు తగ్గిపోతే తగ్గిపోవచ్చు. అట్లా కాకుండా నాలుగు కోట్లకుపంపించితే అంత వరకు వారిమీద pressure తెస్తే మనకు యిస్తామన్న రెండు కోట్లవరకు approve చేసిపంపుతారు. అంతవరకు limit చేసుకొని మనము ఆరంభించుకోవచ్చు. రెండు కోట్లవరకు సరిపోయే స్కీము కేంద్ర ప్రభుత్వమువారే నిర్ణయించి approve చేసిపంపుతారు. ఆ నిర్ణయించే అధికారముకూడా వారిదేగాని మనకులేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU :— కేంద్ర ప్రభుత్వమువారు రెండు కోట్లవరకు స్కీము అంగీకరించినప్పుడు యీ రెండు కోట్లకు సరిపోయే స్కీములు యేమిటో మనమే నిర్ణయించుకునే అధికారము మనకు ఉన్నదా, లేదా ?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ఇందులో general principle ఒకటివున్నది. ఈ ప్రభుత్వానికి పది లక్షలవరకు అధికారమువున్నది. అంతవరకు కేంద్ర ప్రభుత్వమువారివద్దకు వెళ్లవలసిన అవసరములేదు. అంతకు ఎక్కువ గల స్కీములుఅయితే, అది మనము నిర్ణయించుకొన్నప్పటికినీ కేంద్ర ప్రభుత్వమువారి approval కావలసివుంటుంది. ఇప్పుడు యీ ప్రభుత్వము follow అయ్యే principle కేంద్ర ప్రభుత్వము వారి instructions ప్రకారమే. అంటే, వారి instructions ఆ విధముగావున్నవి. చిన్నచిన్న స్కీములు అయితే, అంటే 5 లక్షలవి, 6 లక్షలవివుంటె అప్పుడు వాటియొక్క approval కోసమువారివద్దకు పోనక్కరలేదు. పదీ లక్షలకు మించితే మాత్రము వారివద్దకు పంపవలసినదే. వారి approval పొంది

తీరవలసిందే. శాంక్షను చేస్తామనిచెప్పిన రెండు కోట్ల స్కీములలో గూడా యిందులో వేటికైనా ఒకదానికి బాగా income రాదనో సరియైనది కాదనో, యింకా ఏదో కారణముతో యిది పనికిరాదనో యీ విధముగా ఏవైనావుంటే అవి approval చేయకుండా తీసివేయవచ్చు. అప్పుడు అవితీసివేస్తే యీ రెండు కోట్లకు రావలసిన వాటిల్లో తగ్గిపోవచ్చు. అప్పుడు మనమే losers అవుతాముగదా! ఇటువంటి contingency avoid చేయటానికి మొత్తానికికొన్ని మంచివిగా చూచి నాలుగు కోట్లకుపంపితే అందులో వారు filter చేయగా approve అయ్యేవి అయినా రెండు కోట్లకు సరిపోయేవి తెచ్చుకోవచ్చునని వారు రెండు కోట్లకు అడిగితే మనము నాలుగు కోట్లకు స్కీములను select చేసి పంపేది. అంతేగాని మరేమికాదు.

*Moratorium for the debts of the Agriculturists.*

396—

* 207 Q.—Sri B. RAMAKRISHNA REDDI:—Will the Hon. the Minister for Revenue be pleased to state—

(a) whether the Government are contemplating to declare moratorium for the debts of the agriculturists; and

(b) if so, when?

The Hon. Sri K. CHANDRAMOULI:—

(a) and (b) The position of agriculturists and the provision of adequate credit facilities in the State is constantly under review and suitable measures will be taken from time to time. It will not be in the public interest to make any commitment about this matter.

Sri PILLALAMARRI VENKATESWARLU:— "ఈ వ్యవసాయదార్లయొక్క పరిస్థితి ప్రతి నిమిషము యే విధముగా మారుతున్నదో మనము చూస్తునే వున్నామని మంత్రిగారు గూడ చెప్పారు. వారి యొక్క అప్పులను గురించి మంత్రిగారు ఏదైనా ఒక statement యివ్వగలరా?"

The Hon. Sri K. CHANDRAMOULI:— దానికి వేరే ప్రశ్న వేస్తే, చెప్పగలను.

6th March 1956]

SRI L. LAKSHMANA DAS: — "ఈ వ్యవసాయదార్లకు, రాష్ట్రములో రైతులకు ఎంతవరకు అప్పులు పెరిగివున్నవో ప్రభుత్వానికి తెలుసునా ?

MR. SPEAKER:—That is just the question put by Sri. Venkateswarlu.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— "మారటోరియము తీసుకొనిరావడమా లేదా అనే ఆలోచన ఉంటే ప్రభుత్వానికి ఉండవచ్చు కాని, యీ రైతులకు వున్న అప్పులకుగాను ఏదైనా యింకొక విధముగా relief అయినా యివ్వటానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా ? "

THE HON. SRI K. CHANDRAMOULI:— ప్రభుత్వం ఆలోచిస్తున్నదండి. "

SRI PRAGADA KOTAIAH:— రైతులకు debt relief measures introduce చేయడముతోబాటు artisans కు గూడ ఏదైనా relief ఆలోచిస్తున్నదా ప్రభుత్వం ? లేకపోతే, యీ relief అనేది ఒక్క రైతులకు మాత్రమేననియా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఈ విషయములో వారికి గూడ కొంతవరకు ఆర్థికంగా కొన్ని అభివృద్ధికరమైన విధానాన్ని తలపెట్టడమే కాకుండా, కో-ఆపరేటివ్ సొసైటీలని, rural credit banks అని యిటువంటివి వృద్ధిచేసి, సౌకర్యాలు కలిగించాలని ప్రభుత్వము యిదివరకే తలపెట్టింది. ఆ విషయములో కార్యక్రమము ప్రభుత్వం జరుపుచున్నది. "

SRI E. AYYAPU REDDI:—ఇలాంటి బిల్లును తీసుకొని రాక పూర్వము కోర్టులలో రైతులమీద ఎంతవరకు డిక్రీలు పొందబడియున్నవి ? ఆ డిక్రీలు ఎంతకాలమునుంచి pending గా ఉన్నవి ? అందువల్ల రైతులకు ఏ విధమైన హాని కలిగింది ? ఇటువంటి వివరాలు సేకరించటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఇదివరకే యిటువంటి ప్రయత్నాలు ప్రభుత్వమునకున్నవి. అప్పుడప్పుడు ప్రయత్నాలు చేస్తునే ఉన్నది. దాన్నిగురించి constant గా అడగడము, ప్రభుత్వము ఆలోచించుతున్నదని చెప్పడము జరుగుతున్నదని నేను యిదివరకే చెప్పాను.

SRI P. NARASIMHAPPA RAO:— మంత్రిగారు యీ విషయము ఆలోచిస్తున్నామని అన్నారు. అంటె పెద్ద పెద్ద వాళ్ల తాలూకు డబ్బు వున్నా, ప్రభుత్వానికి డబ్బు వున్నా, ఆ డబ్బు తీసుకొని ఖర్చు చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? ప్రభుత్వమునకు రైతులు యివ్వవలసిన అప్పులు గూడా వున్నవి గదా అవి యేమైనా సున్న చుట్టించటానికి గూడా ఆలోచిస్తున్నదా? లేదా? అనే అడుగుచున్నాను.

THE HON. SRI K. CHANDRAMOULI:—"అవి అన్నీగూడ అవసరాలను బట్టి వుంటవిగాని మామూలుగా ప్రభుత్వము డబ్బును మాత్రము మేము వుపయోగించము.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా, రైతుల అప్పులను గురించి statement యివ్వటానికి అవకాశము యిప్పుడుకాదని సెలవిచ్చారు. అయితే రైతులకు general గా యిదివరకు కంటె అప్పులు చాలా పెరిగిపోయి వున్నవని యీ మధ్యనే ప్రకటించబడియున్నది. వాటినైన ప్రభుత్వము ఆలోచనలోకి తీసుకుంటుందా?

THE HON. SRI K. CHANDRAMOULI:– ఇది వరకే రైతులకు కొంతమటుకు పెరిగినవనే ఆలోచన తీసుకుంటే, పోయిన సంవత్సరము కంటే, యీ సంవత్సరము పంట కొంతవరకు బాగానే పండిందని తెలుస్తున్నది. అందువల్ల యీ సంగతిని గురించి యిప్పుడు ఆలోచించడము లేదు.

SRI B. RAMAKRISHNA REDDI:— ఇదివరకు Provincial Congress Committee వారు ప్యాసు చేసినా, United Legislature పార్టివారు ప్యాసుచేసినా, యింకా యీ మారటోరియము అనేదాన్ని గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నదా? అనే ప్రశ్న యింతవరకు ఎన్నోసార్లు వచ్చింది గదా! దాన్నిగురించి ప్రభుత్వము యేమి చేసింది?

THE HON. SRI K. CHANDRAMOULI:—'దానిని గురించి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని నేను ఇదివరకు ఉన్న పరిస్థితులను బట్టి చెప్పాను కాని ఇప్పుడు అటువంటి పరిసితులు లేవు.

SRI N. P. CHANGALRAYA NAIDU:— ప్రభుత్వము యొక్క అవసరాలను బట్టి వసూలు చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు, అవసరమంటే, ప్రజల అవసరాలా, లేకపోతే ప్రభుత్వ అవసరాలా?

THE HON. SRI K. CHANDRAMOULI:—ప్రజలు, ప్రభుత్వము, యీ యిద్దరియొక్క అవసరాలను బట్టీ కూడా.

6th March 1956]

SRI G. NARASIMHA MURTHI:- అధ్యక్షా, ఈ మారటోరియమ్ బిల్లు బాధపడే వారికొరకని వుద్దేశించబడింది కాబట్టి, ప్రభుత్వము నుంచి పోయిన గోదావరి వరదల సమయములో ప్రజలు తీసుకొన్న అప్పులు గూడా చాలా వున్నవి. అవి తిరిగి ప్రభుత్వానికి చెల్లించలేక చాలా యిబ్బందులు పడుతున్నారు. వాటినిగురించి గూడ చాలా ఆందోళన వున్నది. ఆ అప్పుల విషయములో గూడ వాయిదా యివ్వడమనేది ప్రభుత్వము ఆలోచిస్తున్నదా ?

THE HON. SRI K. CHANDRAMOULI:— ఇప్పుడు అటువంటి వాయిదాలు యేవీ యివ్వడములేదు. కొంతవరకైనా యీ అప్పులు వసూలు అయితేనే, రైతుల పరిస్థితి, గోదావరి వరద బాధితుల పరిస్థితి గూడ బాగుచేయటానికి వీలుకలుగుతుంది.

SRI PRAGADA KOTAIAH:— అప్పుల భారముతో కృంగిపోతున్న చేతిపనులు చేసేవారికి సహకార సంఘాలద్వారా సహాయము చేస్తామని మంత్రిగారు చెప్పారు. కాని ఆ సహకార సంఘాలకు వెలుపల వుండేవారు లక్షలకొద్దీ వున్నారు. వారి విషయము కూడ ప్రభుత్వము ఏదైనా ఆలోచిస్తున్నదా ?

MR. SPEAKER:—This question is about agriculturists and not about artisans.

*Casuarina Plantation Scheme in Kavali taluk.*

398—

*208 Q.—SRI B. RAMAKRISHNA REDDI:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) the amount spent on the Casuarina Plantation Scheme in Kavali taluk;

(b) the area brought under the scheme; and

(c) whether the scheme has proved profitable ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) Rs. 2,75,478-8-0 up to end of March 1955.
(b) 2981.5 acres.
(c) Yes, Sir.

SRI B. RAMAKRISHNA REDDI:— ఈ ప్రకారంగా కొన్ని ఏండ్లనుంచి వేస్తోంటే ఏమీ ప్రయోజనకారిగా కనబడలేదని తెలుస్తోంది. అటువంటి పరిస్థితులలో దాన్ని abolish చేయడానికి ప్రయత్నం చేయకూడదా ?

THE HON. DR. B. GOPALA REDDI:—Whether the scheme has proved profitable అంటే 'Yes' Sir అని చెప్పాను. ఆదాయంగా వున్న దాన్ని వదలుకోవడం ఎందుకు?

SRI B. RAMAKRISHNA REDDI:— అక్కడుండే పరిస్థితులనుబట్టి కనుక్కొన్నట్లయితే ఆప్రకారంగా profitable గా కనబడడంలేదు. లేఖలనుబట్టి ఆప్రకారంగా profitable అని అంటున్నారేగాని, ఆ వుంటున్న పరిస్థితులను బట్టి కనుక్కున్నట్లయితే practical గా మాకు కనబడినట్లులేదే! అందుచేత ఆ scheme ను మళ్ళీ పరిశీలించి దాన్ని stop చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—I will go into the question.

SRI S. VEMAYYA:— ఈ casurina plantation coastal areas లో ముఖ్యంగా కావలి తాలూకాలో వృథాగానే భూమి అంతా వుంది. కాబట్టి అక్కడ యీ casurina plantations అభివృద్ధి చేయడానికి పభుత్వం ఏమైనా ఆలోచిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:— ఎక్కడెక్కడ వసతి వుందో అక్కడ ప్రయత్నాలు చేస్తూనే వున్నారు.

*Leather goods purchased by the Inspector-General of Prisons.*

399—

* 650 Q.—SRI M. RAJESWARA RAO:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) the particulars of the leather-goods purchased by the Inspector-General of Prisons (Jails) and the amount spent therefor for each of the districts during the year 1954-55; and

(b) the agencies which supplied those leather-goods during the year ?

6th March 1956]

THE HON. SRI N. SANJEEVA REDDI :—

(a) and (b) The particulars are furnished below :—

| | | |
|---|---|---|
| 1. | Visakhapatnam District. .. | 60 pairs of sandals and 11 belts for warders from M/s A. M. S. Madar Sahib Maricayar, Leather Merchants, Vellore for Rs. 480/ |
| 2. | Nellore District. .. | 2 pairs of boots from the Central Jail, Vellore and 3 pairs of boots, 17 pairs of Chappals, 2 Warder belts from M/s A. M. S. Madar Sahib Maricayar, Leather Merchants, Vellore for Rs. 215-8-0. |

SRI PILLALAMARRI VENKATESWARLU :— అన్ని Vellore లోనే కొంటున్నామని చెప్పారు. మన ఆంధ్రదేశంలో ఎక్కడా ఏ firm కూడ ఈ చెప్పులు చెయ్యమని చెప్పారాఅండి.

THE HON. SRI N. SANJEEVA REDDI :— మొట్ట మొదట tender లు call for చేస్తారు. ఎవరిది తక్కువ tender ఐతే వారిది తీసుకుంటారు. ఆంధ్ర దేశంనుంచి వచ్చిన tender లు ఎక్కువైనా తీసుకోమని మీ భావం అయ్యేపట్ల ఇకమీదట అట్లాగే చేస్తాం.

SRI PRAGADA KOTAIAH :—చెప్పుల పనివారల ఆర్థిక పరిస్థితులను చక్క చెయ్యడానికి అక్కడక్కడ సహకార సంఘాలు పెడుతున్నారు గదా! వారికేదైనా preference ఇచ్చి వారి దగ్గరనుంచి చెప్పులు కొనేందుకు ప్రభుత్వం పూనుకుంటుందా?

THE HON. SRI N. SANJEEVA REDDI :—Tenders call for చేసి lowest tender accept చెయ్యడం అనేది పరిపాటిగా మేము చేస్తున్నాం. కొన్ని విషయాలలో అంటే P.W.D. లో మాత్రం ఈ సహకార సంఘాలకు పదివేల రూపాయలలోపు పని వుంటే tenderలు call forచెయ్యకుండా societies కు ఇవ్వమని చెప్పాం. ఆ rules అన్నిటికీ apply చేస్తే కొంచెం mis-use అయ్యే ప్రమాదం ఉంది. ఇప్పుడు P.W.D. లో ఆ పని చేస్తున్నాం. అక్కడ అనుభవాన్నిబట్టి చూచి తరువాత ఈ purchases కావలసియుంటే orders యిస్తాం.

SRI T. JIYYAR DAS :— అధ్యక్షా, ఈ చర్మకారకం ఒక వర్గానికే పరిమితమైయున్నది. ఆవర్గం వారితో ఏర్పాటు చేసినటువంటి Co-operative సొసైటీలకైనా preference ఇస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI :— Preference అంటే ఖరీదు, quality సమానంగా ఉన్నప్పుడు తప్పకుండా మనవాళ్లవే కొంటాం. అది నిస్సందేహం. Prices లో గాని quality లో గాని ప్రభుత్వానికి నష్టం వచ్చేలాగుంటే కొనం. ఇంకా దీనిలోకి ఆ rule apply చెయ్యలేదు.

SRI PRAGADA KOTAIAH :—అధ్యక్షా, వారి ఆర్థిక పరిస్థితులను చక్కచేయడానికి పెట్టిన సంఘాలకు కనీసం ప్రభుత్వమే ప్రోత్సాహం ఇవ్వకపోయినప్పుడు, ఇంకా ప్రజల దగ్గరనుంచి ఏ విధంగా ప్రోత్సాహం వస్తుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది?

THE HON. SRI N. SANJEEVA REDDI :— ప్రోత్సాహం ఇవ్వడానికి ఎన్నో మార్గాలున్నాయి. ఈ రకంగా ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతో ఉద్యోగస్థులతో మీ యిష్టంవచ్చినచోట కొనండి అని చెప్పడానికన్న ప్రోత్సాహం ఇవ్వడానికి ఎన్నోపద్ధతులున్నాయి. Financial help ఇవ్వడమో, లేక ఇంకేమైనా ఇవ్వడమో అట్లాంటి పద్ధతులను అనుసరించవచ్చును గాని, officers ను మీ యిష్టం వచ్చినచోట కొనండి, ప్రోత్సాహం ఇవ్వండి అంటే అది ఎక్కడకు దారితీస్తుందో, చాలాప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీయవచ్చుననే భయం మాత్రం వున్నది.

SRI P. NARASIMHAPPA RAO :—అధ్యక్షా, తక్కువ tender లుంటే ఇస్తామని మంత్రిగారు సెలవిచ్చినారు. మొట్టమొదట గవర్నమెంటుకు నష్టములేకుండా తక్కువ టెండరులు ఇవ్వడం, తరువాత revised estimates లో ఆ కురదలా వాటికి కలపడం జరిగేసంగతి గవర్నమెంటుకు తెలుసునా ? మొత్తం అంకెలే చూస్తున్నారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:—దీఅ సరే గాని చెప్పులకు revised estimates వుండవు. ఒక్క ఎసిమేటే.

SRI M. RAJARAM:—అధ్యక్షా, ఈ tenderలు లేకుండా Government Tanning demonstration parties అని రెండో, మూడో open చేసి నడుపుతున్నారు. ప్రభుత్వం వారిదగ్గరనుంచి ఈ చెప్పులు ఎందుకు తీసుకోకూడదు? అట్లా తీసుకోడానికి ఏమైనా ఆటంకాలున్నాయేమో సెలవిస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఆలోచిస్తామండి.

SRI SHEIK MOULA SAHEB:—అధ్యక్షా, ఈ tender లు contractor లకు ఇచ్చినప్పటికిన్నీ, సంఘాలకిచ్చినప్పటికిన్నీ ఆ రోజు ధరలకూ ఈ రోజు ధరలకూ వ్యత్యాసం ఉన్నది కాబట్టి షెడ్యూల్డు ధరలలో షెడ్యూలు మార్పు ఏమైనా చేస్తారా?

THE HON. SRI N. SANJEEVA REDDI:— ఎట్లా scheduled చేస్తాం? దీనికి ధరనుబట్టి అని మీరే చెబుతున్నారు. ఆ రోజు ధరకు ఈరోజు ధరకూ తేడావుంటుందని, చర్మం ఖరీదు ఎట్లా వుంటుందో చెప్పుల ఖరీదు అట్లా మారుతూవుంటుంది. చర్మం ఖరీదునుబట్టి చెప్పుల ఖరీదు మారినప్పుడు మనం దాన్ని ఎట్లా కంట్రోలు చెయ్యడానికి వీలవుతుంది?

SRI P. GUNNAYYA:—ఈ చర్మకారక సంఘాలు మన రాష్ట్రంలో అన్ని జిల్లాలోనూ ప్రభుత్వం ఏర్పాటు చేశారా?

MR. SPEAKER:—అది వేరు ప్రశ్న.

*Labour Revenue Inspectors in the Welfare Department.*

401—

* 192 Q.—SRI M. RAJARAM:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) the number of Labour Revenue Inspectors in the Welfare Department;

(b) the number of upper division and lower division clerks in the District Welfare Offices; and

(c) the number of Harijans out of clauses (a) and (b) in the District Welfare Office, Anantapur ?

THE HON. SRI G. LATCHANNA :—

(a) Fifty;

(b) Upper division clerks 28, lower division clerks 41; and

(c) Number of Harijans out of Item (a) 2; Item (b) Nil.

*(a)* 50 అంది

*(b)* 28 upper division clerks, 41 lower division clerks.

*(c)* item *(a)* లో Harijans ఇద్దరు. Item *(b)* లో Nil.

SRI M. RAJARAM :—ఈ Harijan Welfare Department ప్రత్యేకంగా వుండికూడా అర్జీలు వ్రాసుకుంటే ఆలస్యం జరుగుతోంది. ఇండ్ల స్థలాలకు అర్జీలిచ్చుకుంటే సంవత్సరాల పర్యంతం జరిగిపోతోంది. అట్లా కాకుండా చూడడానికి ఈ special staff కు ప్రభుత్వం ఏమైనా తాఖీదులు పంపుతారా?

THE HON. SRI G. LATCHANNA :— చాలాసార్లు అటు వంటి హెచ్చరికలు చేయడం జరిగిందని ఇదివరకే మనవిచేశాను. ఇండ్లస్థలాలు finalise చేయడంలో చాలాచురుగ్గానే పని జరిగిందని మనవి చేస్తున్నాను.

SRI B. SANKARAIAH :— ఇప్పుడు రెండుమూడు తాలూకాలకు కలసి ఒక Labour Revenue Inspector వుంటున్నాడు. అల్లాంటప్పుడు ఇప్పుడిచ్చిన schedule లో ఆయనవచ్చి చూడలేని పరిస్థితు లేర్పడ్డాయి. అందువల్ల దాన్నిగురించి వెంటనే ఆలోచించి అవసరమైతే ఎక్కువ officer లను వేస్తారా?

THE HON. SRI G. LATCHANNA :—Labour Inspector, Labour Department వేరు. ఈ house sites ని గురించి చూసేవారు Revenue Inspector లు. అక్కడున్నటువంటి కేసులనుబట్టి staff appointment జరుగుతుంది.

SRI P. VENKATASUBBAYYA:— ఈ Labour Inspector లు ఉద్యోగంలో ప్రవేశించిన తరువాత అనుభవం గడించి హరిజన వాడలకు పోయేది నేర్చుకున్న తరువాత వారిని immediate గా transfer చేస్తున్నారు. అల్లాకాకుండా కనీసం మూడు సంవత్సరాలపాటైనా ఒకే స్థలంలో ఉంచేందుకు ఏర్పాటు చేస్తారా?

THE HON. SRI G. LATCHANNA:— అటువంటి కేసులేమీ ప్రభుత్వ దృష్టికి రాలేదు. తెలియజేస్తే ఆలోచిస్తాం.

SRI V. VISWESWARARAO:— అధ్యక్షా, ఈ సంవత్సరం బడ్జటులో labour department కి ఇళ్ల స్థలాలకు ఏమీ డబ్బు కేటాయించలేదు. అందువల్ల వీరిని ఉంచుతారా? ఈ department ని కూడా రద్దు చేస్తారా?

THE HON. SRI G. LATCHANNA:—బడ్జటులో కేటాయింపు ఉన్నదండి.

*Publication of S.S.L.C. Examination results in the Andhra Gazette.*

402—

* 353 Q.—SRI VAVILALA GOPALAKRISHNAYYA:—Will the Hon. the Chief Minister be pleased to state why the lists of successful candidates of S.S.L.C. Public Examination and VIIIth Standard Higher Education of 1954 were published in the *Andhra Gazette* in the month of July 1955 and August 1955 respectively?

THE HON. DR. B. GOPALA REDDI:—Due to pressure of work at the Government Press, Kurnool the manuscript matter was entrusted for printing to private presses with a view to publishing the final lists ultimately in the *Andhra Gazette*. But the private presses which could not cope-up with the work in time delayed sending the proofs for check and hence their delayed publication in July and August 1955 respectively.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా! అసలు ఈ results publish చెయ్యడము అనేది ఆలస్యంగా జరగడం వల్ల తరువాత ప్రధానముగా కాలేజీ లకు పోయేవారికి కష్టముగా ఉంటుంది. మళ్లీ సంవత్సరము publish అగుతూవున్నవి. వాటి ప్రయోజనము ఏమిటి? పత్రికలలో ప్రకటించినప్పుడు ఇవికుడా గెజెటులో ప్రకటించే ఏర్పాటు చేస్తారా?

THE HON. DR. B. GOPALA REDDI:— ఆలస్యముగా పబ్లిషు అవడంవల్ల కొంప మునిగిపోవడంలేదు అంటాను.

SRI S. VEMAYYA:— ఈ results publish చెయ్యడం Government press కు కాకుండా private press లకు ఇవ్వడంవల్ల రహస్యం బైటపడే ప్రమాదం ఉన్నదన్న విషయం ప్రభుత్వానికి తెలుసునా?

THE HON. DR. B. GOPALA REDDI:—ఒకసారి results publish అయిన తరువాత రహస్యం బైటపడేది ఏమీలేదు. ఎక్కడైనా ఫర్వాలేదు. ఎక్కడ తొందరగా వేస్తే అక్కడ అచ్చు వేయిస్తారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— Formal publication చెయ్యడము అంటారా సరే. కాకపోతే కొందరి numbers రావడములో మళ్లీ నెంబర్లు మారుతున్నవి. ఇన్ని మార్పులకు అవకాశము ఉన్నప్పుడు official statement ఇస్తే పోతుంది. అందు చేత Official Gazette లో వెంటనే ప్రకటించడానికి ప్రయత్నంచేస్తారా? అలా చెయ్యకపోయినందున నష్టం వస్తుంది. కొంపమునిగిపోయే పరిస్థితులు ఉన్నవి.

THE HON. DR. B. GOPALA REDDI:— మార్పులుఉంటే Head Masters కు తెలుపుతారు. Candidates కు ఏమి యిబ్బందిలేదు. Official గా record ఉండవలెను కనుక publish చేస్తారు. candidates కు ఏమి ఇబ్బంది కలుగలేదని నాకు తెలుసును.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— Candidates కు కాదు, Head Masters కు తెలియచేస్తున్నాము అన్నారు. ముందు pass అయినారని list వస్తుంది. తరువాత లేదని వస్తుంది. అందు వల్ల ఖచ్చితముగా గవర్నమెంటువారు accurate list తయారుచేసి errors లేకుండా చేయవలయును.

MR. SPEAKER:— తప్పులు లేకుండా చేయమంటారు.

(b) the number of house-sites granted up till now from the inception of the scheme ?

THE HON. SRI N. SANJEEVA REDDI:—

(a) 1. Cheepurupalli—68.
2. Palakonda—15.
3. Bobbili—37.
4. Salur—9.
5. Parvatipur—24.
6. Ichapur—6.
7. Sompeta—11.
8. Tekkali—11.
9. Pathapatnam—12.
10. Narasannapeta—14.
11. Srikakulam—12 .

(b) About 300 Harijan families.

(ఎ) చీపురుపల్లి 68
పాలకొండ 15
బొబ్బిలి 37
సాలూరు 9
పార్వతీపురం 24
ఇచ్ఛాపురం 6
సోంపేట 11
టెక్కలి 11
పాతపట్నం 12
నరసన్నపేట 14
శ్రీకాకుళం 12

(బి) 300 వందల హరిజన కుటుంబాలకు ఇండ్ల స్థలాలు ఇవ్వడము జరిగింది.

SRI P. GUNNAYYA:—అధ్యక్షా! ఇప్పుడు 12 దరఖాస్తులే ఉన్నాయి అన్నారు. సోంపేటనుంచే సుమారు 200 దరఖాస్తులు ఇచ్చేము. పాతపట్నంలో కూడా దరఖాస్తులు పంపినారు. వాటిని గురించి చర్య తీసుకొనవలెనని మనవి చేస్తున్నాను.

THE HON. SRI G. LATCHANNA:— పూర్వ ప్రశ్నకు సమాధానము ఇచ్చినప్పుడు వ్రాసేటప్పటికి వచ్చిన పిటీషనుల సంఖ్య దానిలో ఉన్నది. దరిమిలా ఇచ్చినవి వేరుగా ఉండవచ్చును.

*Varadaraja Project in Nandikotkur taluk.*

403—

* 707 Q.—Sri E. AYYAPU REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(a) whether the investigation of the 'Varadaraja Project' in Nandikotkur taluk is completed; and

(b) when the execution of the project is likely to commence ?

The Hon. Sri N. SANJEEVA REDDI:—

(a) Yes.

(b) The proposals are under examination by the Special Chief Engineer (Irrigation) and they will be considered by Government when received.

Sri E. AYYAPU REDDI:—క్షామ ప్రాంతానికి ఎక్కువగా ఉపయోగపడే ఈ స్కీమును రెండు సంవత్సరాలలో అయినా ప్రారంభిం చేటందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా?

The Hon. Sri N. SANJEEVA REDDI:— ఇంతకు ముందు నెల్లూరు జిల్లా ఆత్మకూరు విషయములో నేను చెప్పిన పరిస్థితి దీనికి కూడ ఉన్నది. ఇదికూడా 2nd plan scheme లలో ఉన్నదని నాకు తెలుసును. చాలారోజులనుండి investigation లో ఉన్నది. Reservior ఆ? అనకట్ట ఆ అని final గా examine చేస్తున్నారు. Examine చేసిన తరువాత Compared to other schemes ఇది బాగా ఉన్నదని తెలిస్తే తప్పకుండా ఇండియా గవర్నమెంటువారుకూడా అంగీకరిస్తారు. అనుమతి వచ్చిన వెంటనే ప్రారంభిస్తామని హామీ ఇస్తున్నాను.

*Applications from Harijans in Srikakulam District for house-sites.*

404—

* 201 Q.—Sri K. PUNNAIAH:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state—

(a) the number of applications received from each taluk of Srikakulam district Harijans, for the grant of house-sites; and

SRI M. SATYANARAYANA RAJU:— చీపురుపల్లిలో 300 హరిజనులకు house sites ఇచ్చేరు. అన్నారు ఎక్కడ ఇచ్చేరో చెప్ప గలరా?

THE HON. SRI G. LATCHANNA:—Notice కావలెను.

SRI P. GUNNAYYA:— అధ్యక్షా! 300 కుటుంబాలకు శ్రీకాకుళంలో ఇండ్ల స్థలాలు ఇచ్చేము అన్నారు మంత్రిగారు. ఏవి గ్రామములలోనో శలవిస్తారా? ముషిడివలసకు మాత్రము అయిదు ఇండ్లను ఇచ్చేరు. మరే గ్రామానికి స్థలం ఇవ్వలేదని అధ్యక్షులవారిద్వారా మనవి చేస్తున్నాను.

MR. SPEAKER:— సందేహిస్తున్నారా ఏమిటి ?

THE HON. SRI G. LATCHANNA: 300 కుటుంబాలకు అనే సంగతి ఈ స్కీము ఉద్భవించిన తేదీనుండి సమాధానము ఇచ్చిన తేదీవరకు ఇచ్చినలెఖ్క చెప్పడం జరిగింది. సంఖ్యా వివరాలు లేవు. గౌరవ సభ్యులు ఉత్తరం వ్రాసినట్లైతే వివరములు ఇస్తాము.

SRI G. NAGESWARA RAO:— ఈ 300 ఇండ్ల స్థలాలు యిచ్చామన్నారు. అయితే యీ స్కీమ్ అమలులోకి వచ్చింది మొదలు ఆ జిల్లాలో యిండ్ల స్థలాలకు కేటాయించిన మొత్తం ఎంత? దానిలో ఎంత ఖర్చు పెట్టేరు?

THE HON. SRI G. LATCHANNA:— ప్రస్తుతము నావద్ద కాగితాలలో పూర్తి వివరాలు లేవు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— ఇప్పుడు సుమారు 10 సంవత్సరములు అయింది ఈ స్కీము ప్రారంభించి. 300 కుటుంబాలకు ఇచ్చేరు. హరిజన కుటుంబాలందరికి ఇస్తే ఎన్ని వందల సంవత్సరాలు అవుతుందో లెఖ్కవేసి చెబుతారా?

THE HON. SRI G. LATCHANNA:— కొన్ని చోట్ల 300 అయితే మరోకచోట 1200 ఇచ్చిన ప్రాంతాలుకూడ ఉన్నవి. ఎక్కువగా demand ఉన్నచోట ఎక్కువ, తక్కువగా demand ఉన్న చోట తక్కువ ఇవ్వడం జరిగింది.

SRI P. SUNDARAYYA:— శ్రీకాకుళంలో వ్యవసాయ కూలీలు జనాభానుబట్టిచూస్తే లక్ష కుటుంబాలు ఉంటవి. 300 కుటుంబాలకు ఇండ్లస్థలాలు ఇవ్వడానికి 10 సంవత్సరాలయినది. అందరికి ఇండ్ల

సౌకర్యం కలిగించడానికి వెయ్యి సంవత్సరాలు పట్టవచ్చును. అందుచేత ప్రభుత్వం అక్కడలో ఏర్పుచేసి హరిజనులకు త్వరగా ఇండ్లు ఇచ్చేదానికి చర్య తీసుకుంటారా?

THE HON. SRI G. LATCHANNA: — ఇండ్ల స్థలాలు ఇవ్వడం అనేది అందరికి కాదు, ఇళ్ళు లేనివారికే. తరువాత వచ్చిన దరఖాస్తులు కేటాయించిన డబ్బునుబట్టి రాష్ట్రవ్యాప్తముగా సర్దుబాటు చేస్తున్నారు. వీలైనంత త్వరలో అవకాశాన్నిబట్టి అందరకు, ఎక్కువగా, త్వరగా చెయ్యాలెను అనే ప్రయత్నమేగాని మరి ఎవరిని కించపరచాలని లేదు.

SRI A. YERUKU NAIDU:— హరిజనులకు ఇండ్లు సేకరించడములో Land Acquisition Act వల్ల జాప్యం జరుగుతూ ఉన్నది. సభ్యులు ఆంధువిషయమై మనవి చేస్తున్నారు కాబట్టి దానిని సవరించడానికి ప్రభుత్వము పూనుకుంటుందా?

THE HON. SRI G. LATCHANNA:— రివెన్యూ డిపార్టుమెంటువారు Land Acquisition Act పరిశీలన జరుపుతూ ఉన్నారు. Welfare కార్యక్రమము తొందరగా జరిపించడానికి department వారికి Emergency rules క్రింద కార్యక్రమము జరిపించాలని హెచ్చరించడం జరిగింది. తొందరగా జరగడానికి ఏర్పాట్లు జరుగుతున్నది.

SRI S. VEMAYYA:— 300 కుటుంబాలకు House sites provide చేసేము అన్నారు. Acquire చేసినవా లేక గవర్నమెంటు స్థలాలు poramboke లలోకూడా ఇవ్వడం తటస్థించిందా. అటువంటివి కూడా ఏమైనా కలవు ఉందా?

THE HON. SRI G. LATCHANNA:— నావద్ద ready గా సమాధానం లేదు.

SRI PILLALAMARRI VENKATESWARLU:— దరఖాస్తులు పెట్టినవారి సంఖ్య ఎంతండీ?

THE HON. SRI G. LATCHANNA: — మొత్తము దరఖాస్తుల సంఖ్య మీకు చదివి వినిపించేను. చీపురుపల్లి 68.

MR. SPEAKER:—The question was already answered.

*Provident fund of teachers in District Board Schools.*

406—

* 483 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether the Government are aware of the fact that the Provident Fund of teachers employed in the District Board Schools of Rayadrug, Alur and Adoni taluks, at the time of the formation of the Andhra State has not yet been transferred to their accounts till now;

(b) whether any representation was made to the Chief Minister regarding the same; and

(c) if so, the action taken by the Government in the matter?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) The answer is in the affirmative.

(b) The answer is in the affirmative.

(c) The matter is under consideration.

SRI N. C. SESHADRI:— అధ్యక్షా! ఇప్పుడు సుమారు 2½ సంవత్సరాలుగా ఈ Provident fund అంతాగూడా మైసూరు ప్రభుత్వం దగ్గరనే ఉండిపోయింది. ఈ 2½ సంవత్సరాల కాలానికి వీరికి transfer చేసేసరికి ప్రభుత్వంవారు వడ్డీ ఏమైనా వేసియిస్తున్నారా? లేదా? Mysore ప్రభుత్వం the matter is under consideration అన్నారు. ఆ సమాచారం ఏదో తెలిసేవరకు ఈ ప్రభుత్వమే డబ్బు advance చేసి మైసూరు ప్రభుత్వంనుంచి రాబట్టుకునే ప్రయత్నం యేదైనా చేస్తుందా?

THE HON. DR. B. GOPALA REDDI:—ఇది త్వరలోనే పరిష్కారం అవుతుందని మేము ఆశిస్తున్నాం. Provident fund కు usual గా వుండే rate of interest, accumulate అవుతునే ఉంటుంది.

SRI B. RAMA REDDI:- అధ్యక్షా! టీచర్సు 4½ సంవత్సరాలు 5 సంవత్సరాలు చేసినప్పటికికూడా Provident fund కట్టుకునేదానికి అవకాశాలు లేకుండావున్నాయి. ఎందుకో మంత్రిగారు సెలవు యిస్తారా?

MR. SPEAKER:—అది వేరేప్రశ్న వేయాలి. ఇందులోకాదు.

SRI P. VENKATASUBBAYYA :— ఈ టీచర్సు యిలాఖా Provident fund మైసూరు Government లో ఎంత మొత్తం వుందో సెలవిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :— ఇది జిల్లా బోర్డులకు సంబంధించినది. మా దగ్గిర లెక్కలులేవు.

SRI S. NARAYANAPPA :— ప్రాథమిక ఉపాధ్యాయుల provident funds కాకుండా రాయదుర్గం తాలూకాలో ఉదాహరణకు కవేకల్లు అనే ఒక గ్రామంలో పంచాయితీవుంది. ఆ గ్రామంలో 20 వేల రూపాయలు High School building construction కుగాను జిల్లా బోర్డులో deposit చేసినారు. ఆ మొత్తంగూడా దీనితోబాటు వచ్చేటట్లు యేర్పాటు చేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI :— మనకు ఏవి మొత్తాలు రావాల్నో ఆ మొత్తాలను అన్నీకూడా రావడానికి ప్రయత్నిస్తాం.

SRI S. VEMAYYA :—ఇప్పటివరకు ఈ విషయంలో మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్నటువంటి చర్యలు యేమిటి ? ఎంతకాలంలో యిది పరిష్కారం అవుతుందని ప్రభుత్వం భావిస్తుంది?

THE HON. DR. B. GOPALA REDDI :- ఇక్కడ మన జిల్లా బోర్డు ప్రెసిడెంట్లు అంటే Special officers, కర్నూలు తర్వాత అనంతపురంలో ఉన్నటువంటివారు బళ్లారి డిస్ట్రిక్టు బోర్డు ఆఫీసర్లతో సంప్రదింపులు చేస్తున్నారు. అది త్వరలోనే పరిష్కారం అవుతుందనికూడా ఆశిస్తున్నాం.

SRI P. SUNDARAYYA :— మంత్రిగారు ఒక ఉప ప్రశ్నకు సమాధానం చెప్పుతూ, ఇది జిల్లా బోర్డులకు సంబంధించిన సమస్య, మావద్ద లెక్కలు లేవన్నారు. అంటే ఆంధ్ర రాష్ట్రంలోని జిల్లా బోర్డులు ప్రభుత్వం ఆధీనంలో లేక స్వతంత్రంగా ఉన్నాయా? లేకుంటే జిల్లా బోర్డులకు సంబంధించిన ప్రశ్నలు వేస్తే మంత్రివర్గం ప్రశ్నలకు సమాధానం చెప్పించేదానికి సాధ్యంకాదా ?

THE HON. DR. B. GOPALA REDDI :— చాలా విపులమైనటువంటి పరిశ్రమచేసి ఈ సమాచారములు సేకరించవలసి వుంటుంది. ఎందుకంటే అది అక్కడక్కడనుంచి తెప్పించాలి. ఇది బళ్లారి District Board నుంచికూడా తెప్పించవలసిన పరిస్థితి.

6th March 1956]

*Location of the office of the District Magistrate at Kurnool.*

407—

* 711 Q.—SRI E. AYYAPU REDDI:—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether there are any proposals to locate the office of the District Magistrate of Kurnool and Cuddapah at Kurnool?

THE HON. SRI N. SANJEEVA REDDI:—The presumption of the Honourable Member that there is a common District Magistrate for the two districts of Kurnool and Cuddapah is not correct. There is a separate District Magistrate for each of the districts of Kurnool and Cuddapah with Headquarters at Nandyal and Cuddapah respectively. There is no proposal for shifting the Headquarters of the District Magistrate, Kurnool from Nandyal to Kurnool.

*Construction of double line from Waltair to Vizianagaram (Main).*

408—

* 367-C. Q.—SRI P. GUNNAYYA:—Will the Hon. the Minister for Electricity and Social Welfare be pleased to state whether the construction of double line from Waltair to Vizianagaram (Main) is under proposal or not?

THE HON. SRI G. LATCHANNA:—The South-Eastern Railway authorities have informed this Government that the scheme for doubling of the section between Vizianagaram and Gopalapatnam (the length of Gopalapatnam-Waltair has already been doubled) is under the active consideration of the Railway authorities.

ఈ South Indian Railway Authorities విజయనగరం, వాల్తేరు వరకు ఉన్నటువంటి లయిను అది డబుల్ లయినుగా మార్చడం గురించి వారు estimate లు తయారుచేస్తున్నామని అది active consideration లో ఉన్నదని ప్రభుత్వానికి తెలియజేశారు.

SRI P. GUNNAYYA:— వాల్తేరునుండి విజయనగరం వరకు డబుల్‌లయిను లేకపోతే ట్రైనులు నడవడానికి ప్రజల రాకపోకలకు సౌకర్యాలు లేవని అది పెద్దలయిను కాబట్టి చాలా యిబ్బంది అని ప్రభుత్వానికి తెలుసు. ప్రజలంతా ఆందోళన చేస్తున్నారు. తమరు చెప్పినటువంటి స్కీము యెంతలో తయారుచేస్తారని మంత్రిగార్కి మనవిచేస్తున్నాను ?

THE HON. SRI G. LATCHANNA: — ఎంతలోగా తయారు అవుతుందనేది ఈ ప్రభుత్వం చెప్పడానికి వీలుండదని గౌరవ సభ్యులు గుర్తించగలరని నా విశ్వాసం. రైల్వే authorities వారు చేస్తున్నటువంటి ప్రయత్నం అది. Estimates తయారు చేస్తున్నాము. అది active consideration లో వున్నదన్నారు. కాబట్టి వీలైనంత త్వరలో జరుగుతుందని ప్రభుత్వం ఆశిస్తున్నది.

SRI B. G. M. A. NARASINGA RAO:—అధ్యక్షా ! వాల్టేరు నుంచి విజయనగరం వరకును భీమునిపట్టణం మీదుగా లైనువేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ?

THE HON. SRI G. LATCHANNA:—నిన్నటి శాసనసభలో—

MR. SPEAKER:—It was answered yesterday.

*Grazing permits for cattle in the forests of Rayadrug taluk.*

410—

*488 Q.—SRI N. C. SESHADRI:—Will the Hon. the Chief Minister be pleased to state—

(a) whether any grazing permits for cattle are given in the forests of Rayadrug taluk; and

(b) if so, the number of such permits given in the year 1954-55 and the amount realised thereon ?

THE HON. DR. B. GOPALA REDDI:—

(a) Yes, Sir.

(b) The number of permits given in 1954-55 were:

(1) Sheep—15,280.

(2) Cows—2,768.

(3) Buffaloes—320.

The amount realised was Rs. 2,762.

SRI N. C. SESHADRI :— అధ్యక్షా ! ఇటీవల గ్రేజింగు పర్మిట్ల యొక్క రేట్లు పెంచడంవల్ల un-authorised గ్రేజింగు చాలా జాస్తి అయిపోయింది. దానినిగురించి ప్రభుత్వం అడిషనిల్‌గా watchmen ను గాని, guards ను గాని యేమన్నా అపాయింటు చేసినారా ? లేకుంటే unauthorised grazing ను కంట్రోలు చెయ్యడానికి యేమిచర్యలు తీసుకొన్నారు ?

THE HON. DR. B. GOPALA REDDI :— నేను యిప్పుడే వింటున్నాను దీనివల్ల unauthorised grazing యెక్కువ అయిందని. ఈ విషయం తప్పకుండా పరిశీలనచేసి తగుచర్యలు తీసుకొంటాం.

SRI S. VEMAYYA :— ఈ గ్రేజింగు పర్మిట్సు యిచ్చేటప్పుడు ఆ పశువులకాపరులు అక్కడ వాళ్లవద్దనే పుచ్చుకొని ఎప్పుడడిగితే అప్పుడు చూపెట్టాలని ఒక విధానంవున్నది. అక్కడ వర్షం వగైరాలు వచ్చినప్పుడు అవి తడిసిపోయి, చినిగిపొయి చూపించరాని పరిస్థితులు వస్తున్నాయి. కాబట్టి పర్మిట్లు ఉన్నవారు ఎప్పుడూ పర్మిట్లను తమవద్ద వుంచుకోవాలి అనేవిధానాన్ని తీసేసేందుకు ప్రభుత్వం పూనుకొంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI :— ఇంకేదైన మంచి alternative విధానంవుంటే దీన్ని తీసేస్తాము. Alternative యేమి చెయ్యమంటారు ?

*New subdivision of the Public Works Department, at Gudur.*

411—

* 845-B. *Q.*—SRI S. VEMAYYA and SRI B. SANKARAIAH :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state when the Government will start a new Public Works Department subdivision (Irrigation) at Gudur, Nellore district as it is pending with the Government, since a long time ?

THE HON. SRI N. SANJEEVA REDDI :—The matter is under consideration.

SRI S. VEMAYYA :— ఈ work చాలా కొత్తదిగావుంది. ఎంత కాలంలో ప్రభుత్వం క్రిందకు ఉత్తరువులు జారీ చేస్తుందో తెలుసుకోవచ్చునా ?

THE HON. SRI N. SANJEEVA REDDI:— Final Stages లో వుంది. Nellore, Sangham, Gudur, Subdivisions పెట్టడానికి Cabinet Stage లో వుంది. అందువల్లే Final Stages అన్నాను. అందుకు ఖర్చు 17,300 రూపాయలు. కాబట్టి Standing Finance Committee ముందు వుంది. కాబట్టి అది ఫైనల్ Stages లో వుంది.

*Land given for Kumri cultivation.*

413—

* 623 Q.—SRI V. VISWESWARA RAO:—Will the Hon. the Chief Minister be pleased to state the number of acres of land given for Kumri cultivation in the years 1953-54 and 1954-55 ?

THE HON. DR. B. GOPALA REDDI:—The information is furnished below:—

| 1953–54. | | 1954–55. | |
|---|---|---|---|
| Acs. | Cents. | Acs. | Cents. |
| 4,054 | 86 | 3,827 | 46 |

SRI V. GOPALAKRISHNAYYA:—ఏఊళ్లో ఎంతఇచ్చారో చెప్పుతారండీ ?

THE HON. DR. B. GOPALA REDDI:— వేరే ప్రశ్న వేయండి.

SRI V. VISWESWARA RAO:— అధ్యక్షా! 1953-54 కు 1954-55 కు మధ్యలో భూమి తగ్గిపోయింది. దీనికి కారణం మంత్రిగారు సెలవు యిస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:— కారణం చాలా స్పష్టంగానే ఉన్నది. మొత్తంమీద రైతులు ఈ కుమిరికల్టివేషన్ చేయడంలేదని తెలుతున్నది.

SRI S. VEMAYYA:— ఈ కుమిరీ cultivation చేసేటప్పుడు అక్కడ సాగుబడిచేసే సాగుబడిదారులయొక్క యిష్టప్రకారం మొక్కలను నాటాలనా ? లేక ప్రభుత్వం వాళ్ళు నిర్ణయించే మొక్కలు నాటాలనా ?

THE HON. DR. B. GOPALA REDDI:— మొక్కలన్నీ Department వారు యిస్తారు. Foodcrops తోపాటు ఈ మొక్కలను పోషించడమే వాళ్ళు చేయవలసినది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— Food crop Department ద్వారా యిచ్చిన విత్తనాలు, మొక్కలు తీసుకొనిపోయి నాటినా చివరకు సంవత్సరం తిరిగి వచ్చేటప్పటికి ఆ గుంటలు మాత్రమే అక్కడ ఉంటాయి. గాని మొక్కలు లేకుండా పోతున్నాయి. ఎందువల్లనంటే అక్కడ వర్షాలుమీద, నీటిమీద ఆధారపడి ఆ మొక్కలేమో పెరగటంలేదు. అదిచూసి Forest department వాళ్ళు ఈ ఏడు మీరు నాటలేదు, గనుక మేము cancel చేస్తా మంటున్నారు. ఆవిధంగా చెయ్యకుండా చూస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:— చెయ్యకపోతే ఎవరేమి చేస్తారు? సరిఅయినటువంటి రక్షణ యివ్వబడలేదని, వాళ్ళు మొదట కంట్రాక్టు తీసుకొన్నప్పుడు చూపించినంత ఉత్సాహము తీసుకొన్న తరువాత చూపించడంలేదనిన్నీ, మొక్కలు నాటడములేదనీ తెలుస్తున్నది.

SRI PILLALAMARRI VENKATESWARLU:— మొక్కలు నాటినటు రుజువుకావాలి అంటే గుంటలు ఇప్పటికీకూడా అగుపడుతూనే ఉంటాయి. పెట్టినటువంటి మొక్కలు బ్రతుకవు. వానికి రక్షణ ఇవ్వాల్సింది దేవుడు. ఆ దేవుడు వాటికి యివ్వకపోతే మనుష్యులేమైనా punish చేస్తారు. అందువల్ల ఆ పద్ధతి జరగకుండా చూస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—దానిని బ్రతికించే మనుష్యులను వెతుకుతున్నాము.

SRI M. PAPA RAO: — అధ్యక్షా ! ఇక్కడ కుమిరీ cultivation అన్నారు. కుమిరీ cultivation అంటే ఇక్కడ మాలో చాలామందికి తెలియకుండావుంది. అది మంత్రిగారేమైనా definition ఇచ్చి చెప్పుతారా ?

THE HON. DR. B. GOPALA REDDI:— దానిని వ్యవసాయముకోసంగా రైతులకు ఇస్తారు. కానీ Department వాళ్ళు ఇచ్చినటువంటి చెట్లు కొన్ని ఏవో లెక్కలప్రకారంగా వాటిని నాటి, సంరక్షిస్తాము అనే జవాబుదారీమీద ఆహార ఉత్పత్తికోసం భూము లిస్తుంటారు. తీసుకుంటారు. కానీ చెట్లునాటడంగానీ, లేకుంటే దానిని రక్షించడంగానీ లేకుండా కేవలం వాళ్ళు జొన్నలో, రాగులో వేసుకోవడానికి ప్రయత్నిస్తుంటారు.

SRI S. VEMAYYA:— మొక్కలు చచ్చిపోవడం-దూరంనుండి సప్లై రావటంవల్ల వచ్చేలోపల చనిపోవడం-జరుగుచున్నదా ? ఈ option రైతులకు వదలి వారి ఇష్టంవచ్చిన మొక్కలు నాటుకొనడానికి ప్రభుత్వం పూనుకుంటుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:— ఆక్షేపణఏమీ లేదు. మొత్తంమీద చెట్లు ఎక్కువ కావాలని ఉద్దేశ్యం, పిచ్చిచెట్లు వేసే దానికన్న department వారు ఆమోదించిన చెట్లేవేస్తే మంచి దేమో.

SRI PILLALAMARRI VENKATESWARLU:— డిపార్టుమెంటువారు farm పెట్టి experiment చేశారు. దానివల్ల డబ్బు నష్టంవచ్చింది. మొక్కలు course లో అభివృద్ధి కావాలేకాని ఎవరో రక్షించడానికి పూనుకుంటే జరుగదు. మొక్కలు నాటడం జరుగు తోంది. బ్రతకపోతే రైతుల తప్పుగాదు. అందుచేత ఆ పద్ధతిని రైతులు వేయలేదని ఇచ్చిన licence cancel చేయకుండా ప్రభుత్వం చూస్తుందా

THE HON. DR. B. GOPALA REDDI:— పెంచేవాళ్ళను చూడాలని మేము ప్రయత్నం చేస్తున్నాము.

SRI G. NARASIMHAMURTY:— చెట్లను ఎక్కువగా పెంచాలని ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నానికి అనుగుణంగా ఉండేట్లా రైతుల భూముల ప్రక్కన ఉండే గవర్నమెంటు, P.W.D. పోరంబోకులనుకాని పుంతలనుకాని ఉన్నచోట్ల కుమ్రి cultivatian క్రింద అనుమతి నిచ్చినట్ల యితే చెట్లు బాగా పెరుగుతాయని అట్లా యిచ్చేట్లా ఏర్పాట్లు చేస్తారా ?

THE HON. DR. B. GOPALA REDDI:— ఒకచోట ఇచ్చి వేగలేకుండా ఉన్నాము. మరొకచోట కాలువగట్లు, P. W. D. గట్లు ఇస్తే ఎట్లా ఉంటుందో ?

SRI V. VISWESWARARAO:— మంత్రిగారు సెలవిస్తూ, చెట్లు ఇస్తున్నాము ; నాటడంలేదు అన్నారు. నా అనుభవంలో చెట్లు సప్లై చేయడంలేదు, గింజలుమాత్రం ఇస్తున్నారు. వీటిని అక్టోబరులో, నవంబరులో వర్షాలు అయిపోయిన తరువాత ఇనున్నారు. అప్పుడు గింజలువేసినా చెట్లు బైటకురావని దానివల్ల చెట్లు వేయలేదని కుమ్రి cultivation fail అయినది అనడం సరిఅయినది కాదని మంత్రిగారు గుర్తిస్తారా ? Experiment చేయాలంటే April లోనే order ఇవ్వడానికి పూనుకుంటారా ?

THE HON. DR. B. GOPALA REDDI:—తప్పకుండా పూను కుంటాము.

6th March 1956]

SRI S. NARAYANAPPA:— యుద్ధకాలంలో అడవి భూములను అధిక అహారోత్పత్తికై పేద రైతులకు permits ఇచ్చారు. తరువాత భూమిలేని ఆ పేద రైతులనుండి సదరు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని కుమ్రి cultivation ప్రవేశపెట్టారు. ఈ సందర్భంలో పేద రైతులకు అడవులలో బీళ్ళుగావున్న ప్రదేశములను సాగుకు ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:—అన్ని ఉపయోగకరమైన విషయాలు ప్రభుత్వంవారు ఆలోచిస్తారు.

SRI P. VENKATASUBBAYYA:— కుమ్రి cultivation పద్ధతిలో భూమి ఎంతకాలం రైతుల ఆధీనంలో ఉంటుంది ? భూమిమీద రైతులకు హక్కు ఏర్పడుతుందా ?

THE HON. DR. B. GOPALA REDDI:—హక్కు ఏర్పడదు.

SRI N. P. CHENGALRAYA NAIDU:— కుమ్రి cultivation లో భూమి తన స్వంతంకాదు. అనేకమందికి పెట్టాలని అభిప్రాయం ఉన్నదీ. వారికి స్వంతంగా పట్టాయిస్తే నాది అనే అభిప్రాయం కలిగి చెట్లుపెంచే అవకాశం ఉంటుంది. కాబట్టి పట్టా ఎందుకు ఇవ్వకూడదు ?

THE HON. DR. B. GOPALA REDDI:—చెట్లువేస్తాము అనే షరతుమీదనే భూమి ఇస్తున్నాము. పట్టాఇస్తే భూమి నాదైపోయిందనే అభిప్రాయంతో చెట్లు వేయడానికే నిరాకరిస్తారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— చెట్లుపెంచే వెడల్పు 20 అడుగులనుంచి 60 అడుగులకు పెంచుతారా ? 20 అడుగుల మధ్యనైతే చెట్లు పెరగడానికే వీలుఉండదు.

MR. SPEAKER:— అవి పుట్టాయా, పెరిగాయా ఎందుకు ?

THE HON. DR. B. GOPALA REDDI:— డిపార్టుమెంటు వారితో సంప్రదిస్తాము.

SRI P. SUNDARAYYA:— ప్రశ్నలకాలం చాలా తక్కువ. క్రొత్తరూల్సు వచ్చినతరువాత ఏమవుతుందోకాని ఇప్పుడే చాలా అలస్యంగా వస్తున్నాయి. మంత్రులకు అనేకపనులు ఉండవచ్చును. ఆరోగ్య కారణంగా రాలేకపోవచ్చును. వారు లేనపుడు మిగిలినమంత్రులైనా questions తీసుకొని సమాధానాలు చెబితే బాగుంటుంది.

[6th March 1956

THE HON. DR. B. GOPALA REDDI:— నాకు జవాబు చెప్పటానికి అభ్యంతరం లేదు. ఆ మినిష్టరే ఉంటే supplementaries బాగా చెప్పడానికి వీలు ఉంటుందేమో అని ఊరుకున్నాము.

SRI P. SUNDARAYYA: —వివరాలతోసహా మీరే చెప్పవలసి ఉంటుంది. పార్లమెంటులోకూడా అట్లాగే చేస్తున్నారు.

THE HON. DR. B. GOPALA REDDI:— ఇది దీర్ఘమైన session. ఎవరివి వారే సమాధానాలు చెబితే బాగుంటుందేమో అనుకున్నాము. Question వచ్చినపుడే సమాధానం చెప్పాలంటే ఎవరో ఒకరు చెబుతాము.

SRI N. P. CHENGAL RAYA NAIDU:— ప్రశ్నలు answer చేయడానికి బడ్జెటులో చెప్పిన విషయాలు చూడడానికి డిప్యూటీ మంత్రులను వేస్తారా ?

[Note.—An asteriskse at the commencement of a speech indicates revision by the Member.]

## II. GENERAL DISCUSSION ON THE BUDGET FOR 1956-57.

SRI A. KALESWARA RAO:— అధ్యక్ష మహాశయా! నిన్నటి రాత్రి ఆంధ్రజాతి చరిత్రలో చాలా ముఖ్యమైనదినం. నైజామాబాద్ సభలో మన ప్రియతముడైన భారత ప్రధాని ఆంధ్రజాతికి ఈ సంవత్సరమే ఇతర పునర్నిర్మాణ రాష్ట్రాలతోపాటే, మహాత్మా గాంధీ జన్మదినమున విశాలాంధ్ర రాష్ట్రము స్థాపించుటకు కమిటీ నిశ్చయించిందని చేసిన ప్రకటన యావద్భారత జాతికి అత్యంత సంతోషమును కలిగించునదై యున్నది. ఆనందభరితమైన భావములు హృదయమునిండా ఉన్నపుడు మాటలు బయటకు వచ్చుటకు చాలా కష్టతరము. ముందు ముఖ్య మంత్రిగారు తమయొక్క బడ్జెటు ఉపన్యాసంలో చెప్పినట్లు విశాలాంధ్ర జాతి అనేక చరిత్రాత్మకమైన కారణాలవల్ల అప్పటి రాజుల దురాశా ప్రేరణ వల్ల వివిధ రాష్ట్రాలలో పంచిపెటబడినది. ఆంగ్లేయులు సామ్రాజ్యవాదులు భారతదేశాన్ని వదలిపోయిన తర్వాత మరల ఈ వివిధ రాష్ట్రములలో పంచి పెట్టబడిన ఆంధ్రులందరిని ఒకే రాష్ట్రంలోనికి తీసుకురావాలని ఆంధ్రులు కంటున్న కల, ఆంధ్రనాయకులు చేస్తున్న కృషి ఇపుడు సఫలమైనదని తెలిస్తే ప్రతి ఇంట్లో ఎంత ఆనందంగా ఉంటారో అబాల గోపాలం ఎంత పండగగా భావిస్తారో వేరే చెప్పనక్కరలేదు.

ఆంధ్ర జాతియొక్క అతి గాఢమైన కృతజ్ఞతను భారత ప్రధానికి, ప్రభుత్వానికి నేను అర్పించుచున్నాను. కొన్ని సంవత్సరముల క్రితమే నేను కొందరు మిత్రులము కలసి విశాలాంధ్రరాష్ట్రం స్థాపించాలనే అభిప్రాయముతో విశాలాంధ్ర మహాసభను స్థాపించడము, అప్పట్నుంచీ ప్రయత్నాలు చేస్తుంటే, ఫజుల్ అలీకమిషన్ వచ్చి విచారణ చేయడము, తుదకు భారత ప్రభుత్వంవారు ఒక నిర్ణయము చేయవచ్చేసరికి అనేకమైన అడ్డంకులు రావడం సంభవించినది. (1) మొదలు హైదరాబాదు రాష్ట్రమును విభజించవలయునా లేదా అనేది తేలకుండా ఉన్నది. తరువాత విశాలాంధ్ర ఇవ్వవచ్చునా ? లేక ప్రత్యేక తెలంగాణా ఇవ్వవలయునా ? అని రెండవ ఆటంకము వచ్చింది. తరువాత ద్విభాషా రాష్ట్రాలు, త్రిభాషా రాష్ట్రాలు అని చీకటి మార్గంలోకి పోతున్నాము. ఇటువంటి అడ్డంకులన్నీ దాటి ఒకే భాష మాట్లాడే ఆంధ్రజాతి కంతటికి ఒకే రాష్ట్రము ఇచ్చితీరవలయునని నిశ్చయించారు మన ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఈ సమస్య చాలా గొప్పది. అందుకు నేను విశాలాంధ్రమహాసభ పక్షాన ప్రథమ కృతజ్ఞతను శ్రీ రామానందతీర్థగారికి చెప్పవలసి ఉన్నది. తరువాత పూజ్యులైన పెద్దలైన, ప్రకాశం పంతులుగారు వృద్ధాప్యంవచ్చినాకూడ దీని విషయంలో వారు మొట్టమొదటినుంచి చిట్టచివరివరకు విశాలాంధ్ర రావాలనే పట్టుదలతో కృషి చేశారు. మొన్న అమృతసర్ కాంగ్రెసుకూడా పోయి విశాలాంధ్ర తప్పకుండా ఇవ్వాలని చెప్పివచ్చినారు. అందుకు మనంఅందరూ కృతజ్ఞత తెలుపవలసి ఉన్నది. ఆంధ్ర ప్రభుత్వము ప్రకాశంపంతులుగారి కాలములో అయితేనేమి, ఇప్పుడుఅయితేనేమి గట్టిగా విశాలాంధ్ర పక్షానఉన్నది. ఆంధ్రదేశంలోని అన్ని రాజకీయ పార్టీలు దృఢంగా విశాలాంధ్రపక్షాన ఉండడమువల్లను, తెలంగాణాలోని చాలామంది మిత్రులు, నాయకులు చాలా పట్టుదలగా పనిచేయడమువల్ల విశాలాంధ్ర వచ్చింది. కనుక నేను వారందరికి నా హృదయపూర్వకమైనటువంటి, అణకువతో కూడుకున్నటువంటి వినమ్రమైనటువంటి కృతజ్ఞతను తెలుపుచున్నాను.

శ్రీ రంగారెడ్డిగారు నాకు చిరకాల మిత్రులు, వారు ఆడినమాట తప్పరనే కారణంతో వారిమీద తెలంగాణాలో చాలా గౌరవముఉన్నది. పట్టుపట్టితేపనిచేసేదాకా ఆపట్టువిడువడు. కానిసజ్జనుడు, యోగ్యుడు, మాటతప్పనివాడు. ఆయన ఏదోఒక కారణముచేత తెలంగాణా ప్రత్యేకంగా ఉంటే బాగుంటుందని అనుకొన్నాడు. వారికి ముఖ్యంగా చెన్నారెడ్డి, నరసింగరావుగార్లు ఉన్నారు. వారంతాకూడా దేశాభిమానులు, గౌరవనీయులు. వారు ప్రత్యేక తెలంగాణా కావాలని కోరినప్పటికి ఇండియా ప్రభుత్వమువారు, హైకమాండువారు ఫిబ్రవరి 19 వ తేదీన న్యూఢిల్లీలో విశాలాంధ్ర ఇస్తున్నామని, ఇరువుర సమక్షమున చెప్పినప్పుడు, వారు ఇరువురుకూడా మనతో సహకరిస్తామని చెప్పినారు. విశాలాంధ్రరాష్ట్రము భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రములలోకల్లా చాలా పెద్దది, సమృద్ధమైనటువంటి, సిరిసంపదలతో కూడినటువంటిది, పేరు ప్రతిష్ఠలు కలిగినటువంటిది అని చెప్పి మనతో

వారు సహకరిస్తామని చెప్పడం నాకు ఏమీకొత్తగా కన్పించడములేదు. వారి స్వభావము నాకు తెలుసును. అందువల్ల నేను వారికి కృతజ్ఞత తెలియ జేస్తున్నాను.

విశాలాంధ్ర రావడంతో మనకు బాధ్యతలు పెరిగినవి. మనము 3 కోట్ల పైచిల్లర లోటు బడ్జెటుతో ప్రవేశిస్తున్నాము. హైదరాబాదు బడ్జెటు చూచిన ట్లయితే నాలుకోట్ల పైచిల్లర లోటువున్నది. బహుశ అందులో తెలంగాణాకు సగము రావచ్చును. ఆంధ్ర తెలంగాణాలు రెండూ సమ్మేళనము కావ డంతో మనకు 3 కోట్లు, వారికి 2 కోట్లు మొత్తం 5 కోట్ల లోటు బడ్జెటుతో ఉంటాము.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వమువారు ఏర్పాటుచేస్తున్న ప్రాంతీయ సంఘా ల్లో రక్షణలు ఇవ్వడం విషయంలోను, విద్యా విషయములోను, ఆర్థిక విషయములోను వెనుకబడి ఉన్నటువంటి తెలంగాణాకు, విశాలాంధ్రలో అభివృద్ధిఅయిన ప్రాంతాలమాదిరిగా అభివృద్ధి కలుగుతుందని, వారు పైకి వస్తారని నేను గట్టిగా ఆశిస్తున్నాను. ఈ ఏర్పాటులు అన్నీకూడా తెలం గాణా ప్రజలకు తృప్తికరంగాను, సంతోషకరంగాను ఆమోదకరంగాను ఉంటాయని విశ్వసిస్తున్నాను.

హైదరాబాదు నగరము చారిత్రాత్మకమైనది. ఆంధ్రదేశంలోకల్లా పెద్ద నగరం. ఇండియాలో పేరు ప్రఖ్యాతులు కలిగిన నగరం. అటువంటి నగరములో మనము రాజధాని పెట్టుకొనబోతున్నాము. అందువల్ల ఇప్పుడు మన గోపాలరెడ్డిగారు ప్రవేశపెట్టినటువంటి బడ్జెటు కర్నూలులో తాత్కాలిక డేరాల రాజధానిమోస్తరుగా తాత్కాలికంగా 6 నెలలు ఉంటుంది.

ఇప్పుడు ఉన్న పరిస్థితులలో నేను ప్రత్యేకంగా ముగ్గురికి వందన ములు అర్పిస్తున్నాను. మొదట సంజీవరెడ్డిగారు, ఆయన The strong man of Andhra. వారు మొదటనుంచి ప్రకాశం పంతులుగారివద్ద తర్ఫీదు పొందినారు. ప్రకాశంపంతులుగారి మంత్రివర్గంలోను, ప్రస్తుత గోపాలరెడ్డిగారి మంత్రివర్గంలోను ఆయన డిప్యూటి ముఖ్యమంత్రిగా ఉంటు న్నారు. తరువాత గోపాలరెడ్డిగారికి, సత్యనారాయణ రాజుగారికికూడా వందనములు అర్పిస్తున్నాను. సత్యనారాయణరాజుగారు ప్రదేశ కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉంటూ ఈ విషయంలో చాలా గట్టిగా పనిచేస్తూవచ్చారు. తరువాత మొదట వెనుకముందులాడినా చివరకు విశాలాంధ్రకొఱకు చాలా గట్టిగా పనిచేసినటువంటి బూర్గుల రామకృష్ణరావుగారికికూడా కృతజ్ఞతతో వందనములు అర్పిస్తున్నాను. వారందరికి వ్యక్తుల పేరుపేరున కృతజ్ఞత తెలపడం నా విధి అని నేను చెబుతున్నాను.

విశాలాంధ్ర వచ్చిందనగానే ఆంధ్రప్రజలు అందరూ ఎంతో ఆనందంగా ఉన్నారు. మనకు ఇదే ఆఖరు బడ్జెటు అవుతుంది, వచ్చేది విశాలాంధ్ర బడ్జెటు అవుతుంది. ఆ రాష్ట్రమునకు పేరు ఏమి పెడతారో ఇంకా మనకు తెలియలేదు. మొన్న మనవాళ్ళు అంతా ఢిల్లీపోయి చర్చించుకొని వచ్చారు. ఎవరికితోచిన అభిప్రాయములు వారు తెలుపడం అయింది. వారంతా ఢిల్లీ నుంచి తిరిగి వచ్చినతరువాత నేను పంత్‌గారిని రాధాకృష్ణగారిని, దేభర్ గారిని కలుసుకొని నాకుతోచిన సలహాలను చెప్పినాను. ఏపేరుపెట్టినా సరే మనం అందరంకూడా ఒప్పుకొనుటకు సిద్ధంగానే ఉన్నాము. న్యాయమైన safe guards వారికి ఇస్తారు. వాటినిన్నింటిని మనం ఒప్పుకుందాము. కాబట్టి మనం ఆంధ్రజాతియొక్క చరిత్రలో ఒక క్రొత్త యుగంలోకి పోతున్నాము. మన ఆంధ్రప్రభుత్వంవారికి నేను ఒక్కమాటచెప్పదలుచుకున్నాను. బుద్ధ భగవానునియొక్క 2500 సంll ల వర్ధంతి ఉత్సవములు మన భారత దేశంలోను, ప్రధాన బౌద్ధక్షేత్రము లన్నిటిలోను జరుపబడుతున్నవి. మన విశాలాంధ్ర బౌద్ధమత ధర్మములకు చాలావరకు సంబంధించి ఉన్నది.

సుమారు 6 వందల సంవత్సరములు శాతవాహన యుగం ఉజ్వలంగా ప్రబలింది. విశాలాంధ్ర ఎల్లలు, మాళవ, మగధ ప్రాంతాలవరకూ వ్యాపించాయి. పశ్చిమ సముద్రంవరకూ కూడా పోయింది. ఈయుగంలో ఆంధ్ర చక్రవర్తులు బౌద్ధమతాన్ని పోషించారు. ఆంధ్రులయొక్క సహాయంవల్ల బౌద్ధమతం ప్రపంచమతంగా ప్రసిద్ధికెక్కినది. శాతవాహనులలో గౌతమీ పుత్ర శాతకర్ణి ముఖ్యుడు. వీరియుగం స్వర్ణయుగం. అటువంటియుగం దర్మిలా మళ్లీ రాలేదు. (ఇకముందు వస్తుందేమోకాని) నిజంగా మన విజయనగర సామ్రాజ్యముకంటెకూడా శాతవాహనరాజుల యుగం చాలా గొప్పదని చెప్పుటలో ఆవంతయు సందేహములేదు. ప్రాకృత గ్రంథాలలో యిదంతా వర్ణించబడింది. శకులనేటటువాళ్ళువచ్చి మన దేశంయొక్క స్వాతంత్ర్యాన్ని కాపాడ్డం జరిగింది. ప్రపంచంలోకల్లా అమరావతి ప్రాముఖ్యమైన స్థలం. దీనిని స్థాపించినవాడు, లేకపోతే ప్రధానాచార్యుడుగా వున్నవాడు సిద్ధ నాగార్జునుడు. ఆయన మహాయాగం స్థాపించాడు. కాబట్టి అమరావతి శిల్పములు, సిద్ధ నాగార్జున శిల్పములు యివన్నీకూడా ప్రాముఖ్యమైనటువంటివి. మనం వెనుకబడి వుండకూడదు. ఈనాడు మనం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మిస్తున్నాము. అమరావతీ విశ్వ విద్యాలయం ప్రజ్వరిల్లిన చోటనే యిక్ష్వాకుల కాలంలో ఇదికూడా కొంతవరకు పోషించబడినది. విశాలాంధ్రయొక్క గౌరవ ప్రతిష్ఠలు భారతదేశంలోనే కాకుండా ప్రపంచానికంతకు సంబంధించిన విషయం కనుక అది చెప్పుతున్నాను. మన బడ్జెట్ చాలా అభివృద్ధికర మైనదిగా ఉంది. అందులో ఏమీ సందేహంలేదు. అంతకంటే ఎన్నడూకూడా చేయకల్గినటువంటిది లేదు. ఈ బడ్జెట్ బహు జాగ్రత్తగా చేశారు. ప్రతిపక్షసభ్యులు ఎవరైనాసరే బడ్జెట్ బాగుండలేదనే చెపుతారు. కాబట్టి వాళ్ళుచేసిన విమర్శలుగూర్చి అక్కర్లేదు. మనకు ఎన్నివేలగ్రామాలున్నయో ఇదంతా సంపూర్తి ఎవరు చేయగల్గుతారు

ఎన్ని యుగాలు పడుతుంది ? యుగాలైనా కూడా సరిపోతుందా అని అడుగుతున్నాను. కాబట్టి ప్రతివాళ్లు తమతమ గ్రామాలయొక్క, area యొక్క, తాలూకాయొక్క కష్టసుఖాలు చెప్తుంటే అసంతృప్తిగానే వుంటుంది. కాబట్టి మనం మొత్తంమీద చూచుకోవాలి, నిజంగా వాంఛూదగ్గర మనం ఆంధ్రరాష్ట్రం పుచ్చుకోవలెనా అనే సమస్య వచ్చింది మద్రాసు పోయింది. దాంతో 5 కోట్ల ఆదాయం తగ్గింది. 5 కోట్ల deficit తో మనం ఆంధ్రరాష్ట్రం పుచ్చుకున్నాము. అటువంటి పరిస్థితులో మనం తీసుకొన్నాము. Prohibition ని ఉంచవలసి వచ్చింది అది ఉంచడమే ఇండియా ప్రభుత్వముయొక్క ఉద్దేశ్యం. 5 కోట్ల లోటుతోవున్న దానిని 3 కోట్లవరకు తగ్గించాము. మొదటి సంవత్సరం గందరగోళంగావున్న ఆంధ్రరాష్ట్రం యిక్కడకు వచ్చిన 2 సంవత్సరములనుంచే ఒకపెద్దపార్టీగా ప్రభుత్వం నిలబడింది. ఈ సంవత్సరం చాలా అభివృద్ధికరమైన పనులు చేశాము. ముఖ్యంగా విద్యుచ్ఛక్తి, నీటిపారుదల విషయంలో చాలా అభివృద్ధి పొంది No. 1 Surplus State Royts అనేపేరు సంపాదించాము. మన గవర్నమెంటు చేసినవాటిల్లో అది ఒక పెద్దపని. అవతల తిరుపతి విశ్వవిద్యాలయం వచ్చింది. అంత పెద్దపెద్ద పనులను చేసుకొంటున్నాము. అంతకంటే ఎవ్వరూ చెయ్యగల్గింది ఏమిలేదు. ఇంతకు పదిరెట్లు చేసినప్పటికీకూడా మనం ప్రజావసరాలు తీర్చలేము. మనం ప్రతి సంవత్సరం 10 కోట్ల రూపాయలు అప్పు Government of India నుంచి తీసుకోవలసి యున్నది. 1954-55, 1955-56, 1956-57 సంవత్సరముల కాలంలో పైగా 1955-56 లో ప్రజలదగ్గరనుంచి 5 కోట్ల రూపాయలు అప్పు తెచ్చారు. ఈ సంవత్సరం మళ్ళీ 6 కోట్ల రూపాయలు అప్పు తీసుకురావలసి యుంటుంది. అప్పు తీసుకొని పప్పు తింటున్నట్లుగా వుంది మన పరిస్థితి. ఇటువంటివేమీ చూడకుండా మాకు అదిచెయ్యలేదు, యిదిచెయ్యలేదు, అంటే ఎవరు చెయ్యగలరు? ప్రధానమైన విద్యుచ్ఛక్తి నీటిపారుదల సౌకర్యాల విషయంలో చాలా శ్రద్ధ వహిస్తున్నారు. ఇందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. ఈ Irrigation Projects Electricity ల మీదనే మన దేశ సౌభాగ్యం ఆధారపడి ఉన్నది. మనం పరిశ్రమలలో చాలా వెనుకబడి వున్నాము. ఇంకా Education మున్నగునవన్నీ కావాలి నేను విజయవాడగురించి మాట్లాడుతూ మాకు drainage స్కీముకు చాలాతక్కువ వేశారు. దాన్ని ఎక్కువ చేస్తే బాగుండుననే అసంతృప్తి నాకు వుండనేవుంటుంది. మా hospital విషయంలో ఏమీ చెయ్యలేదు. రెవిన్యూ స్థలాలలో వున్నటువంటివారు ఎన్నాళ్లనుంచో వున్నారు. వాళ్ళ భూములకు పట్టాలివ్వడం విషయంలో ఒక settlement పద్ధతిని, ఒక policy పెట్టి ఆ పేదవాళ్ళందరికి ఎక్కడెక్కడ కాళీస్థలా లున్నాయో అక్కడ co-opearative societies పెటి, రోడ్లువేసి గ్రామాలను కట్టించి, వాళ్లకు సౌకర్యాలను కల్గజేసి ఏదో ఒక విధమైన imagination, క్రొత్త ఆకర్షణీయమైనటువంటి పద్ధతి యీ బడ్జెట్‌లో ఏమీలేదు. అది నిజమే, ప్రత్యేకంగా ప్రజలను ఆకర్షించే పద్ధతి లేనప్పటికీ గోపాలరెడ్డిగారు కష్టపడి, అంకెలు పూడ్చుకోవడం, కూడుకోవడం హెచ్చువేయ

డంతోటే దానిని సరిపెట్టుకోవడానికి సరిపోయింది. ఉన్నంతలో బాగా అభివృద్ధికరంగానే వున్నదని ఆర్థిక మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అయిన గోపాలరెడ్డిగార్ని అభినందిస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI K. V. VEMA REDDI:—Mr. Speaker, Sir, I rise to support this budget. As a matter of fact, the presentation of the budget is synchronised by two great events, as observed by the Hon. Chief Minister. One is the Second Five-Year Plan and the second is the formation of Visalandhra for which we should owe our great thanks to the Ministers as well as to the other leaders who contributed their mite for the achievement of Visalandhra. The Second Five-Year Plan envisages a great future for our country. It is the ground work for the establishment of socialistic State of India. The world is tending towards socialism and we cannot go against the current. Everywhere we talk of socialism and now, as observed by the Hon. Chief Minister, we are wedded, not to the socialistic pattern of society, but to the socialistic State of India. Our leader Pandit Nehru has declared that India is tending towards socialism and the Second Five-Year Plan and other plans will be the ground work for a socialistic State. It is very easy to speak of socialism; it is very easy to sing a song on socialism. It involves great sacrifices, great fortitude of mind and courage of conviction. There must be a change of heart. I am glad that the Government is really sincere. The impending land reforms and the nationalisation of Insurance Companies and other industries is a step, indeed, towards the establishment of socialistic State. Sir, let me revert back to Visalandhra. The Hon. Chief Minister referred to the absence of jingoism and imperialism in our aspirations for the achievement of Visalandhra. I do admit there is neither jingoism nor imperialism. But there is linguism, linguism not of the type that manifested in its ugly form in Bombay State, but linguism for a noble cause and of which we exhibited a broader outlook and unity. And I am sure the linguism which we practised in Andhra State is different from the one that is practised elsewhere. I am sure Visalandhra will have great future.

Coming to the budget, Sir, no doubt it is a striking feature of every State to face deficit. The deficit is due to the heavy programme of work on production side and under the First Five-Year Plan and the Second Five-Year Plan stupendous progress has been made in the matter of irrigation facilities and in the matter of electricity schemes. And this has involved large sums of expenditure and it has really drained the resources of our country. Sir, we need not be alarmed of these deficits, because deficit is an indication of the progress of our country; it is an indication of the dynamic nature of the Government and what it has done. From the inception of the Andhra State a few years ago, we could show tremendous progress in the matter of irrigation facilities and in the matter of electricity schemes. As a matter of fact, we did much beyond our resources. But we have also to remember that we have to step up the resources of our State. New taxation measures have already been adopted and in spite of this, still we have to face a deficit. May I tell the Government, Sir, that there are so many ways of improving the finances of this State. The first thing we have to observe is economy in the administration of the State. I may be excused if I again make a mention of the working of the Public Works Department. In spite of the many steps taken by the Deputy Chief Minister to observe economy and to create a sort of confidence, I am sure the engineers have failed. Engineers really have great precision, genius and great technical skill. But they lack the sense of economy. The sense of economy is more important than the technical knowledge. If they observe economy, if they feel that they are part and parcel of the people and that they should contribute to the welfare of the State and if they make up their minds to observe economy, I am sure much expenditure can be saved. It is not a reflection on the Government and it is not a reflection on the engineers. But they must feel that they are for the welfare of the State.

So far as industries are concerned, no doubt we are lagging behind the other States. As a matter of fact, we have got plenty of raw materials. Our production is less than our requirement. We have no textile

industry. As a matter of fact, tobacco is the major crop of our State and our manufacture of cigarettes is negligible. We have ample coal and plenty of other raw products, but the industries have not been developed. This is due to lack of enterprise. We know industries cannot be run by Government, but by private enterprise. Private enterprise also is lacking in Andhra especially in Rayalaseema. I must congratulate the Government that the Second Five-Year Plan has provided some textile industries and some sugar factories. But from my own experience I can say private enterprise is not able to collect the share money. In this connection, I want to draw the attention of the Government to the fact that all is not well in the Co-operative Department. The co-operative movement has not instilled confidence in the people and the people are not coming forward to purchase shares. In such state of affairs, private enterprise should be encouraged. I do not mind if private enterprise is imported from Northern India, because our State and especially Rayalaseema which is famine-striken, must be industrially developed. Agriculture is not the panacea for the economic ills of Rayalaseema because Rayalaseema is devoid of rivers and natural irrigation facilities. The only hope for Rayalaseema is industrial development. No doubt, large sums have been spent and the bulk of the expenditure is more on irrigation and electricity schemes. Yesterday, my friend Mr. T. N. Venkatasubba Reddi referred to the hilly regions of Rayalaseema. I do not like to use the word 'Rayalaseema', but I cannot resist it. I have the misfortune or the fortune of belonging to a hilly region where nature has not endowed any rivers. There are no major irrigation schemes and most of the irrigation is carried on with the help of wells and the only hope for the people for these hilly regions is supply of cheap electricity and renovation of tanks which have been breached. There are nearly 5,000 wells in my own taluk, Kadiri, which require repairs. There are such tanks in Rayachoati and Madanapalle taluks which also require repair. With regard to the improvement of minor irrigation schemes, I am glad an amount of Rs. 50·0 lakhs has been provided in the budget.

As regards education, I have no doubt that tremendous progress has been made in the matter of expansion of elementary and secondary education and several reforms have been introduced. But I want to remind the Government that they have not attempted at reforming the status of the teacher. I am sure the Government will sympathise, with the position of the teachers. No doubt, the Second Five-Year Plan has not provided for increasing the status of teachers. Today the teacher has developed pessimistic frame of mind and he is the most ill-paid man in all the services. I am sure we have all noticed that today boys and girls in the schools have no discipline, good conduct and good behaviour. What is it due to? It is due to lack of enthusiasm in the teacher. It is the teacher that makes the boys and girls good citizens and for them we have not attempted to do anything. I know there is financial difficulty, but as a gesture of sympathy and good will, some provision should be made to increase the status of teachers by conceding at least pension benefits for them as contemplated by the Government of Madras.

So far as public health is concerned, no spectacular results have been achieved in the First Five-Year Plan. As a matter of fact, we find several improvements have been affected in urban areas and big towns in opening new hospitals or renovating the old hospitals. But so far as village medical aid is concerned, absolutely no progress has been made. The villages have no hospitals or dispensaries. If there are dispensaries, there are no medicines; and if there are medicines there are no doctors. This state of affairs is continuing for the last so many years. In the Second Five-Year Plan no provision has been made in this regard, except under national extension schemes and community projects here and there, a few child welfare centres have been proposed to be opened. I request the Government to concentrate more on extending medical aid to villages.

Regarding highways, the budget has not provided adequately for the development of rural communica-

tions. Only an amount of Rs. 3·0 lakhs has been provided for the improvement of rural communications. The famine relief works which were started some time back can be taken over by the Government and rural communications may be developed. As a matter of fact, the popular Government should spend more on the development of rural areas from every point of view. In the days of the Britisher, only urban areas and cities were developed and I think that tendency is still lingering in the Government. I am sure the popular Government and our Chief Minister will bestow more attention for the development of rural areas.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అధ్యక్షా, ఆంధ్రజాతి ఎన్నోనాళ్లనుంచి కలలుగంటున్న విశాలాంధ్ర విషయములో తటపటాయిస్తున్నటువంటి కేంద్రప్రభుత్వము ఈనాటికి ఖచ్చితంగా విశాలాంధ్ర ఏర్పడుతుందని చెప్పినందుకు నేను చాలా అభినందిస్తున్నాను. అందుకు ఆంధ్ర ప్రజానీకముకూడా అభినందిస్తుందని మనవి చేస్తున్నాను. అట్లాగే తరతరాలనుంచి వున్నటువంటి ఖ్యాతి ఏ విధముగాఅయితే ఉన్నదో ఆవిధంగానే మహోన్నతమైనటువంటి జాతి మహోన్నతమైనటువంటి చరిత్రను నిర్మించడానికి ప్రతి ఆంధ్రుడుకూడ తనయొక్క సర్వస్వాన్ని ప్రజాస్వామికమునకు వినియోగించి ఆర్థికంగా, సాంఘికంగా, సంస్కృతికంగా అభివృద్ధి కావడానికి ప్రతిజ్ఞకూడా తీసుకొంటాడని నేను విశ్వశిస్తున్నాను. ఈనాడు మనముందు విశాలాంధ్ర ఏర్పడుతున్న సమయములో ప్రవేశపెట్టినటువంటి ఈ బడ్జెటును కమ్మని తెలుగుభాషలో తయారుచేసి యిచ్చినందుకు ముఖ్యమంత్రిగారిని మొట్టమొదట ప్రశంసించవలసినటువంటి అవసరమున్నది.

THE HON. DR. B. GOPALA REDDI:— మనము తెలుగులో చదివితే అక్కడ హైదరాబాదులో వాళ్లు హిందీలో చదివారు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— నిజమే మనము అక్కడ పోయేముందు ఇక్కడచేసిన తీర్మానమును యిక్కడనే ప్రారంభించినట్లయితే అక్కడవాళ్లుకూడా దానిని అమలుపరచడానికి ప్రారంభిస్తారు. అప్పుడు అందరు కలుసుకొని ఏక ఆంధ్రముగా ఉండగలుగుతాము. మన రాష్ట్రము పేరుకూడా ఆంధ్ర అనేఉంటుందని విశ్వశిస్తున్నాను. విశాలాంధ్రము. మహదాంధ్రము, బృహదాంధ్రము, హైదరాబాదు యిట్లాంటి పేర్లేమి కాకుండా ఆంధ్రమనేపేరే ఉంటుందని మనభాష ఆంధ్ర గానే ఉంటుందని అప్పుడే నిజమైన ప్రజారాజ్యం అవుతుందని అందుకోసం యిప్పటినుంచే ఎట్లాగైతే ముఖ్యమంత్రిగారు ఉపన్యాసమిచ్చారో అట్లాగే మన పరిపాలనకూడా ఆంధ్రభాషలోనే కనీసం యీఆరునెలలైనాసరే intensive గా నడుపుతారని విశ్వశిస్తున్నాను.

SRI VAVILALA GOPALAKRISHNAYYA]

ఇక ఈ బడ్జెట్ విషయము గురించి చెప్పవలసివస్తే మనము ఒక పంచ వర్ష ప్రణాళికనుంచి మరొక పంచవర్ష ప్రణాలికలోకి అడుగు పెడుతున్న సమయములో ఇది మనచేతికిచ్చారు. చాలా సంతోషించవలసిందే కాని అంకెలలో చాలా తప్పులున్నాయని విచారిస్తున్నాను. వాళ్లు చివర analyse చేసి అంకెలు యిచ్చారు. దానిలో ఇచ్చినటువంటి ఖర్చుకున్ను అసలు మొట్టమొదట యిచ్చినటువంటి బడ్జట్ ఖర్చుకున్ను తేడావున్నది. అది లెక్కలలో వేరే అంకెలద్వారా వచ్చిందని చెప్పుతున్నారు. అసలుఖర్చు 2868 లక్షలయితే (30 వ పేజి) 26 కోట్లు చూపిస్తూ అవిధముగా దాదాపు 3 కోట్ల రూపాయలు తేడా చూపిస్తున్నారు. దానికికారణమేమిటంటే అంకెలలో వున్నాయని అన్నారు. అందువల్ల మన budjet deficit లెక్క వేసినట్లయితే 4.96 లక్షలు వస్తుందిగాని 3.24 లక్షలు కాదుఅనే అనుమానము కలుగుతున్నది. అదితరువాత చెప్పితే మేము చూస్తాము. ఇకపంచవర్ష ప్రణాళిక గాని మరేదికోరిన మన దేశాభి వృద్ధికే కోరుతున్నాము. దీనికి ఆదాయము ఎట్లా సరిపుచ్చడంఅని ఆలోచించాలి. ఈ అదాయం సరిపుచ్చటంతో రెండవ పంచవర్ష ప్రణాళిక పూర్తిగా deflcit budget అని చెప్పి ఒక కొత్తవిధానాన్ని కనిపెట్టారు. ఈ deficit budjet లో పూరికె లెక్కలు చూపించుతమేమోనని అనుకున్నాము. తరువాత ఆర్థిక శాస్త్రవేత్తలు వ్రాసిన పుస్తకాలు ఏమైనా దొరుకుతాయేమోనని చూస్తే అప్పుడు విఫలులైనాము. కాని పంచ వర్ష ప్రణాళికలో ఒకమాట చెప్పారు. deficit ఎట్లాగుఅంటే This of course is a draft on domestic savings అని చెప్పారు. Domestic savings draft అంటే ప్రజానీకము తమకు సంపాదించుకొన్నటువంటి ప్రయోజనాలలో కొంతడబ్బుకావాలని, కాని మనము ఆలోచిద్దాము. మొదట పంచవర్ష ప్రణాళిక అమలు జరిగిన తరువాత ఏమైనా పెద్ద తేడావచ్చిందా అంటే ధరలు పెంచామని అంటున్నారు. ధరలు పెంచడముకాదు. ధరలు పెరగడములో సామాన్య కుటుంబాలు వాటిని భరించలేనటువంటి స్థితికి వచ్చింది. క్రిందటి సంవత్సరానికీ ఈ సంవత్సరానికి జీవితావసర వస్తువుల ధరలు చూచుకొన్నట్లయితే ఆకాశానికి చుక్కలు అంటుకుపోయేస్థితి కనిపిస్తుంది. ఏమవుతామో అనిపిస్తుంది. ఇదే సమయములో మేము నిరుద్యోగ నివారణకు ప్రయత్నము చేస్తున్నామని చెప్పారు. నిరుద్యోగ నివారణకు ఎంతవరకు ప్రయత్నం చేశారో ఎంతమందికి యిప్పటికి ఉద్యోగాలు వచ్చినాయో చెప్పలేము. అయిదు సంవత్సరాలలో25% అభివృద్ధి కావాలి జీవిత పరిణామంలో అనిచెప్పారు. వీళ్లు యిచ్చినటువంటి బడ్జెట్టులో 5 వ వంతు అయినా అభివృద్ధి కావడానికి అవకాశం వున్నదాఅంటే ఎక్కడాకూడా అది అగుపడడం లేదు. అందువల్ల ఉద్యోగాలు లేకుండా పోయినట్లయితే వాళ్ళజీవితము ఏమౌతుందో అనే విషయము ఎవరైనా ఆలోచించారా అని ప్రభుత్వాన్ని అడుగు తున్నాను. అందువల్ల అభివృదిఅంతా కాగితాలలోఅగుపడుతున్నది.

[SRI VAVILALA GOPALAKRISHNAYYA

అది చదవడానికి కమ్మగా వున్నదిగాని అనుభవించడానికేమో ఖాళీపొటల తోటి అనుభవించవలసినటువంటి స్థితి ఈవేళ ఏర్పడుతున్నదని మనవి చేస్తున్నాను.

ఆ తరువాత పంచవర్ష ప్రణాళికలు అమలు జరుపవలెనని యిదివరకు వున్నది. Police State అని ఈ వేళను Welfare State అని అంటున్నారు. నిజమే మనమందరము కోరేది Welfare State. మనము Welfare State గా మారినమాట నిజమే ప్రజాస్వామికముగా మారాము. Socialist విధానాన్ని అమలు జరపాలని అనుకొంటున్నాము. కాని Socialist విధానములో భూస్వామ్య విధానము వుంటుందా పోతుందా అని ఆలోచిస్తే అది పోవాలని పంచవర్ష ప్రణాళికలో చెప్పుతున్నారు. కాని మన ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారికి మూడువందల ఎకరాలవరకు వుండడములో ఏమీ యిబ్బందిలేదు, ఉండవలసిందే. Planning Commission వారు తీసుకొని వస్తున్నటువంటి సూచనలుగూడ చాలా అన్యాయంగావున్నాయి. కొంత భూస్వామ్య వర్గమువుండితీరాలి అనిచెప్పుతున్నప్పుడు మాకుఒక అనుమానం వస్తున్నది. ఒకవేళ socialism భారత దేశమంతా వచ్చినాకూడ, ఆంధ్రదేశానికిమట్టుకు ఒక వెర్రి గీతగీసేసి గోపాలరెడ్డిగారు భూస్వామ్య విధానాన్ని రక్షిస్తారేమో అనేటటువంటి అనుమానం కలుగుతున్నది. అందువల్ల socialist విధానం పురోగమించాలన్నట్లయితే ఈనాడువున్న నిరుద్యోగ సమస్య పరిష్కారం కావాలన్నట్లయితే, పరిశ్రమలు అభివృద్ధికావాలి, భూస్వామ్యవిధానం లేకుండా పోవాలి. భూస్వామ్య విధానం రెండురకాలు. జమీందారీవిధానము ఒకటి, భూస్వామ్య విధానం ఒకటి. భూస్వామ్య విధానం యింతవరకు ఏమైన మార్పుచేశారా అంటే ఏమీలేదు. ఒక పంచవర్ష ప్రణాళిక అయిపోయింది. రెండవ పంచవర్ష ప్రణాళిక చేరబోతున్నాము. కాని దాన్ని నడపవలసి నటువంటి రథి ఎవరున్నారో అరధిని, రథికుణ్ణి ఇద్దరిని ఆలోచిద్దాము. పార్థసారథి బండి నడిపితే అది హాయిగా నడిచింది. అక్కడ అనుర్జుని యుద్ధములో కాని శల్యుడు రథముమీద కూర్చొని నడిపితే కర్ణునికి ఏమిగతి పట్టిందో ఆలోచించండి. ఇది ఆలోచించినప్పుడు మన యొక్క సారథ్యాన్ని తీసుకొని గోపాలరెడ్డిగారు మనవెనుకను శల్యుడు నడిపినట్లునడుపుతారో లేక అర్జునుడు నడిచినట్లు నడుస్తాడో అది మాకు అనుమానంగా వుంది. అందువల్ల ఈ విధానాన్ని మార్చవలసిన అవసరమున్నది. తరువాత ఈ planning అమలు జరుప బోయేటప్పుడు యిది Police State కాదన్నారు. Policc State కాకపోతే యీ వేళ top heavy load గా వున్నటువంటి departments లో ఏమీ మార్పు రాలేదు. ఇదివరకు Police State కు ఏదైతే కావాలంటున్నారో అదే యీవేళకూడ వుంటున్నప్పుడు, Police State నుంచి కొత్తగా మార్పు వచ్చేటటువంటి విధము ఎట్లాగు? అందుచేత అభివృద్ధి కార్యక్రమాలలో ఎక్కువ మందిని వేయాలనేది ప్రధానంగా ఆలోచించవలసియున్నది. పైనవున్నటు

SRI VAVILALA GOPALAKRISHNAYYA]
వంటి Secretary, Deputy Secretary, Assistant Secretary అనే టటువంటి విధానమంతా పూర్తిగామారి క్రిందవుండే జనానికి ప్రయోజనం వస్తేనేగాని అదివీలులేదు. అదిచేయకుండావుంటే Welfare State అనే దాంట్లో అర్థంలేదు. ముందుకు ఇప్పటికి తేడా ఏమిటంటే పోలీసువాళ్లు యిదివరకంటే జైలులో పెడితే పోలీసురాజ్యములో పెట్టారని దిగులుపడే వాళ్లము ఈవేళ కొట్టి జెయిలులోవేస్తే Welfare State కోసం చేశాడని అనుకొంటాము. అంతకంటె బేధమేమి కన్పించలేదు.

తరువాత Central Government లో కూడ wastage చాలాజరుగు చున్నదని దానికి ప్రత్యేకంగా ఒక కమిటీని వేయాలను కొంటున్నామని దేశ్‌ముఖ్‌గారు చెప్పారు. మనకు 116 కోట్ల రూపాయలు రెండవ పంచవర్ష ప్రణాళికలో యిచ్చారు. ఆ 116 కోట్ల రూపాయలలో యీ రాష్ట్రములో యీ సంవత్సరము ఎంత ఖర్చు పెడుతున్నారని ఆలోచిస్తే Revenue Account కాకుండా Capital Account లో 8 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారని తెలుస్తున్నది. ఈ విధంగా ఖర్చు చేసినట్లయితే 116 కోట్ల రూపాయలు ఎన్నాళ్ళకు ఖర్చు చేస్తారనేది ప్రధానంగా ఆలోచించాలి. ఈ అంకెలలో యేదైనా అనుమానముంటె గోపాలరెడ్డిగారికి చూపిస్తాను. జవహర్‌లాల్ నెహ్రూగారు మనకు స్వరాజ్యం వచ్చిందంటె రాజకీయ స్వరాజ్యం వచ్చిందిగాని ఆర్థిక స్వరాజ్యం రాలేదు అన్నారు. ఆర్థిక స్వరాజ్యం నిర్మించేది ఎట్లాగఅంటె యీవేళ పంచవర్ష ప్రణాళికలలో ప్రజలే పాల్గొని వీటిని అమలు జరపాలని చెప్పుతున్నారు. కాని యీవేళ National Development Projects లోగాని; లేక Extension Schemes లోగాని జరుగుతున్నపని అంతా యింక Contractors ద్వారానే జరుగుతున్నది. ఎందువల్ల యీవిధంగా జరుగుతున్నది. దీనిమీద పరిపాలన చేసేవాళ్లు ఎవరు? పైగా Planning Committee ఖచ్చితంగా చెప్పింది. దీన్ని ప్రజాస్వామికంగా నడపడం ఎక్కడ వున్నది. ఏ level లో వున్నది అంటె The district has rightly been described as the point of the structure of the democratic planning అనిచెప్పారు. ఇది Second Five Year Plan out line అనే latest పుస్తకములోనుంచి నేను చదువుతున్నాను. ఈ పుస్తకాలు మొన్ననే వచ్చినాయి.

THE HON. DR. B. GOPALA REDDI:—ఇప్పుడు గోపాల కృష్ణయ్యగారు 8 కోట్లు అయిందన్నారు, అది ఎక్కడనుంచి చూచిచెప్పారో చెబుతారా?

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అది చెప్పాలంటే, కొంచెము టైము యిస్తారనుకుంటాను. అంటే ఏదైన విషయములో controversy వస్తే, దానికి సమాధానము చెప్పటానికి కొంచెము టైముకూడ కావలసి ఉంటుంది కాబట్టి, ంత టైము యివ్వాలంటున్నాను.

[SRI VAVILALA GOPALAKRISHNAYYA

అయినా చెబుతున్నాను బడ్జటు ఉపన్యాసము ఇంగ్లీషు కాపీలోని ఆఖరు పేజీలో Capital Account అనేది ఉన్నది. దానికి పైనవున్న రెవిన్యూ యకౌంటులోనిది తీసివేస్తే మిగతాది ఎన్నికోట్లు అవుతుందో చూస్తే ఎనిమిది కోట్లు అయ్యేటట్లుగా కనబడుతున్నది.

THE HON. DR. B. GOPALA REDDI: Budget copy నలభై పేజీలో చూడండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— నలభై పేజీలో Expenditure క్రింద వేసినది (Interruption).

THE HON. DR. B. GOPALA REDDI:—బడ్జటు ఉపన్యాసములో 1956-57 వ సంవత్సరానికిగాను రివిన్యూ ఖాతా వినా ఇతర పెట్టుబడులక్రింద ఖర్చుఅంచనాలు చూడండి. Irrigation క్రింద 6·20 లక్షలు విద్యుచ్ఛక్రింద 5·69 లక్షలు ఇవిగాక యింకా నాలుగు అయిదు అయిటములున్నవి. అవి అన్నీ కలిపి మొత్తము చేసిచూస్తే, 15·47 లక్షలు అవుతున్నది అది చూచారా?

SRI VAVILALA GOPALAKRISHNAYYA: ఇందులో యీ విధముగా ఉన్నది. ఇపుడు ఆర్థిక మంత్రిగారు చదివిన దానిలో ఆ విధముగా ఉన్నది. వీటి రెంటిని analyse చేసి చూడడానికి యిందులో ఏ figure ను తీసుకోసుంటారో చెప్పండి. ఇందులో ఏది నిజమో అంతా అనుమానముగా కనబడుతున్నది.

THE HON. DR. B. GOPALA REDDI:— Budget లో ఉన్నదానినే Authority గా తీసుకొనవచ్చు గనుక దానినే తీసుకోండి.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:— అంటే, ఆర్థిక మంత్రిగారు ఒక అంకెనే తీసుకోమని అంటున్నారు. అయితే నేను గూడా ఒకటే అంకెను తీసుకుంటున్నాను కాని రెండు వేరు వేరు అంకెలు వేయకుండా ఒకే అంకెను వేయాల్సింది. రెండు అంకెలు వేయడమువల్ల అనుమానానికి హేతువుగా కనబడుతుంది. ఇకముందైనా, ఆ విధముగా చేస్తారనుకుంటున్నాను. ఎందుకంటే యిప్పుడు యీ బడ్జటులో ఇచ్చిన figures అన్నీ ఒక దాని కొకటి సంబంధము లేకుండా యున్నవి. అసలు యీ బడ్జటు అంతా చూస్తే, అంతా మహాగాథగా యున్నది. Budget లో వేసిన figures వీటియొక్క working అంతా చూస్తే, యిది యింకా పాత పద్ధతిలోనే తయారుచేసి తెచ్చారు. ఇది పనికిరాదని అంటున్నాను. ఎందుకంటే మనకు ప్రత్యేకముగా రాష్ట్రము వచ్చింది. అభివృద్ధి లోనికి

SRI VAVILALA GOPALAKRISHNAYYA]
పోబోతున్నాము కాబట్టి యీ బడ్జటును తయారు చేయడములో మార్పు రాలేదు. ఇంకా పూర్వము బ్రిటీషు గవర్నమెంటు ఏ పద్ధతిలో నడుపుతూ బడ్జటు అంకెలు తయారు చేశారో అదే పద్ధతిలో యింకా నడుపుతూ, యింకా Imperilistic Budget విధానాన్నే యీ రోజున గూడ అమలులో వుంచడమువల్ల యీ లెక్కలు, అన్నీ చూస్తే అంతా ఏదో లెక్కల గారడీలాగు కనబడుతున్నది. అసలు యీ బడ్జటులోని అంకెలు ఏవీగూడా అర్థము కావడమేలేదు. క్రిందటి ప్రభుత్వములో ఆర్థిక మంత్రిగా ఉన్న విశ్వనాథం గారు, మీకు Deficit budget కావాలా, Surplus budget కావాలా అని అడిగారు. మీకు ఏ బడ్జటు కావాలంటే, ఆ బడ్జటును కొద్ది సేపులో మా సెక్రటరీని కూర్చోబెట్టి తయారు చేయించుతానని అన్నారు. కాబట్టి మనకు ఏ బడ్జటు కావాలంటే, ఆ విధముగా బడ్జటును తయారు చేయివచ్చునట కాబట్టి యీ బడ్జటు గూడ ప్రభుత్వము యొక్క purpose కొసం లోటు బడ్జటుగా తయారుచేసినట్లుగా ఉన్నది. ఇక ఒక వేళ అంకెలలో పొరబాటు లేకపోతే, విధానములో పొరపాటా అని అంటే, యీ బడ్జటు తయారుచేసిన చేయించిన వారిలో పొరబాటు యేమీలేదని అంటున్నాను. కాని విధానములో పొరబాటు అనే అంటున్నాను. అసలు యీ బడ్జటును యింకా పాత పద్ధతిలోనే తయారు చేశారు. ఈ పద్ధతి తప్పు అని అంటున్నాను. యీ బడ్జటు పుస్తకాలు చూస్తే యిందులోవున్న అంకెలు ఏమీ అర్థము కానే కావు. ఇదే మన మిత్రులు చాలామంది చెప్పారు. అందువల్ల యీ విధానము యిక మీదటనైనా మార్చమని అంటున్నాను. మనకు మొదట ఆంధ్ర రాష్ట్రము రాగానే చిన్న చిన్న పుస్తకాలలో బడ్జటును తయారుచేస్తే, అవి పనికిరావు. అని, పూర్వము మన మద్రాసులో వున్నప్పుడు తయారుచేసిన విధముగా మరల ఆ పాత బ్రిటీషువారి పద్ధతిలోనే తయారు చేయించి తెచ్చారు. ఇప్పటికినీ, యీ పద్ధతి మార్చలేదు. మార్చాలని ప్రతి సంవత్సరము గూడ చెబుతూనే ఉన్నాము. కాని దీన్ని మార్చలేదు. 1920 వ సంవత్సరములోవున్న బడ్జటు మాన్యువల్ ప్రకారము తయారు చేశారు. 1920 వ సంవత్సరపు బడ్జటును 1935 లో త్రోసివేశారు. 1935 బడ్జటు మాన్యువల్‌కు సంబంధించిందిగా తయారుచేశారు. మన ఇండియా Republic అయినప్పటికినీ మనకు నూతన రాజ్యాంగము వచ్చినప్పటికినీ గూడ, యింకా పాత పద్ధతినే అమలు జరుపుచున్నారు అందువల్లనే యీ బడ్జటులో తప్పులున్నవని నేను point out చేశాను.

SRI P. SUNDARAYYA:— ఈ చర్చ కొంతవరకు సౌలభ్యముగా ఉంటుందని కాబోలు గోపాలకృష్ణయ్యగారు యిందులో తప్పులున్నవని అంటున్నారనుకుంటాను. కాని వారు ఏదో కొంత పొరబాటు పడ్డారేమో నని గూడ నేను అనుకుంటున్నాను. Capital Account గురించి చర్చ జరిగేటప్పుడు దాన్నియింకొక రకముగా విమర్శించవచ్చు. గోపాలకృష్ణయ్య గారు point out చేసిన ఆఖరు పేజీలోఉన్న లెక్కలకున్నూ, ఆర్థిక మంత్రి గారు చూపించిన 40 వ పేజీలోని లెక్కలకున్నూ బేధము యేమీలేదు.

ఎందుకంటే Revenue Account క్రింద 4·43 లక్షలు చూపించబడి యున్నది. పెట్టుబడుల యక్కౌంటు క్రింద 12·24 లక్షలు చూపించబడి యున్నది. తరువాత Loans and Advances క్రింద 2·26 లక్షలు చూపించబడియున్నది. Capital Account క్రింద 40 వ పేజీలో చూప బడిన దానిలో 12·84 లక్షలు Loans and Advances క్రింద చూపబడిన 2·26 లక్షలున్నూ కలిపి మొత్తము 15 కోట్ల చిల్లర అవుతుంది. ఈ 15 కోట్లున్నూ రివిన్యూ యక్కౌంటు అంతా మొత్తముచేస్తే, 19·54 లక్షలు అని యిందులో వున్నది. అంతేగాని దానికి దీనికి విరుద్ధము యేమీలేదు. అది కాపిటల్ యక్కౌంటులో వారు చూపించిన గందరగోళము తప్ప మరొకటి కాదు. దీన్ని యింకొక విధముగా విమర్శించవచ్చు.

SRI VAVILALA GOPALAKRISHNAYYA:—నా మెదడులో ఏదో తప్పు ఉన్నదని వారు సూచిస్తున్నారు. బహుశ అవసరమైతే, నన్ను హాస్పిటల్ పంపించి ఏక్ష చేయించండి అందుకు నాకేమీ అభ్యంతరము లేదు అంతతేలికగా మా—డదలిస్తే (Laughter) కాని బడ్జటు అంకెలలో యింకా తప్పులు చాలా చోట్లలో ఉన్నవి చూపిస్తాను. ఒక చోట Works charges ను deduct చేయవలసిన అవసరము యెందుకు వచ్చిందో నాకు అర్థము కావడములేదు. Budget memorandum లో పదియవ పేజీలో అక్కడఅంకెలు తగ్గించారు ఎందువల్ల తగ్గించారు? దానికి కారణము ఏమి చెబుతారు? బడ్జటు మెమోరాండములో ఎనిమిదవ పేజీలో వేసిన రెండు అంకెలను మార్పుచేశారు? ఎందువల చేశారు దీనికి కారణము ఏమి చెబుతారు? దీనికి కారణము యీ బడ్జటు పాత పద్ధతిలో తయారు చేసి నందువల్లనేనని నేను గట్టిగా చెప్పగలను. అసలు యిది తయారుచేసిన విధానమే తప్పు అని అంటున్నాను. ఈ విధముగా తయారు చేయడమువల్ల కొన్నిచోట్ల అనుకూలముగానూ, యింకా కొన్నిచోట్ల వ్యతిరేకముగాను రెవిన్యూ ఎక్కౌంటు చూపించారు ఇదిగాక Capital Account లో కొంత చూపించారు. వీటన్నిటికినీ ఎప్పుడు సరిదిద్దు తారు? కేంద్ర ప్రభుత్వము గూడ అసలు యీ బడ్జటును తయారుచేసే విధానమును మార్చాలని ఆలోచిస్తున్నారు. దీన్ని త్వరలోమార్చే పద్ధతి చూడాలని అంటున్నాను లేకపోతే యీ బడ్జటుకు పేజీలు పెరగడము, అంకెలు పెరగడముతప్ప, మరేమి కనబడదని మాత్రము చెప్పగలను.

తరువాత జిల్లా విధానమును గురించి తీసుకుంటే, ప్రజాస్వామికంగా జిల్లా విధానమే చాలా ప్రధానమని కేంద్ర ప్రభుత్వమువారే చెప్పారు. అందుచేత జిల్లా విధానమును మార్చటానికి కావలసిన structure ఏమిటి? ఇదివరకు జరిపే విధానమంతయు గూడా మార్చాలని అంటున్నాను. జిల్లా కలెక్టరును కార్యదర్శిగాచేసే పద్ధతితోటి, జిల్లాలో ఉండే ఆఫీసులన్ని ఒకదానికి ఒకటి co-ordinate చేస్తూ పరిపాలన సాగించాల్సి ఉన్నది. ఇప్పుడు ఉండే ప్లానింగుల కమిటీని యింకా విస్తృతపరచాలి. రేపురాబోయే సోషలిస్టు సమాజ స్థాపనకు గ్రామ స్వరాజ్యము కీలక స్థానమని చెబుతున్నాను. గ్రామా

SRI VAVILALA GOPALAKRISHNAYYA]

లకు పంచాయతీలని ఏర్పాటు చేస్తామని అంటున్నారు. పంచాయతీ ఎలెక్ష న్ను నడిపే పద్ధతి చూస్తే ప్రభుత్వము యిప్పుడు తలపెట్టిన open ballot system హత్యలకు దారితీస్తుంది. అవి నిరంతరముగా కక్షలు పెరగటానికి, గ్రామాలలో అశాంతి ఉండేదానికి అవకాశము యిస్తుంది. అందువల్ల secret ballot system ను మన Constitution ఏవిధముగా protect చేస్తున్నదో, అదే విధముగా యీ గ్రామ పంచాయతీ ఎలెక్షను నడపకపోతే, గ్రామ స్వరాజ్యము యేర్పడదు. కాబట్టి గ్రామ పంచాయతీల ఎలెక్షను secret ballot పద్ధతిన జరిపించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరు తున్నాను.

తరువాత విద్యా విధానము గురించి ఒక విషయము చెప్పదలచాను. కుప్పుస్వామి కమిటీవారు చేసిన సూచనలను ప్రభుత్వము అమలు జరుపుతా మని అన్నారు, కాని ఆ సూచనలను మొదట యే జిల్లాలో అమలు జరుప బోతారో యీ బడ్జటులో చెప్పబడియుండలేదు ముఖ్యంగా యీ విషయ మును గురించి తెలియకపోతే, యీ విద్యా విధానము అంతా చాలా అయో మయ పరిస్థితిలోకి వస్తుందని చెబుతున్నాను. ఇదివరకు యీ ప్రభుత్వము మొదట్లో విశాఖపట్టణములోనూ, నెల్లూరు జిల్లాలోనూ అమలు జరుప బోతా మని, ఆ జిల్లాలలో experiment చేస్తామని చెప్పారు. ఆ విధముగా జరుపబోతున్నారా? బడ్జటులో దాని సంగతి చెప్పబడలేదు. గనుక యీ కుప్పుస్వామి కమిటీవారి సూచనలు ప్రభుత్వము అసలు అమలు జరుపుతుందో లేదోనని నాకు అనుమానము కలుగుతున్నది. ఇదిగాక ముందు ఒక జిల్లాలోనే అమలు జరిపి చూస్తామన్నారు. ఏ జిల్లా అని అడిగితే నెల్లూరు జిల్లా అని అన్నారు. బహుశ అక్కడి స్కూళ్లు ఎక్కువగా ఉన్నవని కాబోలు, నెల్లూరు జిల్లా అని చెప్పారని అనుకుంటున్నాను. అందువల్ల ముందు ఏ జిల్లాలో అమలు జరుపబోతారో చెప్పండి. చెప్పకబోతే, ఏ జిల్లా అయినదిన్నీ తెలియలేదు.

తరువాత నాగార్జున సాగరు ప్రాజెక్టు విషయములో ప్రభుత్వము కొద్ది మొత్తమే కేటాయించారు. ఇదిగూడ 1 కోటి 80 లక్షలు అని చూపించారు. 120 కోట్లు ఖర్చుచేయవలసిన ప్రాజెక్టుకు 1 కోటి 20 లక్షలు ఒక్క సంవత్స రము వరకే ఖర్చుచేస్తే యిక నెహ్రూగారు ప్రారంభోత్సవము రోజున అయిదు సంవత్సరములలో నీరుపారుదల అవుతుందని అన్నారుగదా! యీ విధముగా ఖర్చుపెట్టితే, ఆ నీరు ఎట్లా పారుదల కాగలదు? ప్రభుత్వము కేటాయించిన సొమ్మునుబట్టి యీ రాబో యే అయిదు సంవత్సరములలో నీరు పారుదల కాదనే నా నమ్మకము. ఖర్చు చేయవలసింది మన ప్రభుత్వం ఒక్కటే కాదు అనుకోండి, హైదరాబాదు వారుగూడా ఖర్చు చేయవలసివున్నది. హైదరా బాదువారు 1/3 ఖర్చుచేస్తే, మనము 2/3 వంతులు ఖర్చు చేయాల్సివుంది. 2/3 వంతులు అంటే, 80 కోట్లు మొత్తము ఖర్చు మన ప్రభుత్వము భరించ వలసివచ్చినప్పుడు, యీ సంవత్సరము ఖర్చు చేస్తామని చూపించిన 1 కోటి

[SRI VAVILALA GOPALAKRISHNAYYA

20 లక్షలు ఏ మూలకు సరిపోతుంది? అదీ కాకుండా యీ చూపించిన ఒక కోటి 80 లక్షలు రెండు సంవత్సరములు, అంటే పోయిన సంవత్సరము, యీ సంవత్సరము ఖర్చు కలుపుకొంటె యీ లెక్క ఎట్లా సరిపోతుందని అడుగుతున్నాను. అందువల్ల యింకా ఎక్కువగా ఎందువల్ల కేటాయించ లేదని అడుగుతున్నాను. ఇంకా ఎక్కువగా ఖర్చుచేసే ప్రయత్నము ప్రభుత్వము చేస్తుందని అనుకుంటున్నాను.

తరువాత మన రాష్ట్రము అభివృద్ధి కార్యక్రమాలు ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ద్వారా ఎన్నో సాధించుకోవలసివున్నది. అందుకుగాను ప్రభుత్వం ప్రజలను ఉత్సాహపరచవలసి వున్నది. ఆ విధముగా Planning Commission వారు ఏర్పాటు చేస్తున్న ప్రణాళికను అచ్చముగా ప్రజలచేతనే జరిపే టటువంటి విధానము ప్రభుత్వం ఆలోచించి అమలు జరిపేటట్లుగా ప్రయత్నిస్తుందని ఆశిస్తూ యింతటితో నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI PRAGADA KOTAIAH :— అధ్యక్షా! పెద్దలు శ్రీ కాళేశ్వర రావుగారు చెప్పినట్లు యీ రోజున కేంద్ర ప్రభుత్వాన్ని, మన ప్రభుత్వాన్ని అందుకు బాధ్యులైన మన పెద్దలను కూడ అభినందించవలసియున్నది. ఎన్నో సంవత్సరాల క్రిందట విడిపోయి వేరు వేరుగావున్న హైదరాబాదులోని తెలంగాణా ప్రాంతములను కూడ చేర్చి మన తెలుగు జాతి కందరకు ఒకే రాష్ట్రమును రూపొందించటానికి కేంద్ర ప్రభుత్వము నిర్ణయము తీసుకున్నది. అయితే యీ సందర్భములో మన సంతోషమునకుతోడు మన బాధ్యతలు గూడా చాలా హెచ్చుగా ఉన్నవేమోనని నా అభిప్రాయము. తెలంగాణాను గూడ ఆంధ్రలో చేర్చడములో, అక్కడవుంటున్న Services, అధికారముల పెంపకమును గురించి పెద్దలు కొంతవరకు చర్చించినట్లుగా కూడ పత్రికల ద్వారా విన్నాము. ప్రధానముగా తెలంగాణా ప్రాంతము వెనుకబడిన ప్రాంతము కాబట్టి ఆ ప్రాంతమునుండి వచ్చేవారికి ఉద్యోగాలకు, అధికారాలకు ముందు ప్రాధాన్యము యివ్వాలని తేల్చినట్లుగా అంటున్నారు. ఆ విధముగా చూస్తే, ఆంధ్ర రాష్ట్రములో కూడా వెనుకబడిన ప్రాంతములు ఎన్నో ఉన్నవే? అలాంటప్పుడు వాటి సంగతి యేమిటి? ఆంధ్ర దేశములోని వెనుకబడిన ప్రాంతపు ప్రజలు మాత్రము తెలంగాణా ప్రజల మాదిరి కాదా? తెలంగాణా ప్రాంత ప్రజలతోబాటు యిక్కడ వెనుకబడి ఉన్న ప్రజలకు గూడ ఒకే మాదిరి సౌకర్యాలు కలుగజేయాలని అంటున్నాను. వెనుకబడిన ప్రాంతాలు అంటే, అన్నిచోట్లలోనుఉన్న వెనుకబడిన ప్రాంతాలను లెక్కలో తీసుకోవలసి ఉన్నది. ఆంధ్ర రాష్ట్రము కొత్తగానే యేర్పడ్డది. మనకు కావలసిన సౌకర్యాలుకలుగజేసుకోటానికి యింతవరకు అవకాశములు కలుగలేదు. ఈ అవకాశములు కలుగజేయాలంటే, యిందులో చాలా చిక్కులు ఉన్నవి. ఉదహరణకు ఆంధ్రదేశములో Co-operative Banking ను గురించిగాని

Co-operative Marketing ను గురించిగాని, అదే విధముగా Handloom Co-operatives గురించిగాని, Fishermens, Co-operatives గురించిగాని చూస్తే మనము చాలాముందుకు వచ్చియున్నాము. తెలంగాణా ప్రాంతములో యీ ఉద్యమాలు చాలా భాగము వెనుకబడియున్నవి.

THE HON. DR. B. GOPALA REDDI:— మార్కెటింగులో మనకంటె అక్కడవారు చాలా ముందుకు పోయారు.

SRI PRAGADA KOTAIAH:—మార్కెటింగు విషయములో ఒకవేళ వారు ముందుకుపోతే, పోయివుండవచ్చు. కాని Co-operative Banking విషయములోగాని, Weavers Co-operative Societies విషయములోగాని, యింకా యితర Cottage Industries విషయములో గాని వారు చాలావెనుకబడి యున్నారు. అలాంటి పరిస్థితులలో అక్కడ, ఇక్కడ ఏవిధముగా సమన్వయము చేయదలచుకున్నారో ముఖ్య మంత్రిగారు చెబుతారేమో విందామని అనుకున్నాను. కాని అలాంటిది యేమి కన్పించలేదు. ఇప్పుడే అది అంతా చేయడము సులభము కాదని వారు అనుకోవచ్చు. కాని ఉమ్మడి రాష్ట్రము నుండి మనము విడిపోయివచ్చినప్పుడు. అక్కడ మనకు రావలసిన ఆస్తి పాస్తుల పంపకము విషయములో పైన ఉన్నత స్థాయిలో మాత్రమే చర్చించుకున్నారుగాని, ఆ విషయము ఏమిటో, ఏమి జరిగిందో యిక్కడ శాసనసభ యెదుటకు గూడ రాకుండా పోయింది. ఇంతవరకు దాని ప్రసక్తే కనబడదు. అందువల్ల మనకు ఉన్న వ్యవసాయ రంగములోగాని, మరి యితర రంగములోగాని, సహకార రంగములోగాని, ఆంధ్ర తెలంగాణా ప్రాంతములో వెనుకబడిన ప్రాంతాలను సరిసమానముగా సమన్వయము చేయుడానికి ఒక ప్రవీణుల సంఘమును నియమించడము చాలాఅవసరము. ఆ విధముగా సమన్వయపరచకపోతే. ఆంధ్ర దేశములోవున్న ఉద్యమములు కుంటుపడిపోయే ప్రమాదము వస్తుందని మాత్రము హెచ్చరిక చేస్తున్నాను. కాబట్టి యిలాంటి విషయములలో ముందుగానే ప్రభుత్వము కొంత శ్రద్ధ వహించి, యింతవరకు ప్రభుత్వముయొక్క ఆలోచనలు ఏ విధముగా ఉన్నవో తెలుసుకోనటానికి యీ శాసనసభముందు పెట్టడానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజా ప్రతినిధులముగావచ్చిన ఈ సభవారి అభిప్రాయములనుగూడ తెలుసుకోటానికి ప్రయత్నిస్తారని గూడ ఆశిస్తున్నాను.

Budget కు సంబంధించినంతవరకూ అంకెలలో అట్టే తేడాలు లేవంటున్నారు. నేను ఒకచిన్నఅంకె ఉదాహరణకు చూపిస్తున్నాను. Revenue Expenditure లో Budget speech 37వ పేజీలో రు 26,95,00,000 లు చూపించారు. అవే Details ఇవ్వడంలో 40వ పేజీలో 28,68,00,000 ఇచ్చారు ఐతే క్రింద ఒక చిన్న note ఉన్నది. The Figures include working Expenses on Education and Electricity అని. మామూలుగా యీ అంకెలను సేకరించడం నాకు సాధ్యంకాలేదు. రెండు కోట్ల రూపాయలు

తేడా ఏ విధంగా వస్తోంది. ఈ Figures యెక్కడనుంచి వస్తున్నాయి. ఎందుకు Revenue expenditure లో కలపవలసివచ్చిందో నాకు బోదపడ లేదు. ఈ బడ్జటు అనేది ఒక అంకెల గారడి. చాలామంది మామూలుగా ఇదేదో తెలిసి మాట్లాడుతున్నాం అనుకున్నప్పటికి నాకు మాత్రం పూర్తిగా అర్థంకావడములేదు. నేను ఈ బడ్జటులో 2, 3 సంవత్సరాలుగా చూస్తూంటే ఏమితోచిందంటే Finance Secretary గారు అవసరం అని కోరినటువంటి శాసన సభ్యులకైనా కొంచెం పాఠం కనుక చెప్పినట్లుంటే కనీసం వారు చేస్తు న్నటువంటి వ్యవహారం కొంతవఱకూ బోదపడుతుంది.

THE HON. DR. B. GOPALA REDDI :- ఒక Class room మాదిరిగా కాకుండా ఏదైనా ఒక Seminar మాదిరిగా పెట్టు కుందాం. మీరడిగే questions అన్నిటికీ జవాబుచెప్పేటట్లుగా మీరందరూకావాలంటే తప్పకుండా చేస్తాను.

SRI PRAGADA KOTAIAH :— దానివల్ల ఏదైనా కొంత ఉప యోగం ఉంటుందోమోనని అనుకుంటున్నాను. అది చాలా అవసరమని కూడా నా అభిప్రాయం. ఈ Budgetకు సంబంధించినంతవరకూ ఆదాయం హెచ్చుగావచ్చే అవకాశాలులేవు. కాబట్టి మనము ముందుకు వెళ్ళలేకుండా ఉన్నామని మనకు చెప్పబడుచున్న కారణం ఆదాయం పెంచడానికి సూచన ప్రాయంగా బడ్జటులో రెండు సూచనలు చేశారు. ఒకటి ఏమిటంటే ఇప్పు డున్న భూమి శిస్తు విధానాన్నిమార్చి, Water-rate పెంచి ఏదైనా అదనంగా ఆదాయం రాబట్టాలి. గాని ఒక సందేహం వస్తోంది. భూసంస్కరణలు చాలా మంది ప్రజలు ఆశిస్తూ ఉన్నట్లుగా వస్తాయని అనుకుంటున్నాం. కాని నిన్న గాకమొన్న నేను మన ముఖ్య మంత్రిగారు ఇక్కడ జరిగిన State Farmers Forum లో ఉపన్యాసం చేసిన తరువాత బహుశః అనుకున్న విధంగా భూసంస్కరణలు వచ్చేటటువంటి అవకాశం ఏమీకనిపించడంలేదు. ఆ పరిస్థి తులలో తాము తేదలచిన భూసంస్కరణలు ఏమిటో స్పష్టంగా శాసనసభ ముందు పెట్టిన తరువాతనే, ఈ భూమిశిస్తు విధానాన్ని మార్చడానికి ప్రభుత్వం పూనుకోవడం ఉచితంగా ఉంటుందని మనవిచేస్తున్నాను. ఎందు కంటే భూసంస్కరణల విషయం తేలక పూర్వం ఈ భూమి శిస్తు విధానాన్ని ఏ విధంగా సవరించినప్పటికీ కూడా దానివల్ల కొన్ని చిక్కులు రావడానికి అవకాశంవుంది. ఇంక వాణిజ్యపంటలు పండించేటటువంటి భూములమీద పన్నులు పెంచాలనే సూచనకూడా ఒకటివుంది. దాన్ని గురించి అభిప్రాయ భేదం వుండవలసిన అవసరంలేదు. కాని ఒక విషయాన్ని గురించిమాత్రం ప్రభుత్వం ముందుగా జాగ్రత్త పడాలి. ఈ వాణిజ్య పంటల ఎగుమతుల విష యంలో ఆంధ్రకు చాలాఅన్యాయం జరుగుతోంది. దీనికి కారణం ఏమిటంటే ఈ దక్షిణ దేశానికి సంబంధించి ఒకే Deputy Chief Controller of Exports మదరాసులో ఉన్నారు. కాని ఈ వాణిజ్య పంటలు హెచ్చుగా ఎగుమతి చేసేది ఆంధ్ర దేశం. మిరపకాయలు, Onions, oilseeds,

Tobacco, turmeric ఇవన్నీ కూడా మన ఆంధ్ర దేశంనుంచి, తెలంగాణా ప్రాంతంనుంచీ విశేషంగా ఎగుమతికాబడుతున్నాయి. అందువల్ల ఈ విషయంలో మనం ఇండియా ప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకువచ్చి ప్రత్యేకంగా విశాలాంధ్రకైనా ఒక Deputy Chief Controller of Exportsని ఏర్పాటు చేసుకుని మనకు అదనంగా ఉన్నటువంటి ఈ పంటలకు కావలసిన మేరకు Export కోటాలు సంపాదించే విషయంలో ఆంధ్ర ప్రభుత్వం ప్రత్యేకంగా కృషిచెయ్యాలి. అంతేగాకుండా ధాన్యం పండించే డెల్టా రైతులకువున్న సౌకర్యాలు, వాణిజ్య పంటలు పండించేవారికిలేవు. వారికి అనేక రకాలైన అప్పు లిస్తున్నారు. Taccavi Loans గాని, Improvement Loans గాని, Fertilizer's Loans గాని, వాణిజ్య పంటలు పండించే రైతులకు ఏఒక్క Loan కూడా ఇవ్వడంలేదు. అంతేగాకుండా సహకార సంఘాలలో కూడా ఈ వాణిజ్య పంటలు పండించె వారికి అప్పులివ్వడంలేదు. ప్రత్యేకంగా అప్పు లివ్వడంకోసం Tobacco growers కు, మిరపకాయలు పండించేవారికి సహకార సంఘాలు పెట్టంపంటే ధరలు చాలా ఒడిదుడుకులుగాఉన్నాయికాబట్టి ఈ సంఘాలు అసలు పనిచేస్తాయో, పనిచెయ్యవో అనే ఉద్దేశ్యంతో Department వారు అసలు వారికి సహకార సంఘాలు పెట్టడంలెదు. ప్రధానంగా వాణిజ్య పంటలు పండించేవారికి అప్పులు ఇవ్వడానికి ప్రభుత్వం పూనుకోవాలని, గత సంవత్సరం కూడా నేను విజ్ఞప్తి చేశాను. కాని ప్రభుత్వం ఇంతవఱకూ ఏమీ చేసినట్లు కనిపించదు. ఆ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలి. మన ఆదాయాన్ని పెంచవలెనంటే, ఇతర మార్గాలను గురించి మనం ఎంతవఱకూ ఆలోచిస్తున్నాం? మనం ఉమ్మడి మదరాసు రాష్ట్రంనుండి విడిపోయినప్పుడు Act లో ఒకటి పొందుపఱచుకున్నాం. తాత్కాలికంగా మనకు Government of India నుండి Excise duties Estate duty, Income-tax వాటిలో భాగాలు వస్తున్నాయి. మనది 'A' Class రాష్ట్రం అయినప్పటికి మనకు విడిగా Allocation జరగడంలేదు. ఉమ్మడి మదరాసు రాష్ట్రానికి వచ్చిన Allocation లో 36% మనం తీసుకోడానికి అర్హత వున్నది. ఈ Excise duties, Income-tax, Estate duty వీటిలోమనకున్న జనాభా ప్రాతిపదికమీద, ప్రత్యేకమైన Allotment చేయమని కోరినట్లయితే బహుశః మనకింకా అదనంగా రావడానికి అవకాశం ఉంటుంది. ఒక్క Population basis మీదే వస్తున్నాయి ఇవన్నీకూడా.

THE HON. DR. B. GOPALA REDDI:— దానిలో 20% Accrue అవుతుంది. అంటె Madras కోస్తాలో ఎక్కడ వచ్చినప్పటికిన్నీ Income-tax, 80 percent Population basis మీద 20 percent Accruel basis మీద వస్తుంది. అందువల్ల Income-tax వచ్చేది తగ్గవచ్చును. Finance commission వారు ఇవన్నీ చూస్తారు.

SRI PRAGADA KOTAIAH:—Union Excise duties లోనూ, Estates duty హెచ్చుగారావడానికి ఏదైనా అవకాశంవుంటుందేమో దానిలో మనకు ప్రత్యేకమైన Allotment వచ్చే అవకాశాలు చూడాలి. ఎందుకంటే పుమ్మడి మదరాసు రాష్ట్రానికి Second Five year plan లో 170 కోట్ల రూపాయలు కేటాయించారు. మనకు 116 కోట్ల రూపాయలు కేటాయించారు. దీన్ని Basis గా చూచుకున్నప్పటికీ కూడా మనకు ఈ Excise duties వగైరాలలో కొంత అదనంగా రావడానికి అవకాశం ఉంటుందేమోనని నేననుకుంటున్నాను. వివరాలు ప్రభుత్వం ముందు వుంటాయి కాబట్టి, దాన్ని పరిశీలన చేయవలసిందని నేను కోరుతున్నాను. Pleasure cars కు ఇప్పుడు నెలకు 10 రూపాయలు మాత్రమే Licence fees ఇస్తున్నారు. దాన్ని 50 per cent enhance చేస్తే దాదాపు లక్షన్నర రూపాయలు ఆంధ్ర దేశములో అదనంగా ఆదాయం రావడానికి అవకాశం వుంటుంది. 1947 వ సంవత్సరం తరువాత చాలా భవనాలు పెరిగాయి. బస్తీలలోగాని, గ్రామాలలోగాని బాడుగకోసం ప్రత్యేకంగా యీ ఇళ్ల నిర్మాణం జరిగాయి. వాటిమీద Property tax enhance చెయ్యడానికి అవకాశం వుందేమో పరిశీలన చేయవలసిందని ప్రభుత్వానికి అనేకసార్లు సూచన చేశాం. ఇల్లాంటి చట్టం బొంబాయి రాష్ట్రంలో కూడా ఒకటివుంది. మనం రైతులమీదే పన్నులు వేస్తున్నాం, ఇతరుల మీద వెయ్యడం లేదని అంటున్నారు, ఇతరుల మీదికి వెళ్ళడానికి ఎంతవఱకూ అవకాశాలు వున్నాయనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలన చేయవలసిందని చెబుతున్నాను. Money lenders ని గురించి గత సంవత్సరం అడిగినప్పుడు, ప్రభుత్వం పరిశీలన చేస్తున్నామన్నారు. ఎంత కాలం పరిశీలన చేస్తారు. ఈ Money lenders విషయంలో ఎందుకు ఒక శాసనం తీసుకరాకూడదు. దాని కొక Licence fees, Turn over fees పెట్టవచ్చు. Co-operative Credit Societies మీద, Central land mortgage banks మీద, అల్లాగే Co-operative Central banks మీద ఈవడ్డి విషయంలో Turn over fees కనుక విధించినట్లయితే ప్రభుత్వానికి కొంత ఆదాయం రావడానికి అవకాశం వుంటుంది. ఈ మార్గాలుకూడా ప్రభుత్వం పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. Singapore, ఇండోనీషియా, ఇంకా కొన్ని దేశాలలో National Welfare Lotteries ఉన్నాయి. మన దేశంలో Gambling విపరీతంగా జరుగుతూ వుండడం మనం రోజూ చూస్తూనేవున్నాం. Cotton market విషయంలో ఊరూరా రాత్రి ఆడవాళ్ళూ, మగవాళ్ళూ కూడా దీపాలు పెట్టుకుని, ఎక్కడనుంచో ఏదో Phone వస్తుంది, నెంబర్లు వస్తాయని విపరీతంగా డబ్బు వృథా చేసుకుంటున్నారు. Gambling Act ఉన్నది కాని, దీన్ని Prohibit చేయడానికిగాని, అణచివేయడానికిగాని ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోవడంలేదు. వీటన్నిటినుండి ప్రజల దృష్టిని మళ్ళించడానికి, ఏదైనా ఒక అణావేస్తే, ఎక్కువ మొత్తం వచ్చేటటువంటి దానికి ప్రజలు విపరీతంగా అలవాటుపడ్డారు కనుక, National Welfare Lotteries పెట్టండి ప్రతి

జిల్లా ఒక Unit గా తీసుకుని, ఒక National Welfare Lotteries పెట్టి ఒక రూపాయి టిక్కెట్టు పెట్టేలావుంటే పాతికవేల రూపాయిలు ప్రతి జిల్లాకు ఆదాయం వచ్చేటట్లయితే ఆ మొత్తాన్ని National Welfare కోసం ఉపయోగించవచ్చు. ఇందులో ఎవరినీ మోసం చేయడం అనే విషయంవుండదు. ఇందువల్ల ప్రజలను జాతీయ అభివృద్ధి పథకాలవైపుకు మళ్ళించడానికి అవకాశంవుంది. ఇప్పుడు మనం తారతమకా భేదాలు తగ్గించి సామ్యవాద సమాజాన్ని స్థాపించాలని అనుకుంటున్నాం. దేశంలో చాలామంది నిరుద్యోగులున్నారు. 500 రూపాయిలకంటే అదనంగా జీతాలు సంపాదించుచున్న వారిపై $2\frac{1}{2}\%$ contribution ఎందుకు వసూలు చేయకూడదు.

ఇప్పుడు దేశములో ఎక్కువ జీతాలు తీసుకునేవారు జాతికోసం, సంఘంకోసం ఏమిత్యాగం చేస్తున్నారు. మాకు ఆస్తిపాస్తులు యున్నవి కాబట్టి మాకు ప్రాబల్యంవుంది. మేము పెద్దపెద్ద చదువులు చదువుకున్నాము. పదవులు సంపాదించుకున్నాము. నెలకు 500 రూపాయలు, 1,000 రూపాయలు తీసుకుంటున్నాము అంటారు. National Welfare కోనము వారి వద్ద ఏ $2\frac{1}{2}\%$ Contribution ఎందుకు వసూలు చెయ్యకూడదని అడుగుచున్నాను. అభివృద్ధి పన్నులు వేస్తున్నాము అంటున్నారు. ప్రాజక్టులు నిర్మాణంచేస్తే భూములకు నీరు ఇస్తున్నాము కాబట్టి భూములు అదనముగా పండినవి అందుచేత ఆ భూములమీద అభివృద్ధి పన్ను వేసినాము అంటున్నారు. ఇలాంటి అభివృద్ధి పన్ను వెయ్యానికి ఒక్క భూమి మాత్రమే కాదు యింకా అవకాశాలువున్నవి. ఈనాడు Technical Colleges, Engineering College, Polytechnics, Medical Colleges పెడుతున్నాము. వీరందరికి స్టేటు ఖర్చుతో చదువులు చెప్పిస్తున్నాము. వారు యిచ్చిన జీతాలతో ఈ కాలేజీలను నిర్వహించడములేదు. ఒక్కొక్క విద్యార్థికి ఎంత ఖర్చు అయినదో ఆలోచించి వారు ఉద్యోగాలలో ప్రవేశించిన తరువాత వారికోసము పెట్టినఖర్చు అంతాకూడా వారి వద్దనుండి రాబట్టడానికి వారిపై Tax ఎందుకు వెయ్యకూడదని ప్రశ్నిస్తున్నాను. ప్రాజెక్టు కోసం వ్యయంచేసిన మొత్తం రైతులవద్దనుండి వసూలుచేస్తున్నాము తక్కిన వారందరు పెద్దపెద్ద వుద్యోగాలు సంపాదించి విలాసాలుకోసం వారికి జీతాలు ఇస్తున్నాము. ప్రతి ఏటా ఏదో కాలేజిపెట్టి వారికి చదువులు చెప్పించినపుడు వారికిఉద్యోగాలు వచ్చిన తరువాత వారిసంపాదన నుండిBetterment Tax కొంత తీసుకోవలసిన అవశ్యకతవున్నది. సామ్యవాద సమాజము కావాలంటున్నాము. అక్కడకువెళ్ళిపోతున్నాము కాబట్టిదీనిలో తప్పులేదు.

గృహ పరిశ్రమలక్రింద ఏమీ కేటాయించలేదు. మర్రిచెట్టు క్రింద మరొకచెట్టు మొలవదనే సామెతఉంది. కుటీర పరిశ్రమలకు, భారీ పరిశ్రమలకు మంత్రి ఒకరుగా వున్నంతకాలము ఈ దేశములో గ్రామ పరిశ్రమల

గురించి ప్రచారముచేసినా కుటీర పరిశ్రమలకు కావలసిన ప్రోత్సాహము లభించదు అనే అభిప్రాయము ఈనాడు ప్రజలకేకాదు ఈనాడు National Development Council లో కూడా కార్వే కమిటీ శిఫార్సుల ప్రకారము Cottage Industries కు ప్రత్యేక మంత్రిని ఏర్పాటు చెయ్యాలన్నారు. Cottage Industries అంటే ఉన్న భారీ పరిశ్రమలన్నింటిని కలిపినా మన రాష్ట్రములో ఒకలక్షమందికన్న ఎక్కువమందికి ఉద్యోగము కల్పించలేము. దేశము మొత్తముమీద 30 లక్షలమందికి ఈ భారీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్నప్పటికి మన రాష్ట్రములో ఉన్న భారీపరిశ్రమలన్నికూడా లక్ష మందికికూడ ఉద్యోగం కల్పించడములేదు. కుటీర పరిశ్రమలు కొన్ని లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నవి. వాటిని గురించి చాలా నిరాదరణ చేస్తు న్నారు. కాబట్టి పరిశ్రమలను విడదీయవలసి ఉంటుంది. భారీపరిశ్రమలకు ఒకమంత్రి, గృహ పరిశ్రమలను మరొకమంత్రి యాజమాన్యంక్రింద పెట్టవలసి ఉంది. ఇది National Development Council ఆమోదించిన విషయం.

పోతే చేనేత పరిశ్రమ విషయమై మంత్రిగారు ఒక్క మాటకూడా చెప్ప లేదు. ఏదో గత సంవత్సరం 11 లక్షలు బట్టలు అమ్మినాము. ఈ సంవత్స రము 17 లక్షలు బట్టలు అమ్మినామని సంతృప్తి పడడంతప్ప ఈ చేనేత పరిశ్రమ బ్రతకాలా చావాలా ఏమీ ఆలోచించడములేదు. కృష్ణమాచారిగారు ఏమి చేస్తున్నారు. అక్కడ controversy ప్రారంభము అయింది. అసలు చేనేత పరిశ్రమ ఉండాలా లేదా? పదిసంవత్సరాలలో దీనిని నాశనం చెయ్య వలెనని క్రిష్ణమాచారిగారు వేసిన పథకాలు స్పష్టము చేస్తున్నవి. అంటే ఒక వేళ Cess Fund లో నుంచి అక్కడక్కడ ధనము ఇస్తున్నాము. అంటే అది అంతా అభివృద్ధి కానేకాదు. చెట్టువేరు నరికివేస్తూ బిందె అక్కడపెట్టి చెంబుతో తీసుకొని ఆకులమీద నీరు చల్లుతున్నట్లుగా చేస్తున్నారు. క్రిష్ణమాచారిగారు అంతకంటె అదనము ఏమీ చెయ్యలేదు. దీనిలో ఈ ప్రభుత్వ అభిప్రాయము ఏమిటి. చేనేత పరిశ్రమ బ్రతికి ఉంటుందా? అలాంటప్పుడు ఈ పరిశ్రమకు శాశ్వతమైన రక్షణ కల్పించవలసినదని నేను అనేక పర్యాయములుచెప్పేను. ఎప్పటి కప్పుడు చెదరవలసిన అవసరం ఏమొచ్చింది అని అడుగుతున్నాను. నేను ఇదేప్రశ్న అనేకమార్లు అడిగేను. Platform మీద అనేక రకములపైన ఉపన్యాస ములుచేస్తూ అవతల ఈ పరిశ్రమ ఉండడానికి వీలులేదు, పది సంవత్స రాలలో power looms వెళ్ళిపోవలెను అంటున్నప్పుడు పోతే మాకు అభ్యంతరము లేదు. ఈ దేశములో జాతీయ సంపద మాకుకూడా పంప కము చెయ్యడానికి ఏదైనా పథకంవేసి మేముకూడా భోజనం చెయ్యడానికి అవకాశాలు కల్పించండి.

దేశములో చాలా పరిశ్రమలు పెరుగుతున్నప్పటికికూడా దేశములో క్రమ క్రమముగా పెరుగుతూవున్న నిరుద్యోగము నివారించడానికి కుటీర పరిశ్రమ లను పెంపొందించడముతప్ప మరొక మార్గములేదు. ఎందుకంటే ట్రూషె

బడి అవసరాలు, ఆధునిక అవసరాలు తీర్చేదానికి మనం ఎంతోడబ్బు పెట్టి శిక్షణ ఇస్తున్నాం. కాని మనదేశములో ప్రజల నిత్యజీవిత అవసరాలను తయారుచేసేవారికి ఒక్క కానీకూడా ఖర్చుపెట్టలేదు. వీరందరు స్వతః సిద్ధంగా సహజంగా ప్రావీణ్యం సంపాదించుకుంటున్నారే ఈ చేనేత పరిశ్రమ శిక్షణకోసము, రైతుల శిక్షణకోసం, కుమ్మర్ల శిక్షణకోసం, కమ్మర్ల శిక్షణకోసం, వడ్రంగుల శిక్షణకోసం మీరు ఏమి ఖర్చుచేస్తున్నారు. వీరందరుకూడా నిత్య జీవిత అవసరాలకు ప్రభుత్వంతో సంబంధము లేకుండా వారు శిక్షణపొంది ప్రవీణులుగా ఉంటే వారిని నిర్లక్ష్యంచేసి ఆధునిక అవసరాలకోసం కోట్లు ఖర్చుపెట్టి దేశంలో దరిద్రాన్ని పెంచేటటువంటి ప్రమాదానికి దారితియ్యవద్దు. ఈ గృహపరిశ్రమలకును సంబంధించినంతవరకు మేము కొయ్యబొమ్మలు కొండబొమ్మలు చర్మ పరిశ్రమలు పెట్టమంటేచాలదు. ఆంధ్ర రాష్ట్రములో ఉన్నట్లు ఈ లక్షలాది కుటీర పరిశ్రమలకు సంతృప్తికరముగా పని జరుగుతున్నదా? అందువల్ల దీనికి ఒక ప్రత్యేకశాఖ ఒక ప్రత్యేకమైన మంత్రినివేసి ప్రత్యేకమైన పథకాలతోటీ ఈ పరిశ్రమను అభివృద్ధిచేసి దేశాన్ని ముందుకు తీసికొనిపోవాలి, అదికానినాడు సామ్యవాదం నెలకొల్పతాము అనడం భ్రమ అని మాత్రము మనవి చేస్తూ నేను సెలవు తీసుకుంటున్నాను.

SRI B. V. SUBBA REDDI:—"Mr. Speaker, Sir, I rise to observe that the budget which has been presented to this House is not as encouraging and hopeful as it ought to have been and that it falls far short of the expectations and aspirations which the Congress have created in the minds of the people during the course of the last election campaign. Sir, I would ask the members of the Government to remember that during the last elections it was the middle class people that were largely responsible for contributing to their resounding success and influencing the lower classes. This budget does not in any way advance their position and it does not raise any hope in the poor man or enthusiasm in the middle class man. Sir, some of the observations which I am going to make may be complimentary to some, it may provoke some others to an outburst of anger and resentment. I would request them to kindly bear with me and to hear me calmly and then finally bestow any attention and thinking which they deserve.

Sir, as some of the Hon. Members, like my friend Mr. P. N. Appa Rao and others, have said yesterday, it is not easy for lay people to understand the budget.

The greater we try to read and try to understand it, the more confounded and the more confused we become. As a lay man, as a common man, I take it that the budget is a financial layout of the Government for the coming year, showing the several proposed items of expenditure, from the expected revenues during the year. Sir, I know that the needs of this country, which has been under alien rule for over a century and a half and with a growing population and particularly of the Andhra State which is only two years old, are great and many, and it is impossible, not only for this Government but for any other Government, to bring an *El Dorado* here or to convert this into a paradise in the near future. The only question is as to what should be given precedence and top most priority. I feel, Sir, in my opinion, topmost priority and precedence should be given for the development of backward areas and improvement of the conditions of backward people. Sir, to-day I want to deviate from the beaten track of representing or ventilating the grievances and needs of the people in several constituencies, though it is equally my duty to express the needs of my taluk which is a backward taluk of a backward district. Still, I desist from doing so, hoping that, if only some of the suggestions which the Hon. Members have given, are accepted by the Government and carried out, my constituency also in general along with others will certainly improve.

Sir, to-day I want to bring to your notice the condition of a section of people who are not aware of the existence of the Government and whom the Government and the society seem to ignore. Sir, I consider that the first and foremost duty of any Government is to protect people from dying out of hunger, for want of food. Sir, there is a class of people who have absolutely no votes and perhaps whose names do not find place in the voters' list and no Government and no political party seems to care for them. These beggers are thousands and lakhs in number and they are going about without food and raiment for centuries together. I consider that it is the foremost duty of the Government to safeguard their interests and to protect them from dying out of hunger. I am

sure most of the members would have come across sights which move any man with a heart to pity and pious drops; the sight of a bloodless infant clinging to the breasts of bloodless mother sucking the little blood that is left in the mother, and sights of decripit and old people treking miles together on crutches from village to village, young children and infants going about in the hot sun without food and raiment, people who cannot call anything their own except their own kith and kin, people who are born on the lap of mother earth, sleep on the lap of mother earth and fiinally go to the womb of mother earth just as anybody else. These are people, I mean some of them, who are wandering minstrels going about singing with the sweetest and melodious voice which move anybody to tears. These are people who have been subject to suffering, misery and wretchedness. They do not know what happiness is. They only taste the bitterest of bitter things in life. I wonder sometimes what makes them live in this world and what it is that is attracting them in this life. It is only the Creator that must know it ! Most of you here who are born in luxury and bred and brought up in excess and who are used to plenty and waste, you cannot taste the sweetest of sweet things in life because you have not tasted the bitterest of bitter things in life. Sir, I ask some of the Hon. Ministers whether while rolling in their *De Luxe* cars they have not come across sights of this nature; if they have come across sights of this nature, I ask them whether at any time they have stopped the car, spoke to them and tried to find out actually their difficulties. If you take them into your car, your car is not going to get contaminated; if you touch them with your hands, your hands are not going to get contaminated; perhaps your touch might prove to be a divine touch, and at least give them some temporary relief. I ask them, Sir, whether they have parted a precious coin of their to relieve them of their suffering temporarily at least. It is not all people that can do it. It was only the Mahatma that could do it. He adopted these poor children of Daridra-narayana as his own. He moved with them, suffered with them and felt with them. It is unfortunate that he is no more; if only he had lived for some more years,

I am sure he would have done something for these unfortunate people. Sir, to-day we have got only one such man in this country and he is his successor and heir Pandit Jawaharlal Nehru. It is only he that can break up the cordons, run up to the poorest child, shower on him all the garlands he had received, take the child in his arms, put him on the check and then kiss him. We can only imagine the feelings that will be created in the minds of those who witness these scenes—the greatest men of the age going to the poorest child and embracing him. It is only people who are born in shy neighbourhoods, and people like the Hon. Sri Nageswara Rao who visits shy neighbourhoods, that can know the difficulties of these poor people. It is only people with courage, daring, boldness, imagination, initiative and intelligence knowledge of men and matters, that can achieve something. There is only one man in this country, as I said, who is the greatest man of the age and who is trying to establish permanent peace in the world in an age when it looks as though the moon is coming nearer earth and people have lost their reason, judgment having gone to brutish beasts and that one man is Pandit Jawaharlal Nehru. So far as Andhra is concerned, I may say there is only one man who is sitting here amongst us and that is Andhra Kesari. It is only he that has got all these courageous qualities. But unfortunately his physical powers are failing him and he is not now in a position either to hear us or do anything for us.

Sir, as far as the backward districts of Rayalaseema are concerned, I must say that Mr. Sanjeeva Reddi who was the Chief in the last Government and who is also the Chief in the present Government—Sir I use the word 'Chief' deliberately meaning thereby 'Chief in power'—has done something remarkable, something monumental, something marvellous, something miraculous and he certainly deserves a statue for all that he has done and for all that he is doing. Sir, much more has to be done to improve the conditions of the people of Rayalaseema which has been subjected to constant and frequent famines and draught due to the vagaries of nature and I hope Sir that certainly

the present Government will try to do something for the improvement of Rayalaseema. Before I resume my seat Sir, let me hope and piously wish that I have made suggestions which will set the Government thinking and do something for the relief of this unfortunate people".

SRI M. SATYANARAYANA RAJU:—అధ్యక్షా, 1956-57 వ సంవత్సరపు బడ్జెటుతో నేను ఏకీభవించకపోయినా, ప్రగడ కోటయ్యగారు ఇచ్చిన సూచనలతో నేను ఏకీభవిస్తున్నాను అని చెప్పడానికి సంతోషిస్తున్నాను. ముఖ్య మంత్రిగారు Land Reforms Committee నివేదిక 6 నెలల్లో అందినా ఆలోచనలో ఉన్నదనిచెబుతూ అధిక జీతాలు పుచ్చుకునే వారిని ఆక్టెపెట్టి, భూమి విషయమై మాత్రమే పరిమితి పెట్టడం సరికాదని తాము వ్యక్తిగత అభిప్రాయమని చెప్పినదానినిబట్టి Land Reforms అంత తొందరలో అమలులోనికి రావని తోచుచున్నది. అధిక జీతాలు తగ్గించడానికి అభ్యంతరం ఏమి ఉన్నది? హెచ్చుజీతాలు తగ్గించడానికి బిల్డింగ్స్ మీద వచ్చే అదాయంపై టాక్సు వేయడానికి అధికారం ఉన్నప్పుడు సమానంగా అందరికి తగ్గించి భూమిలేనివారికి భూములు ఎందుకు ఇవ్వకూడదో నాకు అర్థంకాకుండా ఉన్నది. ఇదేపద్ధతిలో వారు నడిస్తే వారు ఆశించిన Socialistic Pattern of Society ఎప్పుడు చూడగలుగుతారో ఆశ్చర్యంగా ఉన్నది. వారిలో వారికికూడా నమ్మకంవుండేది. 25 సంవత్సరాల్లో తగ్గిస్తే చాలా సంతోషిస్తాము అన్నారు. వారికే సందేహంగా ఉన్నప్పుడు ఈ పద్ధతిలోనే అయితే ఒక శతాబ్దమయినాకూడా కావచ్చునని నాకు అనుమానంగా ఉన్నది. Socialistic Pat tern of Society సాధించదలచుకుంటే గౌరవ సభ్యులు ఇస్తున్న సూచనలు ఎందుకు అమలుచేయరో నాకు అర్థం కాకుండా ఉన్నది. బడ్జెటులో లెక్కలు తీసికొనిచూస్తే అభివృద్ధికరమైన బడ్జెటుకాదని చెప్పడానికి అవకాశంవున్నది. ఒక్క ప్రతిపాదనమాత్రం కొంచెం hopeful గా వున్నది. సంవత్సరం ఒక్కటికి రూ 1,800 లు ఆదాయంవచ్చే తల్లిదండ్రుల పిల్లల విషయంలో ఉచితంగా చదువు చెబుతామనే తప్ప బడ్జెటు ఆశాజనకంగా ఉన్నదని చెప్పడానికి అవకాశంలేదు. మొదటి పంచవర్ష ప్రణాళికలో విద్యుచ్ఛక్తికి, irrigation కు ఎక్కువ ప్రాముఖ్యం ఇచ్చాము అన్నారు. రెండవ పంచవర్షప్రణాళికలో దానికే ఇస్తున్నారు. ఈ development అంతా onesided గా ఉంటోంది, ఎన్నోవిధాల అభివృద్ధి కావలసియున్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలోకూడా విద్యుచ్ఛక్తి మీద irrigation మీద ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వడం మనకు శ్రేయోదాయకం కాదు. మనరాష్ట్రం ప్రస్తుతం food grains లో Surplus రాష్ట్రం అని అనుకొంటున్నాము. ఇండియా మొత్తంమీద Surplus state. కాని వీటి ధరలు పడిపోవచ్చును. ఆర్థికంగా అప్పుడు state postion ఏమవుతుంది? అందుచేత industries ను communications ను proportionate గా

అభివృద్ధిచేస్తే ఒక దానిలో దెబ్బతిన్నా మరొకదానిలో ఆర్థికంగా సర్దుకొడానికి వీలు వుంటుంది. విద్యుచ్ఛక్తిమీద ఖర్చుచేస్తున్నారు. మొదటి పంచవర్ష ప్రణాళికలో 15 కోట్ల రూపాయలు వరకు ఖర్చుచేశారు. ఫలితం ఏమైనది? Hydro-electric project వల్ల ఉత్పత్తి అయ్యే Current coal మీదగాని oil engine మీదకాని వచ్చే current కన్న చవకగా ఉండాలి. ఎక్కడ చవగ్గా ఉన్నది? మాచ్‌ఖండ్ రానపుడు యూనిటు 0-1-3 చొ॥ ఇచ్చేవారు. మాచ్‌ఖండ్ వచ్చినతర్వాత ఏ 0-0-6 అవుతుందని అనుకున్నాము. ఇపుడు 0-2-3 అయింది. దీనికి ఎందుకు రేటు తగ్గించకూడదు అంటే మంత్రిగారు దీనికి వడ్డీ డబ్బులే గిట్టడంలేదు అంటున్నారు. వడ్డీడబ్బులు గిట్టకపోతే ప్రాజెక్టులు ఎందుకు? What about depreciation? ఆరుగుపల వస్తుం టుంది. అప్పులుచేసి వడ్డీ జమకడుతుంటారా? మొత్తంమీద ఇదే లైనుమీద నడిస్తే total failure అవడానికి Gravitational force వల్ల crurent ఎందుకు చవగ్గా ఇవ్వలేక పోతున్నారు? oil, current కన్న రెండింతలు ఎందుకు అవుతోంది? వీనిని ప్రభుత్వంవారు గుర్తించినారా-గుర్తిస్తే ఏమి action తీసుకొన్నారు? ఇందులో చాలా దుబారాఖర్చు అవుతోందని తెలు స్తోంది. దీనిని తగ్గించడానికి ఏమిచేస్తున్నారు? ఏవో ప్రాజెక్టులు కడుతున్నాం అంటే అంకెలుచూచి సంతోషించాలి కాని నిజమైన అభివృద్ధికాదు. Staff లో కూడా దుబారాఖర్చు ఉన్నది. ఒక పిటిషన్ పెట్టుకుంటే P W. D. minor irrigation estates irrigation department T.R.S. అంటూ రకరకాలుగా ఉన్నాయి. కలెక్టరుగారికి కాగితం పెట్టినామంటే అది ఎవరి దగ్గరకు వెళుతుందో చెప్పలేము. అనేకమంది గుమస్తాలుంటారు. కాగితం ఎక్కడ ఉన్నదో తెలియదు. డిప్యూటీ ముఖ్యమంత్రిగారిని నేను అడిగేది ఏమంటే "ఇంత estimate అయితే ఈ department" లక్ష రూపాయలు estimate అయితే ఈ డిపార్టుమెంటు, అని నిర్దిష్టంగా ఫలానా డిపార్టు మెంటులు కాగితాలు చూడాలని అంటే ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ఇప్పుడు staff హెచ్చు అవుతోంది పని తగ్గిపోతోంది. ఏమి అనలేము అని మంత్రిగారు అంటున్నారు, దుబారా ఖర్చులు తగ్గిస్తేనేకాని మనం ముందుకు పోలేము. మొదటి పంచవర్ష ప్రణాళిక అయిపోయింది. రెండవ పంచవర్ష ప్రణాళిక వస్తోంది. ఆంధ్రరాష్ట్రం అంతా N. E. S. cover up చేస్తాము అన్నారు. 65 కోట్ల రూపాయిలు ఖర్చు అయిన తర్వాత ఎంత అభివృద్ధి అయినది మీకు తెలుసు. రోడ్లు రోడ్లుమాదిరిగానే ఉన్నాయి. Industries ఎట్లాఉన్నాయో అందరికి తెలుసు. 65 కోట్లు ఖర్చుచేస్తే ఇంతఅభివృద్ధి అయితే 116 కోట్లు ఖర్చుచేస్తే ఆంధ్రరాష్ట్రం అంతా coverup అవుతుందన డములో అర్థంకనిపించడములేదు. 65 కోట్లు ఖర్చుచేసి లక్ష 80 వేల ఎక రాలు irrigation లోనికి తెచ్చారు. 5 లక్షల ఎకరాలు రెండవ పంచవర్ష ప్రణాళికలో తీసుకువస్తాము అన్నారు. ఎట్లా తెస్తారు? లెక్కలుబట్టిచూస్తే నమ్మడానికిలేదు.

మొదటి ప్రణాళికలో మనం రోడ్ల క్రింద industry ఏమీ చేయలేదని చెప్ప వచ్చును. మనకు మొదటి ప్రణాళిక రాకముందు 14,894 మైళ్ళ రోడ్లు ఉన్నాయి. మొదటి ప్రణాళిక అంతమయ్యే సరికి 15430 మైళ్ళు రావడానికి అవకాశం ఉన్నది. అంటే మనం మొత్తం 636 మైళ్ళు వేసుకోగలిగాము. ఇందులో National highways రోడ్లు కొన్ని ఉన్నాయి. State Control క్రింద కొన్ని ఉన్నాయి జిల్లాబోర్డుల క్రింద కొన్ని ఉన్నాయి. జిల్లాబోర్డుల అధీనంలో ఉన్న రోడ్లు మొత్తం 7,822 మైళ్ళు. ఆ రోడ్లు అన్నీ ఎలా ఉన్నాయో యావన్మంగతి మన సభ్యులందరికి తెలుసును. మరమ్మతులులేకుండ అధ్వాన్నంగా ఉన్నాయి. మామూలుగా తిరిగే కార్లు, లారీలుకూడా అప్పుడప్పుడు బోల్తాపడి ప్రమాదములుకూడా సంభవిస్తున్నాయి. ఆ విషయం ప్రభుత్వానికికూడా తెలుసును. ఈ రోడ్ల విషయంలో మొదటి పంచవర్ష ప్రణాళికలో కూడా చర్య తీసుకోలేదు. రెండవ ప్రణాళికలోకూడా అదే పద్ధతి అవలంబించినట్లయితే రోడ్లు అభివృద్ధి చెందడానికి అవకాశాలు ఏమీలేవు.

ద్వితీయం పైజు పరిశ్రమలక్రింద మన రాష్ట్రంలో కొన్ని పంచదార మిల్లులు పెట్టుతున్నారు. మన రాష్ట్రం 6 లక్షల టన్నులు ఆహరధాన్యాలు ఉత్పత్తి చేస్తున్నదని మన ఆహారమంత్రిగారు చెప్పారు. ఇండియా మొత్తం మీద 8 లక్షల టన్నులు ఆహారపదార్థాలు లోటుఉన్నది. మన రాష్ట్రం ఇంత ఉత్పత్తి చేస్తున్నా కేంద్రప్రభుత్వంవారు మన రాష్ట్రంలో సాగుకు కావలసిన అమోనియం సల్ఫేటు తయారుచేసే ఫెర్టిలైజరు మిల్లు అవసరము. మనకు కేంద్ర ప్రభుత్వమువారు ఇస్తామన్నారు. ఇవ్వకపోయినట్లయితే మన ప్రభుత్వమువారు కేంద్రప్రభుత్వం దగ్గరకు వెళ్ళి మేము ఇంత అధికముగా ఆహార ధాన్యాలు ఉత్పత్తి చేస్తున్నాముగదా, ఇంకా ఎక్కువ సప్లయిచేయడానికి ఇటువంటి ఎరువుల మిల్లునున్నా ఆంధ్రరాష్ట్రంలో ఎందుకు స్థాపించరు అని అడిగి, స్థాపించేటుగా చేయాలి. అంటే ఇప్పుడు మద్రాసులో పెట్టడం జరిగితే అది ఇష్టములేనట్లుకాదు. మన సరిహద్దులలో ఉంటే మనకు ఖర్చుతక్కువ అవుతుంది. రైతులకు తక్కువధరలో దొరుకుతుంది; అందువల్ల మన రాష్ట్ర సరిహద్దులో ఏర్పాటుచేస్తే బాగుంటుందని అంటున్నాము. ఇందుకు మన ప్రభుత్వంవారు తగిన చర్య తీసుకోవాలి.

మొదటి పంచవర్ష ప్రణాళిక అయిపోతున్నప్పటికి పల్లెటూర్లు చదువు విషయంలోగాని, రోడ్ల విషయంలోగాని ఏమి అభివృద్ధికాలేదు. మన ఆర్థిక మంత్రిగారు తమ బడ్జెటు ఉపన్యాసములో పల్లెటూరివారు కాలేజీలు, టెక్నికలు పాఠశాలలు కావాలని మాత్రమే కోరుతున్నారని మంత్రిగారు చెప్పారు. నేను వారితో ఆ విషయంలో ఏకీభవించలేక పోతున్నాను. ఎటుచూచినా మనం అధోగతిలో ఉన్నాము. కాలేజీలు కావాలంటుకూడా ఈ కాలేజీ విద్యకు ఎక్కువ ఖర్చుపెట్టవలసింది పోనిచ్చి 15 లక్షలు తగ్గించారు. 15 లక్షలు కూడా ప్రైమరిలో చాలా అధ్వాన్నముగా ఉనది. కాబట్టి దానిక్రింద ఖర్చు పెట్టితే బాగుంటుంది.

పల్లెటూళ్ళలో రోడ్లుకూడా మరీ అధ్వాన్నంగా ఉన్నాయి, హరిజనులకు ఇంకా ఇతర కులములవారికికూడా త్రాగడానికికూడా సరియైన నీటి సౌకర్యాలులేవు ఇప్పుడు Welfare Wells అన్నికూడా తీసివేస్తున్నారు. అట్లు తీసివేయకుండా ఆ స్కీమును అమలు జరుపుతూ చిన్నచిన్న గ్రామాల్లో త్రాగడానికి నీటికొరకు నూతులు ప్రభుత్వంవారు త్రవ్విస్తే బాగుంటుంది. ఆ నూతులను త్రవ్వేపని కంట్రాక్టర్లకు ఇస్తే ప్రయోజనంలేదు. అందువల్ల అట్లా వారికి యివ్వకుండా ప్రభుత్వమువారే ప్రజలకేయిచ్చి త్రవ్విస్తారని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI A. SATYANARAYANA MURTHY :- అధ్యక్షా మహాశయా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జటును నేను బలపరుస్తూ వారు మరచిపోయిన కొన్ని విషయాలను దృష్టికి తెస్తూ వాటిని బడ్జటులో చేర్చమని కోరుతున్నాను. గోదావరి డెల్టా ప్రాంతాలు వరదలవల్ల ఇసుక మేటలు వేసి రెండవ పంటకు నీటి సప్లయి లేక పంటలు దెబ్బతినుటవల్ల అపార నష్టము సంభవిస్తున్నదని చాలమంది గౌరవ సభ్యులు తమ ఉపన్యాసముల ద్వారా మంత్రిగారికి తెలియజేశారు. దీనినిగురించి మంత్రిగారు ఈ బడ్జటు ఉపన్యాసంలోకి సరిగా చెప్పలేదు. కాబట్టి ఇకనైనా దానియందు తగిన చర్య తీసుకొని దాని పని ప్రారంభించే అవకాశం కల్పించవలెనని కోరుతున్నాను. పిప్పార వద్దర గోదావరిమీద ఒక డాము కట్టి నీరు నిలువచేయించి అవసరమైనప్పుడు సప్లయి చేయించమని చెప్పి లోగడ మన మంత్రిగారు కేంద్ర ప్రభుత్వమును కోరినట్లు, అది approve అయి వచ్చినట్లయితే తప్పకుండా పని జరిపిస్తామని చెప్పి వారు వాగ్దానం కూడా చేసియున్నారు. కాని ఆ ప్రయత్నం ఎంతవరకు జరిగిందో రైతులకు తెలియక చాలా ఆందోళన పడుతున్నారు.

రైతులు చాలా ఇక్కట్లపాలవుతున్నారు. గనుక ఆనకట్ట వర్తన్లు ఆరు అడుగులు పెంచి ఇంకా ఎక్కువ నీరు నిలువచేయడానికి అవకాశం వుందని ప్రయత్నం చేస్తున్నామని మంత్రిగారు వెల్లడిచేసినట్లు ఈ మధ్య వార్తా పత్రికలలో పడింది. దాని క్రింద ఏమి allotment చేశారో ఈ బడ్జటులో ఎక్కడా కన్పించడము లేదు. కృష్ణ ఆనకట్టవలెనే గోదావరి ఆనకట్ట కూడా కట్టి చాలా కాలము అయింది కాబట్టి దానికి కూడా ఎప్పటికైనా ప్రమాదం సంభవించవచ్చునని, అందువల్ల దానికి కూడా రోడ్డు, రెగ్యులేటరు బ్రిడ్జి కట్టితే చాలా కట్టుదిట్టంగా ఉంటుందని నిపుణులైన ఇంజనీయర్లు సూచించారు. ఈ బడ్జటులో ఇటువంటి ముఖ్యమైన పనులకు డబ్బు కేటాయించకుండా తాత్కాలికంగా టెలిఫోన్ రేడియో మీటర్లు పెట్టేందుకు డబ్బు కేటాయించినట్లుగా కనబడుతున్నది. అందువల్ల ఎప్పుడో ప్రమాదం సంభవించేదాకా ఆగకుండా వెంటనే ఈ విషయాన్ని బడ్జటులో చేర్చి దానికి తగిన ఏర్పాటులు చేయిస్తే ప్రమాదం సంభవించకుండా ఉండడానికి వీలుంటుంది.

SRI A SATYANARAYANA MURTHY]

ప్రభుత్వమువారు ఏనాడో మార్టేరులో agricultural farm ఒకదానిని నెలకొల్పి research చేయించడానికి ఏర్పాటు చేసివున్నారు. దానిక్రింద 40 ఎకరాలు భూమి తీసికొని అందులో ఒక్క వరి మాత్రమే research చేస్తున్నారు. అట్లా కాకుండా చెఱుకు, పసుపు, అరటి మొదలగు వాణిజ్య పంటలను కూడా ఇంకా 50 ఎకరాలు అయినా అదనంగా తీసుకొని ఈ సిబ్బందితోటి research చేయించమని మంత్రిగారిని కోరుతున్నాను.

భారీ పరిశ్రమలు ఏర్పాటుచేయు తలంపుతో చెఱకు విస్తారంగా పండేచోట్ల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి రైతుల వద్దనుంచి 3 లక్షల రూపాయలు వసూలు చేయమన్నారు. ఇప్పుడు ఆ 3 లక్షలు చాలవని 30 లక్షలు వసూలు చేస్తేనే గాని ఫ్యాక్టరీలు ఇవ్వమని చెప్పడం జరిగింది. అందుకు రైతులందరు చాలా నిరుత్సాహన్ని పొంది యిది మనకు జరిగే పని కాదని అపనమ్మకంతో వున్నారు అందుచేత యీ 3 లక్షలు బర్తీ చేసుకొన్న వాళ్ళకు ఆ ఫ్యాక్టరీలు కట్టుకునే సావకాశము కల్పించి, తరువాత, మిగతా షేర్ కాపిటల్ వసూలు చేసుకునే అవకాశం కల్పించినట్లయితే వెంటనే రైతులలో ఉత్సాహం కలిగి యిటువంటి షేర్లు యిచ్చేందుకు ఎక్కువమంది ముందుకు వస్తారని నేను మనవి చేస్తున్నాను.

మార్టేరు వద్ద కోడేరు, నల్లజర్ల రోడ్లు కలిసిన చోట సర్పాపురం canal మీద వున్నటువంటి Bridge ఎప్పుడో traffic లేని రోజుల్లో నిర్మింపబడినదై యుండుటవలన ఒక్క బండి మాత్రమే వెళ్లుటకు ఆస్కారమున్నది. Highways department వారు దానిని వెడల్పు చేయవలసిన అవసరం వున్నదని సూచించివున్నారు. దాన్ని గురించిన Proposals ప్రభుత్వానికి యీ పాటికి చేరేవుంటాయి అది budget లో చేర్చలేదు. అది వెడల్పు చేయించనిచో చాలామంది ప్రజలు అనేక ప్రమాదాలకు గురిఅవుతున్నారు. ప్రయాణికుల యిబ్బందులను తొలగించి, దానికి కూడా కొంత allotment చూపించవలసినదిగా నేను కోరుతున్నాను. అటువంటివి చేస్తామని ప్రభుత్వంవారు చిరకాలంనుంచి చెప్పడమే తప్ప అది యే విధంగానూ improve చెయ్యలేదు. Stamp duty ల వల్ల చెరువుల వల్ల వచ్చే income కూడా తగ్గిపోయి యిప్పుడు యే విధమైన పనులు చేయడానికి అస్కారంలేకుండా పోతొంది. ఐనప్పటికి కొంత రాబడి వచ్చే పంచాయితీలకు water works లో water work and drainage నిమిత్తం కేటాయించిన డబ్బులోనుండి సగం గ్రాంటుగా యిచ్చి కొన్ని పంచాయితీలకు encourage చేసినట్లయితే చాలా అంటువ్యాధులు తొలగడానికి కారణం అవుతుంది. కాబట్టి సగం గ్రాంటుగా యిచ్చి పనిచేయించమని కేవలం అప్పుగానైనా యిచ్చి ప్రజలలో ఉత్సాహాన్ని పుట్టించమని చెప్పి ముఖ్యమంత్రిగారిని ప్రార్థిస్తున్నాను. అంతేకాకుండా పరదేశీయులు

యాచనకోసమని పట్టణాలు నుండి వచ్చి మార్కెట్టులలోనూ, రహదారుల దగ్గరనూ మకాం వేసుకొని వుండడం వల్ల అంటు వ్యాధులు వ్యాపించడానికి ఆస్కారం కల్గుతోంది. అందుచేత అటువంటి ముసాఫరులకు ధర్మశాలలు కట్టించి అది Sanitary department అదుపులో పెట్టి యీ అంటు వ్యాధులు వ్యాపించకుండా ఏర్పాటు చేయమని నేను కోరుతున్నాను. రచయితలు, కవులు మొదలైనవారు ఒక ఎకడామీని బట్టి మనకు చాలా ప్రోత్సాహన్ని చూపిస్తారని ఎదురు చూస్తున్నాము. కాని గోపాలరెడ్డిగారి బడ్జెట్ ఉపన్యాసములో అటువంటదేమిలేదు.

అందువల్ల అక్కడక్కడ ప్రజల్లో నిరుత్సాహమైన మాటలు వినబడు తున్నాయి. యిప్పుడైనా అటువంటి అవకాశాలు కల్పించి యిది పూర్ణ కళలు అందుకున్నదనే భావం ప్రజలలో కలిగేలాగా చేయమని చెప్పి నేను కోరుతున్నాను. మన సోదర సభ్యులందరూ విశాలాంధ్ర వచ్చిందని, నాయకులు చాలా శ్రమపడి తెచ్చారని చాలా సంతోషిస్తున్నారు. నేను కూడా వాళ్ళందరితో ఏకీభవిస్తూ ఎలాగైనా సరే పర్లాకిమిడి బళ్ళారి ప్రాంతాలుకూడా ఆంధ్రలో కలిసేవరకు విశ్రమించరాదని కోరుతూ విరమిస్తున్నాను.

SRI P. GOPALAKRISHNA REDDI :—అధ్యక్షా ! ముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన budget తో నేను ఏకీభవిస్తూ మీ ద్వారా ప్రభుత్వానికి కొన్ని సూచనలు అందజేయదలచుకొన్నాను. కొన్ని కోట్ల రూపాయల విలువగల మైకా గూడూరునుంచి విదేశాలకు పంపబడుతోంది. వారు కేవలం విదేశాలవారి దయా దాక్షిణ్యాలతో నిర్ణయింపబడే ధరపై ఆధారపడవలసి యుంటున్నది. ఇప్పుడు ప్రభుత్వంవారు Electricity కి చాలా డబ్బు ఖర్చుపెట్టి యున్నారు; కొన్ని కోట్లు ఖర్చు పెట్టబోతున్నారు. ప్రతి వస్తువువలె, ఎలక్ట్రిసిటీకి కూడా మైకా ఉపయోగపడుచున్నది. ఈ మైకా ఏ వస్తువుకైతే ఉపయోగపడుతున్నదో ఆ వస్తువును మనం మన దేశములో తయారు చేసుకోడానికి industries start చేయాలి. అట్లు చేసినట్లయితే రాష్ట్ర ప్రభుత్వానికి లాభదాయకంగా వుంటుంది. మైకా యితర దేశాలకు పంపి అమ్ముట వలన చాలా నష్టం వస్తున్నది. ఇతర దేశాలవారు చెప్పిన ధరలకే మనం పంపించిన మైకా అమ్మవలసిన పరిస్థితులు యేర్పడుతున్నాయి. మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి గూడూరులో ఒక కర్మాగారాన్ని స్థాపించినట్లయితే మన రాష్ట్రం ఆర్థికంగా చాలా అభివృద్ధి పొందటానికి అవకాశాలు యేర్పడుతాయి. చాలా మంది labourers కి, నౌకర్లకు, ఇతర బీద ప్రజానీకమునకు వృత్తి అవకాశాలు కల్పించిన వారము అవుతాము ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసికొని త్వరలోనే యీ కర్మాగారాన్ని నిర్మించడానికి ప్రోత్సహించాలని

నేను వారికి మనవి చేసుకొంటున్నాను. ఈ బడ్జట్‌లో irrigation నే, electricity కి చాలా వచ్చులున్నాయి. మైనర్ యిర్రిగేషన్‌కి మట్టుకు చాలా తక్కువ కేటాయించబడింది. ఈ విషయాన్ని కూడా ముఖ్యమంత్రి గారు దృష్టిలోకి తీసుకోవలసి వుందని నేను మనవి చేస్తున్నాను. గూడూరు తాలూకాలో సూళ్ళూరుపేట అనే ఒక చెరువు వున్నది. ఇప్పటికి 4 బడ్జట్ సమావేశాలలో దాని మరమ్మత్తుల గురించి నేను మనవి చేశాను. కాని యింతవరకు దానికి మరమ్మత్తు చేయడం జరుగలేదు. దానిక్రింద 2,500 ఎకరాల భూమి వుంది. దాదాపు రెండు సంవత్సరాలనుండి పంటలు లేవు. రైతులు వలస పోయినారు. త్వరలో శ్రద్ధ తీసుకొని supply channel వగైరా sanction చేసినట్లయితే రెండు కారులుకూడా 2,008 ఎకరాలు పంటలు పండడానికి అవకాశాలున్నాయి అని చెప్పి నేను డిప్యూటీ ముఖ్య మంత్రిగారికి మనవి చేసుకుంటున్నాను. సూళ్ళూరుపేట తాలూకా చాలా వెనుకబడి వున్నది. ఈ బడ్జట్‌లో ఆ తాలూకాకు సంబంధించిన విషయాలు ఏమీ లేవని నేను సవినయంగా మనవి చేసుకుంటున్నాను. అటువంటి తాలూకాలను వృద్ధి చేయుడానికి ప్రభుత్వం కృషి చేస్తే తప్ప అవి యే విధంగానూ వృద్ధిలోకి రావడానికి అవకాశాలు లేవు. కేవలం చిన్న చిన్న రైతులు చెరువులమీద ఆధారపడి వుంటున్నారు. ఇదివరకు జమీందారీ గ్రామాలుగా వున్నటువంటి గ్రామాదులకు మరమ్మతులు లేక చిన్న రైతులు చాలా యిబ్బంది పడేవారు. యిప్పుడైనా ప్రభుత్వంవారు తగు శ్రద్ధ తీసుకొని ఆ చెరువుల మరమ్మతులు వగైరాలు సక్రమంగా చేయించి ఉన్నత స్థితికి తీసుకొనిరావలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇంతేగాక మా ప్రాంతం రోడ్ల విషయంలో చాలా వెనుకబడి వుంది. ఇదివరలో యీ రోడ్ల విషయం కూడా నేను మంత్రిగారికి మనవి చేసుకున్నాను. వాటి విషయంలో కూడా శ్రద్ధ తీసుకొని త్వరలోనే వాటి నిర్మాణానికి తోడ్పడాలని మనవి చేస్తున్నాను. నెల్లూరు జిల్లాలో green glass form అనే రాయి ఉత్పత్తి అవుతుంది. iron కూడా ఉత్పత్తి అవుతుంది. యివన్నీ కూడా export చేస్తున్నారు. ఆక్కడ కూడా ఒక కర్మాగారాన్ని నిర్మించినట్లయితే మన రాష్ట్రంలో చాలా మందికి పని చేయుడానికి సావకాశాలు కల్పించిన వాళ్ళం అవుతాము. యీ విషయమై ముఖ్య మంత్రిగారు శ్రద్ధ తీసుకోవాలి డబ్బు లేదు డబ్బు లేదు అంటారు, డబ్బు లేదనే విషయం మనకందరికి తెలుసు. అందరూ కూడా శ్రమపడి యే విధంగానో యీ బడ్జట్‌ను పూర్తి చేశాము, డబ్బు ఎట్లా రాబట్టుకోవాలో మనం జాగ్రత్తగా ఆలోచించవలసి వుంది. ఇప్పుడు మైకా మీద Royality విధిస్తున్నారు. దానిని 3 రెట్లు 4 రెట్లు చేయండి. కొన్ని యితర Mines కూడా వున్నాయి. వాటిని lease కి యిస్తున్నారు. వాటిని sale చెయండి, లేకపోతే auction పెట్టండి. అటువంటివన్నీ ప్రభుత్వంవారు handover చేసికొని నేషనల్ చేయుటమో, lease కి యివ్వటమో చేసినటయితే

ప్రభుత్వానికి చాలా డబ్బు వస్తుంది, ఈ మైకా industries పెట్టడమనేది చాలా యోగ్యమైన విషయం. కొన్ని లక్షల మంది ప్రజలు దీంట్లో బ్రతుక వచ్చును. వాళ్లందరినీ కూడా safe guard చేసినవాళ్లమవుతాము. మీరు గూడూరులో త్వరలోనే ఒక కర్మాగారం పెట్టడానికి ప్రయత్నం చేయాలని మనవి చేస్తూ నేను విరమించుచున్నాను.

SRI M. MATCHA RAJU :— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన budget కొంచెం అసంతృప్తిగా వుంది. మా విశాఖపట్నం జిల్లా గూడెం ageney area లో మేము అంతా కూడా కొండల మీద నివాసయోగ్యంగా వుంటున్నాము. ఈ ప్రదేశం చాలా వెనుకబడియున్నది. ఇక్కడ విద్య నేర్చుకొనుటకు తగిన అవకాశములు లేకపోవుటవలన ఇక్కడి ప్రజలు మూర్ఖులైయున్నారు. చదువులేని కారణంచేత సీతారామరాజుగారి పితూరీల లాంటివి జరుగుతున్నాయి. అది ప్రభుత్వంవారు గమనించి విద్యా సౌకర్యములు కల్పించి రోడ్లు కూడా వేయించవలసినదిగా కోరుచున్నాను. ఈ చుట్టుప్రక్కల వుండే 5, 6 వందల గ్రామాలలోని ప్రజలు చాల బాధలు పడుతున్నారు. చింతపల్లి పోవాలంటే సుమారు 40, 50 మైళ్ళు నడిచి పోవలసియున్నది. యింతదూరం కూడా కొండల దారినే పోవాలి కాని చిన్న రోడ్డయినా లేదు. కొద్దిగా రోడ్డున్నప్పటికీ ఆ రోడ్డుకు 5, 6 సంవత్సరముల నుంచి యే విధమయిన repairs లేవు. అందుచేత వెంటనే రోడ్డు వేయించ వలెనని కోరుచున్నాను విద్యా విషయంలో కూడా మీరు తగు శ్రద్ధవహించి సుమారు 80, 90 గ్రామాలకు ఒక స్కూలు పెట్టించవలసినదిగా కోరు చున్నాను. ఇక్కడ ప్రస్తుతం వున్నటువంటి School teacher కి 5, 6 సంవత్సరములనుంచి increments లేవు. వాళ్లకు తగినటువంటి గృహ వసతులు లేవు. యిక్కడ ఏ department అయినా proposal కు పెట్టి నప్పుడు వాళ్లకు మొదట house condition చేసే draft proposal చేయవలసినదిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మా ప్రాంతంలో హుకుం పేట అని ఒక గ్రామం వున్నది. మొన్ననే అక్కడ N. A. C. block స్థాపించినారు. కాని ప్రస్తుతం వారికి యిళ్లు లేవు. కాబట్టి అక్కడ forest department ని వేయించాలని కోరుతున్నాను. ఇంతకుముందు జయపూరు సంస్థానంలో 36 ముఠాలు వుండేవి. అప్పుడే విధమైన నీటి సదుపాయములు లేవు. కాల్వలు లేవు. కాని ప్రభుత్వంవారు ఈ మధ్యనే ముఠాసాని కొక Revenue Inspector ని వేసి అక్కడుండేటటువంటి జనులందరికీ మామూలు పద్ధతిగానే పన్నులు వసూలు చేస్తామని చెప్పి ఒక యేడు వుంటే రెండేళ్ళు, రెండేళ్ళు వుంటే 4 యేళ్ళు, 4 యేళ్ళు వుంటే 4 × 2 = 8 రూపా యలు చొప్పున వసూలు చేస్తున్నారు. అటువంటి అన్యాయాలు జరుగు తున్నాయి. అది నేను ప్రభుత్వపు దృష్టికి తీసుకొని వస్తున్నాను.

జిల్లా కలెక్టరు వచ్చినప్పుడు వారికి ఈ విషయం తెలియజేశాము. కొన్ని ముఠాలకు 2 రూపాయలు, కొన్ని ముఠాలకు ఒక రూపాయి చొప్పున వసూలు చేస్తున్నామని రైతులందరికి సమాధానముచెప్పి పంపించి వేశారు. ఏజన్సీ ప్రాంతాలలో విద్యా సౌకర్యాలు రోడ్ల సౌకర్యాలు కల్పించవలసిందని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అడవులలో నివసించే ప్రజలకు ముఖ్యంగా పోడు సాగు జీవనాధారంగా వున్నది. అక్కడ దిగువ భాగములో కొట్టిన కేసే పై భాగములో కొట్టిన కేసే. Reserve un-reserve కూడా లేదు. వెంటనే Rangers ను వేసి Reserve un-reserve చేసి దిగువ భాగము రెండు వాటాలు Government తీసుకొని పై భాగమైనా రైతునకు యిచ్చి వారికి సౌకర్యము కల్పించే ఏర్పాటు చేయవలసివున్నది. ప్రస్తుతము అక్కడివారు చర్యలతో వుండేటటువంటి మనుష్యులు అడుగుటచేత వాళ్లు ఒక్కొక్క యింటికి 3, 4 బండ్ల కలప free గా తెచ్చుకొనే ఏర్పాటు చెయవలసిందనికూడా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రస్తుతం విశాలాంధ్ర వస్తున్నది వచ్చింది. ఇక సంతోషపడవలసిందే, మనమందరికూడా చాలా ఆనందదాయకంగా వున్నాము. విశాలాంధ్ర వచ్చినప్పటికి కూడా అక్కడ వెనుకబడిన ప్రదేశాలు వున్నాయి. మా ప్రదేశాలుకూడా వున్నాయి. ఈ ప్రదేశాలు, ఆ ప్రదేశాలు అనే దృష్టితోకాకుండా మా ఏజన్సీ ప్రజలయందు ప్రత్యేకమైన దృష్టిని అధికారులు వుంచి మమ్ములను కాపాడి సర్వవిధాల తోడ్పడుతారని ఆశిస్తూ నేను యింతటితో విరమిస్తున్నాను.

SRI S. KASI REDDI :—అధ్యక్షా! మన ముఖ్యమంత్రిగారైన డా॥ గోపాలరెడ్డిగారు చేసిన budjet ఉపన్యాసము వింటానికి మాత్రము కమ్మగానే ఉన్నది. కాని లోతుకువెళ్ళి ప్రజలు ఆశించినరీతిగా చూస్తే అంతా ఆశాభంగంగా కన్పిస్తున్నది. ప్రభుత్వ పక్షములో కొంతమందికి ఆశాపూర్వకంగా లేకపోయినా నిరాశాపూర్వకంగా లేదని కాళేశ్వరరావు లాంటివారు మొదట కేవలం ప్రతిపక్షము విమర్శిస్తుందని చెప్పి ఆఖరికి ప్రజల కోర్కెలరీత్యాచూస్తే ఆశాపూర్వకంగాలేదనికూడా చెప్పారు. మొదటి పంచవర్ష ప్రణాళిక కాలము పూర్తి అయింది. రెండో పంచవర్ష ప్రణాళిక మొదలుపెట్టె time లో, ఈ time లో దేశంలో ప్రజలు అంతా కూడా పరిశ్రమలు అభివృద్ధి కావడానికి భూసంస్కరణలు అభివృద్ధిచేయ డానికి నీటి వనరులు అభివృద్ధి కావడానికి ప్రభుత్వ పథకాలు బైటికివస్తాయని ఆశించారు. కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లుగా రెండో పంచవర్ష ప్రణాళికలో పరిశ్రమలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వబడిందని చెప్పడం జరిగింది. ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించినంతవరకు మన రాష్ట్రములో అంతా చెప్పుకోతగ్గ పరిశ్రమలులేవని మనకు తెలుసు. మన రాష్ట్రంలో పొగాకు, ప్రత్తి, ముడి ఇనుము, మైకా ఇవన్నీకూడా ఎక్కువగా ఉత్పత్తి అవుతున్నాయి. యిందులో చాలా భాగము దాదాపు

అంతాకూడా ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అవుతున్నాయనికూడా మనకు తెలుసు. అలాంటప్పుడు సిగరెట్ ఫ్యాక్టరీలుగాని, ప్రత్తి మిల్లులు లాంటివిగాని అనేకము మన రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి అవకాశంవున్న ఈ budget లో అలాంటి సూచనలుకూడా లేవు. అలాగే మన దేశంలో వ్యవసాయంమీద 100 కి 80 మంది ఆధారపడివున్నారు. వ్యవసాయ సంస్కరణలకోసం అనేక పర్యాయములు కాంగ్రెసు వాగ్దానము చేయడము ఆఖరికి కేంద్ర ప్రభుత్వంకూడా కొన్ని సూచనలు చేయడంకూడా జరిగింది. కేంద్ర ప్రణాళిక committee గరిష్ట ప్రమాణాన్ని ఏర్పాటు చేయాలని, కౌలుదార్ల విషయంలో తొలగించకుండావుండే సూచన చేయాలని, రాష్ట్ర ప్రభుత్వము జాగుచేస్తున్నపని వెంటనే ప్రణాళికలు అమలు జరుపాలని సూచించినవికూడా మన budget ఉపన్యాసంలో అటువంటిసూచన లేదు. భూసంస్కరణాల ఉప సంఘంవారు చేసినటువంటి సిఫార్సులు ప్రభుత్వం పరిశీలిస్తుందని చెప్పడం జరిగింది. ఈ పరిశీలించడం అనేదానికి ఎప్పుడు అంతమో ఎంతకాలంలో పూర్తి అవుతుందోకూడా మన అనుభవరీత్యా తెలుసుకోవచ్చు. సామాన్యమైనటువంటి సమస్యలు తీసుకొన్నా ఇప్పుడు బంజరు భూముల విషయంలోకూడా అది ఎవ్వరినీ బాధపెట్టేటటువంటి విషయంకాదు. ఊరికే లక్షలాది ఎకరాలు భూమి వున్నది. దానిని పంచిపెట్టకపోగా యీ ప్రభుత్వమును బలపరచేటటువంటి భూస్వాముల భూములను పంచిపెట్టడానికి ప్రభుత్వము ముందుకు రావటం లేదని యీనాడు budget ఉపన్యాసంలో కన్పిస్తున్నది. ఆపని చేయకపోగా budget లోటువున్నదని పన్నులు వేస్తామని చెబుతూవున్నది. పన్నులు వేయవద్దని మా వుద్దేశ్యముకాదు. పన్నులు వెయ్యనిదే ప్రణాళికలు అమలు జరగడం కష్టము. అందువల్ల పన్నులు వెయ్యవలసినదే. ఎవరి మీద వెయ్యాలి అన్నది ప్రశ్న. ఒడుక్కు, బియ్యానికి ఒకే మంత్రం అన్నట్లు మోయ్యకలిగినవాళ్లకు మొయ్యలేనివాళ్లకు ఒకే పద్ధతిలో వెయ్యడం న్యాయమైన విషయంకాదు. ముఖ్యముగా పేద రైతులు వెనుకబడిన ప్రాంతాల రైతులు భరించలేని స్థితిలో వున్నారు. ఉదాహరణకు నెల్లూరు జిల్లాలోగాని, రాయలసీమ, శ్రీకాకుళంలో, నైజాము జిల్లాలోను మెట్ట ప్రాంతాలలోని ప్రజలు యీనాడు భరించలేని స్థితిలో వున్నారు. కొనుగోలు అభివృద్ధి కానప్పుడు ప్రజలమీద పన్నుల భారాన్ని తీసుకొచ్చి నెత్తినవేయడం న్యాయంకాదు. ఏ ప్రభుత్వంకూడా సమర్థించుకోడానికి సాధ్యమైనటువంటి విషయం కాదు. నిజంగా యింతకాలంనుంచి వెనుకబడిన ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణం ఎంతమేరకు అభివృద్ధి అయిందిఅంటే నా అనుభవములో ఒక్క దమ్మిడీఅంతకూడా కాలేదు. ముఖ్యంగా మా ప్రాంతాలలో కూడా కాలేదు. పైపెచ్చు ఇంకా ఎక్కువ బాధలే అనుభవిస్తున్నారు. ఎందుకంటే నీటి వసతులు లేనప్పుడు కేవలం వర్షంమీద ఆధారపడి

వుండటంవల్ల పైరులు సక్రమంగా వుండవు. పైరులు సక్రమంగా లేకుండా వాళ్ళు బాధపడేటటువంటి పరిస్థితులలో విపరీతమైన పన్నులువేస్తే భారము ఎక్కువఅవుతుందితప్ప తగ్గడంఅనేది వుండదు. ఇటువంటి అధ్వాన్న పరిస్థితి ఏర్పడుతున్నప్పుడు వాళ్ళు ముందుకు తీసుకపోవడానికి ఈ పన్నులు ఏవిధంగాను సహాయపడవు. ఇటువంటి పరిస్థితులలో కొన్ని ప్రణాళికలను ప్రభుత్వము అమలుజరిపి తద్వారా కాస్తా కూస్తో కొంతవరకు బాగుపడ్డప్పుడు వాళ్లమీద పన్నులువేయడం సమర్థనీయం అవుతుందిగాని వాళ్ళ ప్రణాళికలు అమలులోకి రాకుండా పన్నులు వేయడం సమర్థనీయం కాదు. నందికొండ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వము శంకుస్థాపనచెయ్యడం సంతోషింపతగ్గ విషయమే. దానికి 122 కోట్లు ఖర్చు అయినపుడు ఈ సంవత్సరానికి ఒక కోటి 80 లక్షలు అంటే చాలా తక్కువ మొత్తము. బడ్జెట్ చాలామొత్తము 75 కోట్లు ఖర్చుపెట్టాల్సి వచ్చినప్పుడు ఇక్కడ కోటి 80 లక్షలు ఖర్చుపెట్టడం చాలా తక్కువ అలానే నందికొండ ప్రాజెక్టులో కొన్ని వివరాలు కావాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే ప్రజలు నంది కొండ విషయంలో కొంత వివరణకావాలని కోరుతున్నారు. వారికి కొన్ని అనుమానాలు కోర్కెలు వున్నాయి. నందికొండ ప్రాజెక్టు ఎక్కువ ప్రదేశాలకు ఉపయోగపడేటట్లుగా కోశాకమిటీ సూచించినప్రకారంగా ప్రథమ దశలోనే దక్కిన ప్రాంతమంతాకూడాను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ అనుమానాలు తీర్చడానికి వాళ్లయొక్క న్యాయమైన కోర్కెలవిషయంలో ప్రభుత్వ వైఖరిఏమిటో అదికూడా యీ బడ్జెటులో చూపించలేదు. అలాగే రాయలసీమకు సంబంధించినంతవరకు తుంగభద్ర ఎగువకాలువ విషయంలో ఏలాటి సూచనలు లేవు. అదేవిధముగా వంశధార విషయంలోకూడా ప్రజలు ఆశించినట్లుగా ఏమీ కనపడడంలేదు. పోనీ వెనుకబడిన ప్రాంతాలలో చిన్న చిన్న చెరువుల విషయంలోనైనా జాగ్రత్త తీసుకుంటారాఅంటే లేదు. నిన్న లక్ష్మణదాసుగారు యిదేచెప్పారు. వారు ఎంత ప్రశంశిస్తున్నాకూడా అసలు వెనుకబడిన ప్రాంతాలలో కొంతవర కైనా చేస్తుందా అంటే చేయడంలేదని చెప్పారు. ప్రభుత్వం అలాగే చేస్తున్న దని నేనుకూడా భావిస్తున్నాను. ప్రాజెక్టులు, చెరువులు అన్ని కార్య క్రమాలు ఒకేసారి చేయాలనేకాదు నా ఉద్దేశ్యము. కాంగ్రెసు ప్రభుత్వము వచ్చి 8 సంవత్సరములు అయితే సంవత్సరానికి తాలూకాకు 1, 2 చెప్పుకో తగ్గ పనులైనా చేసిందాఅని అడుగుతున్నాను. బొత్తిగా చేయలేదనికాదు, బాగా వెనుకబడిన ప్రాంతాల విషయము అడుగుచున్నాను. ఇప్పుడు మా తాలూకాలో చేయవలసిన పనులున్నాయి. వాటిలో కొద్దిఅయినా చేయకుండా వున్నారు. ఇప్పుడు budget లో అటువంటిది బొత్తిగాలేదు. మేకాలేరు అనేది వున్నది. అది యిప్పటికిని నందికొండక్రింద వచ్చేటటువంటి ప్రాంతంకాదు. అలాగే ముక్కబారయ్య చెరువు వున్నది. ఇదికూడా నందికొండ ప్రాజెక్టు ప్రాంతము క్రింద ఎట్టి పరిస్థితులలోను

రాదు. అలాగే దర్శి తాలూకాలో నాగులచెరువు అనివున్నది. దానికి గుళ్ళకమ్మనుగాని తీసుకురావటానికి వీలున్నది. ఇటువంటివి 7, 8 సంవత్సరములనుంచి మూలపడివున్నాయి. ప్రజలు కోరినట్లుగా కొన్ని కొన్ని అయినా ప్రభుత్వము అలాంటి పథకాలు చూపించటంలేదని చెప్పవలసియుంటుంది. గోపాలరెడ్డిగారి ఉపన్యాసంలో ప్రజలు చిన్న చిన్న రోడ్లు hospitals అడిగే దశనుంచి దాటిపోయి ఏదో పెద్ద పెద్ద కోర్కెలు అడుగుతున్నారని చెప్పారు. అవికాదని నా వుద్దేశ్యము.

THE HON. DR. B GOPALA REDDI :— చిన్న చిన్నవి మాత్రమే కోరడంలేదు. ఇంకా పెద్దవికూడా కోరుతున్నారని అంటే చిన్నవాటితో తృప్తిపడటం లేదు. పెద్దవి కావాలంటున్నారని నా ఉద్దేశ్యము.

SRI S. KASI REDDI :—అందులో ఆ అర్థం రావటం లేదు. మా ప్రాంతంలో ఇప్పుడు L. F. Dispensary వున్నది. లక్ష మందికి పైగా వున్నటువంటి తాలూకాకు అంతటికి అదొక్కటేవున్నది. ఏమైనా పెద్ద జబ్బులు వస్తే 120 మైళ్ళ దూరములోవుండే నెల్లూరుకు వెళ్ళాలి.

THE HON. DR. B. GOPALA REDDI :— ఒంగోలు వున్నది కదా.

SRI S. KASI REDDI :— ఒంగోలు వుంటే దాంట్లో చేర్చడానికి వీలుకాదు. అక్కడే అది over crowded అని వింటూవున్నాము. ఆ L. F. Dispensary కి సుమారు 8 వందల రూపాయలు ఖర్చు పెడతారు. మందులకుగాను package మొదలైనవి అంతా కలుపుకొని. కాని దానిని provincialise చేయాలని ప్రజలు కోరుతున్నారు. వెనుక బడిన యితర ప్రాంతాలలోకూడ అనేకచోట్ల L. F. Dispensaries వున్నాయి. వాటన్నిటినీ provincialise చేయవలసిన అవసరమున్నది. ఈ విషయము ప్రభుత్వము ఏమీ సూచించలేదు. మా ప్రాంతాలలోని Dispensary లో రెండు నెలలనుంచి డాక్టరులేరు. ప్రశ్నల సందర్భములోకూడా ఇది అడగడము అర్జీకూడా యివ్వడం చెప్పడంకూడా జరిగింది. కనీసం ఆ రంగు నీళ్ళయినా పొయ్యడానికి ఒక డాక్టరు వున్నాడా అంటే లేదు. ఈ విషయము గురించి అర్జీ యిస్తే బుట్టదాఖలా చేయలేదనటానికి ఋజువు ఏమిటి? ఈ ఉదాసీనముయొక్క అర్థము ఏమిటి? ఏజబ్బువచ్చినా చచ్చిపోవలసిందేనా? అక్కడ? ఒక పర్యాయము ఒకతనికి దెబ్బలు తగలగా hospital కు వెళ్ళితే డాక్టరుగారు వచ్చి ఏమి దెబ్బలు తగలలేదు అన్నాడు. కాని అతను యింట్లో మంచముమీద నుంచి లేవలేకుండా పడిపోయినాడు, తరువాత దర్శిలో ఒక

డాక్టరుగారు వుంటే ఆతనికే జబ్బు. వారే patient అయినప్పుడు యితరులకు ఏమిచేయగలడు. ఎప్పుడో నిధానంగా 9 గంటలకు వచ్చిపోతాడు. మాట్లాడటానికి విసుగుకొంటాడు. ఈ విధంగా వుంటుంది. కనుక కనీసం ప్రజలయొక్క న్యాయమైన కోర్కెలైన తీర్చవలసివుంటుంది. అలాగనే ఇప్పుడు National Extension and Development schemes వున్నాయి దానికి ప్రజల సహకారము అవసరము. అవసరమైనప్పుడు ఏ ప్రాంతాలలో ఎంతవరకు ప్రజలు సహకరించాలి అనేది ఆలోచించాలి. మెట్ట ప్రాంతాలలో కొన్ని పనులు చేయవలసివచ్చినప్పుడు ప్రజలు సగము భరించాలని అంటే నిజంగా కష్టమే. రెండు నెలల క్రిందట నెల్లూరులో Planning Committee meeting కు వెళ్ళి యీ విషయాలు ఆలోచించాము. ఈ పనులకు 14 లక్షల డబ్బు వున్న ప్రజలు ఎవరు తీసుకొనడం లేదు అని తెలుస్తున్నది. ఎందుకు తీసుకొనడం లేదు అంటే మెట్ట ప్రాంతాలలో ప్రజలు సగం భరించలేమని అంటున్నారు. అందువల్ల అది అసాధ్యమైంది. కనుక కనీసము నాలుగవ వంతైనా ప్రజలు భరించడానికి ముందుకువస్తే ప్రభుత్వము ఈ పనులు తీసుకోవాలి అని అనేకసార్లు Planning Committee లో మేమందరము కలసి ఏకగ్రీవంగా అన్ని పార్టీలవారు తీర్మానం చేశాము. కాని ప్రభుత్వము దీనికి అంగీకరించలేదు. అందుచేత మెట్ట ప్రాంతాలలో ఈ డబ్బు వుపయోగించుకొలేకపోతున్నారు. ఆ డబ్బుఅంతా అక్కడ మిగిలిపోతున్నది. కనుక అలాంటి సాధక బాధకాలుకూడా చూడాలి. అదేవిధంగానే అప్పుల విషయంకూడా వున్నది. కరువు రోజులలో ప్రజలు అప్పులు తీసుకొన్నారు. అవి చెల్లించవలసిందే. కాని కొన్ని అప్పులు సక్రమంగా ఖర్చుపెట్టలేదని summary recovery అన్నారు. Summary recovery అంటే నిజముగా చాల వ్యవసాయంచేసే రైతులకు summary recovery 5, 6 వందలు కట్టాలంటే చాలాకష్టంగా వుంటుంది. కట్టలేకపోతే అదనపు వడ్డీకూడా వుంటుంది (అపరాధపు వడ్డి). యివన్ని కట్టాలంటే చాలాకష్టము. కట్టలేకపోతే భూమి వేలము వేస్తున్నారు వేలమువేస్తే ఆ రైతుకు భూమి పోవడమేకాకుండా దాన్ని ఎవరూ కొనడం లేదు. కాబట్టి ప్రభుత్వానికి వుపయోగంకూడా లేకుండాపోతుంది. ఆఖరుకు చెంబు తపెల్లుకూడా వేలం వేయడం జరిగింది. వ్యవసాయకూలీలు యిళ్లు తాకట్టు పెట్టుకొని యిచ్చారు. సంవత్సరానికి ఆరు రూపాయలు కట్టారు. ఆరు రూపాయలుకూడా నిజముగా కట్టుకోలేక పోతున్నాము. కొంచెము time అడుగుతున్నాము. ఇవ్వాలన్నప్పుడు అక్కడ వుండే గ్రామ ఉద్యోగస్తులు యింట్లోవుండే మగ్గాలు తీసుకపోయి వేలంపెట్టారు. ఉదాహరణకు బొట్టగట్ట అనే గ్రామంలో మునసబు మగ్గాలుతీసుకొని తన యింట్లో పెట్టుకొన్నాడు. అది జప్తి చేసినట్లు అవునోకాదో రశీదు యివ్వడు. వేలము యడువే. ఇంట్లో పెట్టుకొన్నాడు. యిలాంటి సాధక బాధకాలు వున్నాయి

అందువల్ల వెనుకబడిన ప్రాంతాలలో ఇటువంటి సాధక బాధకాలు ప్రధానంగా ఉన్నప్పుడు ఈ అప్పులను ప్రభుత్వము వాయిదా వెయ్యటానికి తప్పకుండాచూడాలి. అప్పుడే ఆ బీద ప్రజలు తమ చెంబు తపెళ్లయినా రక్షించుకోవడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను.

SRI M VENKATA RAJU:— అధ్యక్షా! క్రొత్త ప్రభుత్వము వచ్చిన తరువాత ప్రవేశ పెట్టబడిన బడ్జెటులో యిది రెండవది. మొదటి బడ్జెటు ప్రవేశపెట్టబడినప్పుడు, మేము చాలామంది అనేక విషయాలు చెప్పాము. వాటిని విచారించడముగాని, వాటి పరిష్కారానికి అవకాశాలు ఉన్నవనే సూచనగాని యేమీ జరగలేదు. బడ్జెటులోని అంకెలను గురించి గాని, ప్రభుత్వము తలపెట్టిన స్కీములను గురించిగాని, ఎవ్వరికినీ ఏ విధమైన బేధాభిప్రాయములుగాని లేవు. ప్రభుత్వము ఎన్ని స్కీములైన చేయగలదని మాకు నమ్మకము ఉన్నది. ఆ చేసేవి అన్నీ రైతులకు, ప్రజలకుకాకుండా అడవులలోని జంతువులకు చేస్తారని సభ్యులలో ఎవ్వరముగూడ అనుకోవడములేదు. ఇప్పుడు రైతులు యిచ్చిన డబ్బుకంటే కోటి రెట్లు రైతుల irrigation schemes క్రింద ఖర్చు చేస్తున్నారు. Electricity గూడ రైతుల లాభానికే గ్రామాలకు వస్తున్నది. ఈ రోజు, కాకపోతే రేపో, రేపు కాకపోతే యింక పదిరోజులకో యీ Electricity వస్తుంది. దానిని గురించిఎవరికిని ఏమీ సందేహముగాని, బాధగాని లేదు. కమ్యూనిస్టు దేశాలలో యింత వరకు ఏ ఆరు ఏడు పంచవర్ష ప్రణాళికలు వేసుకున్నారు. ఇంకా ప్రజల సమస్యలు అలానే ఉన్నవి. మనది జరగబోయేది రెండవ పంచవర్ష ప్రణాళికే. ఇంకా నాలుగు అయిదు ప్రణాళికలు వేసుకున్నప్పటికినీకూడా, ప్రజల అవసరాలు తీరుతాయనే నమ్మకము కలగడములేదు. అయితే మా బాధల్లా ఒకటే. వ్యక్తిగతముగా ఎవరిమీద ఏమీలేదు. ఏ పార్టీవారు అయినా, ముఖ్యంగా అందులో గోపాలరెడ్డిగారు ముఖ్యమంత్రిగావచ్చిన తరువాత ఏదేదో చేస్తారని ఆశించాము. ఇప్పటికి 27 సంవత్సరముల క్రిందట, విశాఖపట్టణములో ఆంధ్రరాష్ట్ర కాన్ఫరెన్సు జరిగినప్పుడు, సామ్యవాద సిద్ధాంతాన్ని కాంగ్రెసు అంగీకరించవలసిందిగాను అదే మాకు అధారమని. గోపాలరెడ్డిగారు, విశ్వనాధముగార్ల నాయకత్వము క్రింద మేము అందరము ఆందోళనచేసి తీర్మాణము చేశాము. తరువాత 17 సంవత్సరముల క్రిందట ప్రథమముగా గోపాలరెడ్డిగారు వెళ్ళినప్పుడు సామ్యవాద సిద్ధాంతములమీద Programme యిచ్చి, దానిని అచరణలో పెట్టించవలసినదిగా మీరు ఎసెంబ్లికి వెళ్ళవలసిందనికూడ మేము A.P.C.C లో తీర్మానించాము. అయితే యిప్పటికి క్రిందటి ధఫ ఆవడిలో జరిగిన Alls India Congress Committeeవారు ఆసిద్ధాంతాన్ని ఆమోదించారు. తరువాత ప్రభుత్వము చేతులలోకి వచ్చింది. వచ్చిన తరువాత చేశారా అంటారు? సామ్యవాదము ఒక రోజుతోరాలేదు. అదిగూడ మాకు తెలుసు. అది అమలు జరగటానికి చాలా సంవత్సరములు పట్టుతుంది.

అయినప్పటికీ, దానికి ఏదైన ప్రాతిపదిక సూచించారా? ప్రధానముగా యీ రోజులలో భూసంస్కరణలు కావాలని అంటున్నారు. ఎందుకంటే దేశములో నూటికి 80 వంతుల వరకు ప్రజలు భూమిమీదనే జీవించేవారు ఉన్నారు. అందులో వ్యవసాయ కూలీలు నూటికి యాభైమంది ఉన్నారు. దాని విషయము మాత్రము ప్రభుత్వము యేమి చేసింది? Land Reforms, Land Reforms అని ఆందోళన చేస్తున్నారు, కాని ప్రభుత్వము యింతవరకు ఆ సంస్కరణలను గురించి ఆలోచించినట్లు కనబడదు. అవి ఏ కొంచెంగూడ వచ్చేటట్లుగా కనబడడములేదు. కమిటీలపైన కమిటీలను వేస్తున్నారని అన్నారు. ఎందుకు ఈ కమిటీలు? ఏనాడో కాంగ్రెసు కుమారప్ప అధ్యక్షత క్రింద ఒక కమిటీనివేసి, యీ సంగతి విచారించమని అన్నారు. ఆ కమిటీవారు ఒక రిపోర్టుకూడ యిచ్చారు. ప్లానింగు కమిషనువారు యీ పద్ధతిలో Land Reform చేయండి అని అన్నారు. ఇంకను మదరాసు ప్రభుత్వం సుబ్రహ్మణ్యం కమిటీని వేసింది. ఇంకను ఎందుకు యీ కమిటీలు? తిరిగి ఆంధ్ర ప్రభుత్వం యింకొక కమిటీని వేసింది. ఎన్ని కమిటీలు వేసినా, అందులోని మెంబర్లు యిది రాకుండా చేయాలనే వారే వుంటున్నారు. అసలు యివి రాకుండానే చేసివేయండి? దాన్ని గురించి ఎవరికి ఏలాంటి అభ్యంతరము వుండదు. ప్రభుత్వము Land Reforms Committee ని వేశారు. అందులో వున్నవారు ఎవరైన సరే యీ సంస్కరణలకు అనుకూలంగా వున్నారా అంటే, అందులో ఒకరు కూడ ఈ సంస్కరణలకు అనుకూలముగాలేరు. పైగా ఒక మెంబరుగారు కూడ అంటున్నారు. ఏమిటంటే, ఏమి Reform అయ్యా, యీ land reforms? అది ప్యాసుచేస్తే ఎవరండి కాంగ్రెసుకు ఓట్లు యిస్తారు? అని అన్నారు. దాన్ని ఏదో విధముగా రాకుండా చేయాలని అనుకుంటున్నారు ప్రజలు. నేను అలా అనుకోను. గోపాలరెడ్డిగారు నిన్న వారి ఉపన్యాసములోగూడ చెప్పారు. నాలుగు వందలు వుంచేసుకుంటే తప్పేమి అని వారు వ్యవహారణంగా చెప్పారని అన్నారు. వుంచుకోండి. అసలు నాలుగు వందలుగాదు, వెయ్యి ఎకరాలు వుంచుకోండి అసలు minimum ఎంతో—

THE HON. DR. B. GOPALA REDDI:— నేను ఆ విధముగా చెప్పానని ఎవరన్నారు?

SRI M. VENKATA RAJU:— మీరు అన్నారని యిక్కడ గోపాలకృష్ణయ్యగారు చెప్పారు.

THE HON. DR. B. GOPALA REDDI:– ఏమండి గోపాలకృష్ణయ్యగారు! నేను మూడు వందలని అన్నానా? అసలు మీరు ఆ సమయములో యిక్కడ వున్నారా?

Sri VAVILALA GOPALAKRISHNAYYA:— మూడు వంటలు ఉంచుకుంటే మాత్రము · తప్పేమిటి అని అన్నారు.

THE HON. Dr. B. GOPALA REDDI:- He is misreporting my statement, Sir. నేను అవిధంగా చెప్పనేలేదు. I dont know whether Gopalakrishnayya was here at all What Sri Venkataraju says is not true. He is not reporting correctly.

SRI M. VENKATA RAJU:— అందువల్ల భూమి యెవరికి యెంత ఉంచుకున్నప్పటికిని, భూమిలో అయ్యే ఉత్పత్తి హెచ్చు తక్కువ కాకుండా సమానంగా ఉండాలని మేము కోరుతున్నాము. బడ్జటు ఉపన్యాసంలోకూడా వారు అమాట ఒప్పుకున్నారు. అందుకు నాకు చాలా సంతోషముగా ఉన్నది. కాని దానిని వెంటనే ఆచరణలో పెట్టవలసిందిగా కోరుతున్నాము. గోపాలరెడ్డిగారు ఎల్లకాలము మంత్రిగా ఉంటారో ఉండరో ఎవరు చెప్పగలరు ? మనమందరముకూడా ఎల్లకాలము సభ్యులుగా ఉంటామో, ఉండమో ఎవరూచెప్పలేరు. కాబట్టి సామ్యవాద సిద్ధాంతము అనేదానికి ప్రాతిపదిక వేసి ఇటువంటి మంచి విధానానికి పూనాదివేసి దానివల్ల తృప్తి అనేది వారికి, మాకు అందరికి కలగాలని కోరుతున్నాము. ఎందుకంటే మేము అనేక సంవత్సరాలుగా గోపాల రెడ్డిగారితో కలసి పనిచేశాము. అందువల్ల వారి మాటమీద ప్రీతి విశ్వాసము ఉన్నందువల్లనే మేము వారికి యీ విషయము పదేపదే చెబుతున్నాము. ఈ కమిటీలన్నీ వెంటనే తీసివేయండి. రాబోయే మీటింగులో Land Reforms Bill ను ప్రవేశపెట్టించండి. కుమారప్ప కమిటీ రిపోర్టులోని సిఫార్సులను అనుసరించండి. లేకపోతే మనకు అందరికి Planning Commission వారు యిచ్చిన ఆదేశముల కనుగుణముగా, మరల మనము హైదరాబాదుకు వేళ్ళేటప్పటికి ఆ బిల్లును తెచ్చి ప్యాసు చేయించండి. లేకపోతే తగాదాలు వస్తాయి. హైదరాబాదు వెళ్లిన తరువాత లీడరు ఎవరు అనేది వస్తుంది. సంజీవరెడ్డిగారా? గోపాలరెడ్డిగారా ? రెడ్లా ? కమ్మవారా ? లేకపోతే రాజులా? ఇందులో లీడరు ఎవరు అనే ప్రశ్నవస్తుంది. లేకపోతే వెనుకబడిన జాతులవారా అని అంటారు. కాబట్టి యీ లీడరు విషయములో తగాదాలు రాబోతాయి. అక్కడ గవర్నమెంటులో పదవులకోసం ఎన్నిఅయినా తగాదాలు రాబోతాయి. అవి రాకముందే యీ Land Reforms Bill ను వచ్చే సమావేశములో తప్పకుండా ప్రవేశపెట్టవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

తరువాత మన రాష్ట్రములో ముఖ్యముగా నూటికి యాభై మందికి తక్కువకాకుండా Agricultural labourers ఉన్నారు. వీరి సంగతి యేమిటి? ప్రభుత్వము యింతవరకు వీరి సంగతి అలోచించినట్లులేదు.

Industrial labourers కు అన్ని అవకాశాలు యిస్తున్నారు. మిల్లులలో కార్ఖానాలలో వారిని భాగస్వాములుగాకుడా చేస్తున్నారు. అదేమాదిరి Agricultural labourers కుకూడా అవకాశములు యివ్వవలెను. ఏదో హరిజనులు అనే పేరుతో వారికి యిండ్లు కట్టించినంత మాత్రాన Agricultural labourers యొక్క కష్టములు పోలేదు. ఈ కూలీలు యింకా అనేక జాతులలో ఉన్నారు. వారికి అందరికికూడా ఏదైన ఒక ప్రాతిపదిక ఆలోచించి చేయండి. వారికి భూములలోని ఆదాయంలో భాగంవుండాలి ? ముఖ్యముగా గోపాలరెడ్డిగారికి మనవి చేసేది యేమిటంటే ఎరువులన్నీ మొన్నమొన్ననే కోఆపరేటివ్ సొసైటీలద్వారా పంపకముచేయ టానికి యేర్పాటు చేశామని అన్నారు. ఆ విధముగా చేయడము మంచిదే. వ్యక్తులవద్దనుంచి వాటిని ప్రభుత్వము తీసుకున్నందులకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. కాని బస్సులసంగతి వచ్చేటప్పటికి, ప్రభుత్వము అది నేషనలైజు చేయటానికి యిష్టపడక, అది ఎందుకులెండి అని అంటు న్నారు మంత్రిగారు. అవిగూడా నేషనలైజు చేయాలి. చేస్తేనే మంచిది నేషనలైజు చెయ్యమని అడిగితే, ప్రభుత్వము డబ్బులేదని అంటున్నారు. ఆ విధముగా చెప్పినందువల్ల ప్రయోజనములేదు. ప్రభుత్వమునకు డబ్బు కావాలంటే ప్రజలవద్దనుంచి అప్పుతీసుకొండి, వారు ఎంత డబ్బు అయినా యివ్వటానికి సిద్ధముగా ఉన్నారు. నేషనలైజుచేస్తే, ప్రభుత్వానికి ఎంతో ఆదాయము వస్తుంది. ఆ ఆదాయముమీద పచ్చేడబ్బుతో ప్రజల వద్దనుంచి తీసుకునేడబ్బును మరల యిచ్చివేయవచ్చు. అదేవిధముగా గనులు వున్నవి. మైకా గనులు యిప్పుడు వ్యక్తులచేతులలో వున్నవి. వారికి ఎందుకు యివ్వాలి ? అవి ఆ సాహుకార్లకు, యీ సాహుకార్లకు ఎందుకు యివ్వాలి ? వాటి విషయములో తగాదాలు ఎందుకు ? కాబట్టి ఈ mica industry గూడ తీసుకొని nationalise చేయండి. ఇవన్నీ గూడ ప్రభుత్వమే నడిపించాలని అంటున్నాను. అలా చేసినప్పుడు ప్రజ లకు జీవనోపాధికి వెతుకుకొనక్కరలేదు. మేము కోరినవియేవిగూడా ప్రభుత్వము take up చేయనందులకు చాలా అన్యాయముగావున్నది. మేము ఎవరికినీ అపకారము చేయమని చెప్పడములేదు. ఇదిగాక నంది కొండ ప్రాజెక్టు కట్టేచోట సిమెంటు ఫ్యాక్టరీ ఒకటి ప్రభుత్వమే కట్టించాలని కోరియున్నాము. అది ఇంతవరకు ఆలోచించినట్లు కనబడదు. ప్రభు త్వము కేంద్రప్రభుత్వమును అర్జించకుండా ఎందుకు ఇంతవరకు వుపేక్షిస్తూ ఊరుకుందో అర్థముకావడంలేదు. ఇది చాలా న్యాయమైన కోరిక. దీన్ని ప్రభుత్వము ఎందుకు దిక్కరించుచున్నదో అర్థము కావడములేదు. ఇందులో ఎవరికినీ, ఏవిధంగాను కష్టములేదు. ఆ ప్రాజెక్టుకు సాధారణ ముగా ఏడు కోట్ల రూపాయల విలువగల సిమెంటును తీసుకొనివచ్చి అక్కడ నదిలో పారబోయబోతున్నారు. ఇందులో రెండు కోట్లు ఖర్చుచేస్తే అక్కడ మనకు ప్రభుత్వము తరపున సిమెంటు ఫ్యాక్టరీ కట్టించుకొగలము. ఆ ఫ్యాక్టరీ పర్మనెంటుగా మనకు ఉండిపోతుంది. ఫ్యాక్టరీ లేకపోతే మనము

యీ సిమెంటును యితరచోట్ల కొని రైలు ఖర్చులుపెట్టి తెప్పించుకోవలసిన వస్తుంది. ఫ్యాక్టరీవుంటే మనము యితరులకు లాభాలకై యీ చార్జీలక్రింద ఖర్చులు చేయవలసిన అవసరం వుండదు. మనకెంతో డబ్బు మిగులుతుంది. సిమెంటుకూడా చౌకగా తయారుచేసుకోవచ్చు. ఈ మధ్య పత్రికలలోగూడ చూచాము. "ఆంధ్ర ప్రభుత్వము సిమెంటు ఫ్యాక్టరీకొసము కేంద్ర ప్రభుత్వానికి వ్రాసింది. వారు ఒప్పుకొన్నారని" అది నిజమేనని ఎవరో అనుకోపోతారని భయపడి యిందులో దానికి సంబంధంలేని మంత్రిగారు ఒకరు ఎబ్బెబ్బె! లేదండి. అటువంటి ప్రపోజలు లెనేలేదని ప్రకటన చేశారు. ఉన్న నిజస్థితి చెప్పటానికి ప్రభుత్వానికి యింత ఆతురత ఎందుకు? దేశీయ ధనికులను ప్రభుత్వము ఎల్లకాలము పోషించగలదా? ఎల్లకాలము వారిని యీ దేశములో ఉంచుకోగలరా? ఈ మధ్య మా కమ్యూనిస్టు సోదరులు రష్యావారుగూడ Non-violence సిద్ధాంతమును అంగీకరించినారు. శాసనసభల ద్వారా సామ్యవాదాన్ని సంపాదించవచ్చని అన్నారు. సోషలిస్టు సిద్ధాంతము క్రింరకు మార్చుకోబోతున్నారని గూడ అనుకొంటున్నారు. కాబట్టి మన కమ్యూనిస్టు మిత్రులది యిటువంటి ఆశ మనం నిరాశచేసినట్లైతే వారు తిరిగి దౌర్జన్యానికి దిగేటట్లు చేయవలసివస్తుంది. ప్రజానీకము ఎదురు తిరుగుతుంది. అందువల్ల మన దేశములో అందరు ఒకే సిద్ధాంతమును అవలంభించేటట్లు చూడండి. ఇదంతా యీ రోజే చేయనక్కరలేదు. క్రమముగా చేసుకోవచ్చు.

తరువాత మన రాష్ట్రములో ఎరువుల ఫ్యాక్టరీయొక్క అవసరము ఎంతైనా వున్నదని యిదివరకు ఎన్నోసార్లు చెప్పాము. అందులో మనది వ్యవసాయ దేశము. మనకు యీ ఎరువుల అవసరము చాల వున్నది. ఎరువులవల్ల ఎక్కువగా ఉత్పత్తి చేయగలుగుతున్నామని అందరు చెబుతున్నదే. సాధారణముగా మన ఆంధ్ర రైతులే ఎరువులలో నాల్గవ వంతు వాడుతున్నామని అందరు ఉపన్యాసాలు చేశారు. అందులో డెల్టా తాలూకాలలో యీ ఎరువులు అధికముగా కావలసియున్నవి. బెజవాడ డెల్టా ఏరియాకు సెంటరుగా వున్నది గనుక అందరికి అందుబాటుగాను, తక్కువ ఖర్చుతోను చౌకగాను సులభముగాను తెప్పించుకోడానికి వీలుగావుంటుందని యీఫ్యాక్టరీని బెజవాడలో కట్టించమని ఇదివరకు ఎన్నోసార్లు కోరియున్నాము. ఇప్పుడు మనము సింద్రి ఫ్యాక్టరీనుంచి ఎరువులు తెప్పించుకుంటున్నాము. వారు అడిగిన చార్జీ మనకు వేరే గంత్యంతరములేక, యిస్తున్నాము. వారివద్దనుంచి కాకపోతే, మనము ఏదక్షిణాదినుంచో తెప్పించుకోవలసిందేగదా! అక్కడినుంచి తెప్పించుకోవాలంటే, మనకు రైలుచార్జీలే ఎక్కువ అవుతున్నవి. పైగా సకాలములో అందవు. దగ్గరలో బెజవాడలోవుంటే, మనకు తొందరలో లభిస్తాయి. బెజవాడలో ఒక ఫ్యాక్టరీని కట్టించటానికి ప్రభుత్వానికి వచ్చిన యిబ్బంది ఏమిటి? కాబట్టి దానికిగూడ ఒక ప్రాతిపదిక వేయండి. ఆ విధంగాచేస్తే, యివ్వాళో, రేపో మనకు అక్కడ ఫ్యాక్టరీ వస్తుందని ఆశ

ఉంటుంది. అటువంటి ఫ్యాక్టరీ, మనకు ఆహారోత్పత్తికిగాను ఎంతో అవసరమైనది కాబట్టి ఎంతో మేలుగా ఉంటుంది. ఇది చాలా న్యాయమైన కోరిక. అది లేకుండా చేయడము చాలా అన్యాయము.

మరొక విషయము మనవి చేయదలచాను మంత్రిగారికి క్రిందటి పర్యాయము ఉపన్యాసములను గురించి చెప్పాను. ఒకసారి మంత్రులు వేసిన ఉత్తరువులు. సంవత్సరాల తరబడి అమలు జరుగకుండా, అట్లాగే ఉండి పోతున్నవి. ఈ సంవత్సరములో ఉద్యోగస్థులు కాకుండా మంత్రులుకూడ వచ్చారు. బెజవాడ గోపాలరెడ్డిగారు ముఖ్య మంత్రిత్వము క్రింద ఇటువంటివి సక్రమముగా చేయడము లేదు. ఒక విషయము చెబుతాను బాగా ఆలోచించండి. తిరుపతి దేవస్థానము అడ్వైజరీ కమిటీ విషయము యేమిటి? క్రిందటి ప్రభుత్వము ఏమి చేసింది? ఎవరో ఒక వ్యక్తికోసము యింత వరకు ఆ కమిటీలోని మెంబరుషిప్పు ఖాళీ పూర్తిచేయలేదు. అది చేయలేకపోతే, యింకా మా అసమర్థతవల్ల చేయలేకపోతున్నామని చెప్పండి. అది చేయలేక పోవడమువల్ల ప్రభుత్వానిది అసమర్థతయేనని అనిపించుకొంటుందా లేదా? అట్లాగే దేవాలయముల సంగతి యేమిటి? దేవుళ్లను పూజించడము విషయము మాకేమి బాధలేదు. అక్కడకి వెళ్ళిచూస్తే యిద్దరు ట్రస్టీలు ఉంటే అయిదుగురిని వేసేది, అయిదుగురు ఉంటే, యిద్దరిని వేసేది, యీ విధముగా ఆర్డర్లు యిస్తున్నారు. ఇది కేవలము అన్యాయమని అంటున్నాను. ఏదో సామెత చెప్పినట్లు చేసేది శివపూజలు దూరేవేమో దొమ్మరి గుడిశలు అనే మాదిరిగా ఉన్నది. ఈ విధముగా చేయడం న్యాయముకాదు.

తరువాత రాజకీయ బాధితులకు భూమి యిచ్చే విషయము చూస్తే ఇదిగో! భూములు యిస్తున్నాము, గంటలో అంతా పరిష్కారముచేసి వేస్తామని ప్రభుత్వము చెప్పింది. అది ఏ విధముగాను పరిష్కారము చేయక పోగా, రాజకీయ బాధితులకు యింతవరకు భూములు యివ్వకపోగా,- తగాదాలు మాత్రము గ్రామాలలో ప్రభుత్వమువేసేఆర్డర్సువల్ల పెరుగుతున్నది. మేము అసమర్థులము, యీ విషయము పరిష్కారము చేయలేమని చెప్పండి. మాకు సంతోషమే. రాజకీయ బాధితులకు భూములు యిచ్చి వాటినే పేదవారికి యిస్తూ, చేసుకోండి, పరవాలేదు. పైన మంత్రిగారు ఆర్డరు వేస్తారని చెబుతున్నారు. ఇక పేదవాళ్లు చేసుకునే భూములను రాజకీయ బాధితులకు యిచ్చినట్లుగా ఆర్డర్లు వేస్తున్నది యీ ప్రభుత్వము. ఈ విధముగా వీళ్లకు వాళ్లకు వాళ్లకు వీళ్లకు యిచ్చినట్లుగా ఆర్డర్సుపంపి గ్రామాలలో వాళ్లమధ్య తగాదాలు పెంచుతున్నది. యీ ప్రభుత్వము, తగాదాలను పరిష్కారము చేయలేకపోతే, ఎందుకు ఈ మంత్రులు? తగదాలు పెంచి నందువల్ల ప్రయోజనము ఏమిటి? గ్రామాలలో తగాదాలు పరిష్కారము చేయాలనిగాని, ఊరకనే ప్రయాణాలుచేసేది, T. A. లు తీసుకునేది, ఉపన్యాసాలు చేసేది ఎందుకు? ప్రయాణాలు మాత్రము జరుగుతున్నవిగాని, పరిష్కారాలు మాత్రం జరుగుటలేదు. ఇందులో ఒక్క ప్రయోజనము -

కూడ కన్పించుటము లేదు. మంత్రులైనవారు ఆదర్శవంతులుగా ఉండండి అని అంటున్నాను. మంత్రుల యిళ్ళకోసము జీతాలుకోసము T. A ల కోసం ప్రభుత్వానికి ఎంత ఖర్చు అవుతున్నదో, Furniture కోసం ఎంత అవుతున్నదో, ప్రజలు యీ మంత్రులను గురించి బైట ఏమని చెప్పు కుంటున్నారో అది గ్రహించినట్లు కనబడదు. మంత్రులైనవారు ఆదర్శ వంతులుగా ఉండండి. సామ్యవాద సిద్ధాంతానికి ప్రాతిపదిక వేయండి. అందుకు మాకేమి అభ్యంతరము ఉండదు. ఈ విధమైన నీతినియమాలు లేని ఆర్డర్సు వేసినందువల్ల, కాకపోతే కొంతమందిని పోషించినందువల్ల తమ మంత్రి పదవులు శాశ్వతంగా ఉంటాయనుకొనడం భ్రమ. కాకపోతే మంత్రులయొక్క పతిష్టలు పెరుగుతాయని అనుకోవడము భ్రమయే. ఇంకనూ ఏదైనా కాంగ్రెసు పార్టీలో ఉండేవారియొక్క దయ దాక్షిణ్యాలకు పాత్రులై, ఏ వెంకటరాజుగారి కోసమో ఒక ఆర్డరువేస్తే, అది మంత్రులైన వారిని రక్షిస్తుందని అనుకోవడం పొరపాటు. కాబట్టి అవిధముగా ఆర్డర్లువేసే దృష్టిలో చూడకండి. చాలా చోట్లలో ఎవరో వారి పార్టీవారు వచ్చి చెప్పారని ఇష్టం వచ్చినట్లు ఆర్డర్లు వేస్తున్నారని వింటున్నాము. ఒక చిన్న ఉదహరణ చెబుతున్నాను. మా గుంటూరు జిల్లాలో ప్రధానముగా కొన్నిచోట్లలో పంచాయితీబోర్డు వ్యవహారాలలో చాలా అక్రమాలు జరుగుచున్నవి. కొంత మంది పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లను dismiss అక్రమముగా చేయుటము జరిగింది. ఎవరో యిద్దరు వ్యక్తులు ఆ పంచాయితీబోర్డుకు భూములు అమ్ము కునేవారు వచ్చి, ఫలానా పంచాయితీబోర్డు ప్రెసిడెంటును యీ విధముగా చేయండి అనిచెబితే, ఆదేశ్రప్రకారము తక్షణముఆర్డరు పరుగెత్తుకుని పోయింది. ఈ విధముగా చేయుటము అన్యాయము కాదా అని అడుగుతున్నాను. అవసరమైతే enquiry చేయాలిగాని, వారి పార్టీలోనివారు చెప్పినంత మాత్రాన, మంచి చెడులు విచారించకుండా, ఆర్డర్సు నడిపించుటమేనా? ఇట్లాచేస్తే ప్రభుత్వము న్యాయపంథాలో నడుస్తున్నదా? ఆర్డరువల్ల గ్రామ ములో కక్షలు పెరగటముతప్ప మరేమిటి? తగాదాలు తగ్గించే మార్గము చూడటం ప్రభుత్వముయొక్క ప్రధాన కర్తవ్యముకదా? ఒక ప్రభుత్వము ఒక పంచాయితీబోర్డును విడదీయవలసిందని ఆర్డరువేస్తే, ఆ ఆర్డరు మూడు సంవత్సరములదాకా అమలులోనికి రాలేదు. ఈ రోజున ఒకమంత్రి దాన్ని విడదీయమని అంటే, రేపు యింకొక మంత్రివచ్చి ఆ ఆర్డరు మార్చుతారు. ఈ విధముగా తుగ్లక్ ప్రభుత్వము మాదిరి నడుస్తున్నది యీ ప్రభుత్వము. చెలో ముర్గాబాద్ అని ఒకవైపు, చెలో డిల్లీ అని మరొకవైపు. అనే పద్ధతి కాకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. స్పీకరుగారు తొందర పెట్టు తున్నారు. కాని నాకు యింకొక అరగంటసేపు టైముయిస్తే, చెప్పవలసినవి చాలా విషయాలు ఉన్నవి. అయినప్పటికిని యిది మా గోపాలరెడ్డిగారి ప్రభుత్వము అంటాను. వారు యిటువంటి ముఖ్యమైన విషయాలలో జోక్యము కలుగజేసుకుని,మనకు ఆంధ్రదేశములో కీర్తిప్రతిష్టలు సంపాదించు కోవాలి అనేది దృష్టిలోపెట్టుకుని, యిటువంటివి తక్షణం సవరించమని

కోరుతున్నాను. మనము సోషలిస్టు సమాజ స్థాపనలోకి పోతున్నాము కాబట్టి వాటి ప్రతిపాదికలు వేయమని అంటున్నాను. ఏదో సామెత చెప్పినట్లు పిడుగు ఉరమగానే యిల్లు చక్కబెట్టుకోమని అన్నట్లు, వెంటనే ఆ సోషలిస్టు సిద్ధాంతాలను త్వరలో అమలు జరుపటానికి ప్రతిపదికలు వేయమని మనవి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.—

SRI P. BAPAYYA :—అధ్యక్షా మహాశయా! ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన Budget ను నేనభినందిస్తున్నాను. గత సంవత్సరం budget కు దీనికి విశేషభేదం లేకపోయినప్పటికీ, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభమయినది కాబట్టి కొన్ని కొన్ని విషయాలలో కొంత అభివృద్ధి కరంగా ఉన్నదని చెప్పడానికి ఏ మాత్రం సందేహంలేదు. విద్య విషయంలో ప్రజారోగ్యం విషయంలో కొన్ని క్రొత్త మార్గాలు త్రొక్కారు. అది చాలా సంతోషించవలసిన విషయమే. ఐతే ఈ బడ్జటు తయారు చేయడంలో లోటు ఏవిధంగా తగ్గించాలనే ఒక్క విషయంమీదనే దృష్టి అంతా కేంద్రీకరించడంచేత ప్రజలాసించినటువంటి కొన్ని అభివృద్ధి పథకాలు లేకుండాపోవడం తటస్థించింది. ముఖ్యంగా నా నియోజకవర్గమైన తిరువూరు తాలూకాలో ఎన్నో సంవత్సరాలనుంచి ఆశించి ఎదురుచూస్తూ Investigation పూర్తి కాబడి, estimates తయారైనటువంటి చిన్న చిన్న scheme లు కూడా ఈ బడ్జటులో చేర్చబడలేదు. ముఖ్యంగా రాకెట్టు స్కీమునుగురించి పోయినదఫాకూడా చెప్పాను. కట్లేలవాగు స్కీము, ఎదుళ్ళవాగుస్కీము. ఇవన్నీ చిన్నచిన్న స్కీములు, పెద్దవికావు. వాటికి ఒక అభ్యంతరం చెబుతున్నారు. బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏఏజిల్లాలకు ప్రయోజనపడుతుందో, అక్కడ చిన్న స్కీములన్నీ అపుచేశామన్నారు. నాగార్జునసాగర్ రావడం సంతోషమే. ఈ project ఎడమవైపుకాలువ అంటే హైదరాబాదు స్టేటువైపు నిర్మించే కాలువ, మా కృష్ణా జిల్లాలో నందిగామ తిరువూరు తాలూకాలకు వస్తుంది అంటున్నారు. ఆయకట్టు లెక్కల ప్రకారం రెండవదశలో తిరువూరు తాలూకాకు వచ్చేమాట నిజమేకాని నేను చెప్పిన చిన్న scheme లు ఉన్న ప్రాంతాన్ని అది cover చేయడంలేదు. "నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ ఎప్పుడూకూడా ఈ ప్రాంతానికి రాదే! ఈ చిన్న స్కీములు ఎందుకు ఆపుచేయవలసివచ్చింది"ని అక్కడున్న రైతులంతా ఆందోళన పడుతున్నారు. మన మంత్రివర్గంవారు మెట్టతాలూకాల విషయంలో చాలా ఉపేక్ష వహిస్తున్నారు. మెట్టతాలూకాలన్నప్పుడు రాయలసీమ శ్రీకాకుళం జిల్లాలని అవే వెనుకపడినవని ఒక పేరు వచ్చింది. నేను చెప్పేది సర్కారు జిల్లాలలో delta లున్నటువంటి జిల్లాలలో ఉన్న మెట్టతాలూకాల విషయం కృష్ణాజిల్లా delta ప్రాంతం, చాలా అభివృద్ధి అయిన ప్రాంతం నిజమే. Delta లలోని రైతులంతా బాగా సంపాదిస్తున్నారు. మంచి స్థితిలో యున్నారు. Delta చాలా develop ఐంది. ఎకరం భూమి ఉంటె, వారికి 20 బస్తాలు ధాన్యం కౌలుకిస్తే వస్తుంది. ఇళ్ళలో

కాలిమీద కాలువేసుకుని కూర్చుంటే 20 బస్తాలు ఇంట్లో వచ్చిపడతాయి. 20 బస్తాలకు ఈ రోజు ఖరీదునుబట్టి 400 రూపాయలు వచ్చి పడుతవి. కొంచెం కష్టపడి వాణిజ్య పంటలు వేసుకుంటే వేలు సంపాదిస్తున్నారు. బాగానే ఉంది. కృష్ణా జిల్లా అంటె delta యేనా? కృష్ణా జిల్లాలో సగం delta ఐనప్పటికీ, సగానికిపైన మెట్ట ప్రాంతాలున్నాయి. ఈ నూజవీడు తాలూకా తిరువూరు తాలూకా, నందిగామ తాలూకా బెజవాడ తాలూకాలో కొంతభాగం ఇవన్నీ మెట్ట ప్రాంతాలు అవి చూస్తే రాయలసీమ ప్రాంతాలకూ, వీటికే ఏమి భేదంలేదు. ఇంకా కొన్ని కొన్ని వ్యవహారాలలో రాయలసీమ ప్రాంతాలే కొంచం అభివృద్ధిలో ఉన్నవి అని చెప్పడానికి ఏమీ సందేహం లేదు. ఆ ప్రాంతాల విషయం మంత్రులేమీ చూడటంలేదు. అనేకసార్లు అక్కడున్న రైతులు తక్కావీ ఋణాలు, co-operative ఋణాలు, బావుల subsidy ఋణాలు ఇచ్చుకోలేక, రెండు సంవత్సరాలనుంచి పంటలు లేవని అపుచేయవలసినదని అనేక petition లు పెట్టుకున్నారు. గతసంవత్సరం ఆ ప్రాంతంలో మెట్టపైర్లలో వేరుసెనగ, పెసర మొదలైనవి అన్నీ పోయినవి. జొన్న మాత్రం పండిందిగాని జొన్నలకు ధరలేక, రైతుల ఇళ్ళలో గాదెలలోనే మూలుగుతున్నాయి. ధాన్యానికే ధరల స్థిరీకరణ అంటున్నారు. కాని జొన్నలకు ధర స్థిరీకరణ లేదు. జొన్నలయొక్క ధర చాలా పడిపోయింది. ఈ పరిస్థితులలో అప్పులు ఇచ్చుకోలేక పోతూంటే సర్కారువారు జప్తులు చేసి వారి పశువులను, చరస్థిరాస్తులను వేలం వేస్తున్నారు. నేను ఎక్కడకు వెళ్ళినా అక్కడున్న రైతులు ఏమీ చెబుతున్నారంటే "పోనీ మీరు ప్రభుత్వంతో చెప్పలేక పోతే, ఒక్క మంత్రినైనా మా ప్రాంతానికి తీసుకురండి. తీసుకువస్తే మేము చెప్పుకుంటాం. అప్పుడైనా మేము లాభం పొందుతా మేమో" అంటున్నారు. నేను మంత్రులందరి దగ్గరకు పోయి, ఒక్కసారి మా ప్రాంతానికి రావలసినదని అందరినీ కోరాను. మంత్రులు ప్రతివారూ బెజవాడవరకూ వచ్చి వెళ్ళిపోతారు. కాని బెజవాడ దాటి 52 మైళ్ళ దూరంలోయున్న నా నియోజక వర్గానికి రారు.

నా నియోజకవర్గానికి ఏ మంత్రిగారూ ఇంతవరకు దయచెయ్యలేదు. ఎందుచేత మంత్రిగారిని ruguest చేసిఈ నియోజకవర్గాన్ని చూడడానికి తీసుకొని రావడములేదని, మీరు శాసనసభ్యులుగా ఈ మాత్రం చేయలేరా" అని అడుగుతున్నారు. కాబట్టి మంత్రివర్గములో ఎవరు వచ్చినా సరే ముఖ్యమంత్రి అయితే మరీసంతోషమే. డిప్యూటీ ముఖ్యమంత్రిగారుగాని ఎవరైనాసరే వచ్చి మీ కష్టాలు ఏమిటి, మి సుఖాలు ఏమిటి అని అడిగి తెలిసికొనవలసినదని ముఖ్యముగా ప్రార్థిస్తున్నాను.

ముఖ్యముగా ఇప్పుడు బడ్జటులో ఈ electricity విషయము ఉంది. ఈ సంవత్సరం ఆఖరుకు 700 గ్రామాలకు electricity supply చేయబడుతుందని ఉన్నది. ఈ బడ్జెటు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఇన్ని

గ్రామాలకు పూర్తి అగుతుందని చెప్పలేదు. రెండవ ప్లాను ఆఖరుకు 1,600 గ్రామాలకు electricity supply అవు తుంది అని అన్నారు. మన రాష్ట్రములో 17,000 గ్రామాలున్నవి. వీటన్నింటికి ఈ విధంగా అయితే ఎప్పటికో electricity supply అవుతుంది కాబట్టి ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చుచేసి ఎక్కువ గ్రామాదులకు electricity సప్లయి అయేటట్లు చూడ వలెను. కుటీర పరిశ్రమలకు electricity అవసరము. నిరుద్యోగ సమస్య నిర్మూలనకు కుటీర పరిశ్రమలను అభివృద్ధిపరచుకొనుట అవసరం. గనుక electricity supply విషయములో ఎక్కువ డబ్బు ఖర్చు చేయవలసి యున్నది. ఈ మధ్య మన విద్యుచ్ఛక్తి మంత్రిగారిని అడగడం కూడా జరిగింది. మా తాలూకాలో 52 గ్రామాలకు electricity సప్లయి చేయబడు తుందని స్కీములో ఉన్నది ఇప్పుడు 26 గ్రామాలకు మాత్రమే ఇస్తా మంటున్నారు. ఎందుకు తగ్గించినారంటే డబ్బు తక్కువ అయినది. Finance మంత్రిగారు మరి డబ్బు చూపించడము లేదు అని అన్నారు. కాబట్టి electricity విషయములో, deficit బడ్జటు అని భయపడకుండా, revised budget లోనైనా ఎక్కువ డబ్బు చూపించవలెనని ముఖ్యమంత్రి ఆర్థికమంత్రిగారిని కోరుచున్నాను. Second Five Year Plan పూర్తిఅయే లోపుగా మన రాష్ట్రములోఉన్న 17,000 గ్రామాలకు electricity supply అయ్యేటట్లు చూడవలసినదని ముఖ్యమంత్రిగారిని కోరుతూ సెలవు తీసు కుంటున్నాను.

SRI T. PAPARAO:— అధ్యక్షా! ఈ 1956 బడ్జటు ఎంతో ఆశపడి ఉత్సాహపడేముందు ఆంధ్రదేశాన్ని అభివృద్ధి చేస్తుందని ఆశించాము. అయితే మనముఖ్యమంత్రి speech మాత్రము ఎంతోమృదువుగా మధురంగా సదా వెల్లువిరిసింది. కాని భాషలోఉన్నంత సౌందర్యం భావంలో కనబడ లేదు. Speech లో ఆశకుబదులు నిరాశ ఉద్భవించింది గాని ఈ ఏడాది బడ్జటు ముందుకుపోతూఉంది. భారత భాగ్య విధాత నెహ్రూగారి కృషివల్ల అభివృద్ధి ప్రణాళికలతో అన్ని రాష్ట్రాలు ముందుకుపోతుంటే మన ఆంధ్ర ప్రభుత్వ రథం గుఱ్ఱాలు వెనుకకు నడుస్తున్నవి. ఈ సంవత్సరం గత ఏడాదికంటె irrigation electricity క్రింద చాలా తగ్గించివేసినారు. ముఖ్యముగా ఆంధ్రదేశము అభివృద్ధి చెయ్యడానికి, వ్యవసాయం అభివృద్ధి చెయ్యడానికి Cottage Indusries అభివృద్ధిచెయ్యడానికి electricty అవ సరము. ఈ బడ్జటుతోపాటు రెండింటికి తగ్గిస్తే దేశము వెనుకకుపోతుందని ఏ విధముగా దేశము అభివృద్ధి అగుతుందో నాకు అర్థం కావటంలేదు. క్రిందటి సంవత్సరము బడ్జెటుసమయములో మేము అనేకము సూచించేము. అవి ఏవీ యీసంవత్సరముకూడా చక్కబడలేదు. నందికొండ ఆంధ్ర దేశానికి గర్వకారణం మేము కాదనడము. లోటు 80 లక్షలు చూపించేరు. బడ్జెటులోగాని 50, 100 సంవత్సరాలనుండి వెనుకబడియున్న జిల్లామాది. మా జిల్లాను చూసేవారులేరు. ఈ మధ్యనే శతమాన వర్ధంతి వుత్సవము

కూడా చేదాము అనుకుంటున్నాము. అలాంటి వంశధారకు దిక్కు-డివాణం లేకుండా ఎక్కడనూ ముఖ్యమంత్రిగారి speech లో సూచించారు. బడ్జెటు చూస్తే ఆశకు బదులుగా నిరాశ మాజిల్లా ప్రజలు ఎదుర్కొనవలసివస్తుంది.

ఇక పోతే భూసంస్కరణలనుగూర్చి ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇంకా అదనపు శిస్తులు, Surcharge లు water rates వేస్తామన్నారు. ఎప్పుడు చూసినా రైతాంగము మన ప్రభుత్వ దృష్టిలో ఉన్నది. ఇంకా రాబట్టు గలవి అనేకమైనవి వున్నాయి. పెట్టుబడి దార్లకు ఎక్కువ Income వచ్చే లాయర్లు వుంటూవుండగా భూమిమీద Surcharge, Betterment Tax వెయ్యడము చాలా అన్యాయము, అక్రమము. ఇప్పుడైనా ప్రభుత్వము కొంత న్యాయం యిప్పించి రైతులకు ప్రత్యేకముగా పెట్టిన Betterment Tax లేకుండా చెయ్యండి. కోటయ్యగారు చెప్పినట్లు విద్యలోను Medical లోను విద్యార్థులమీద వెయ్యండి. ఎన్నిసీట్లు ప్రత్యేకముగా ఏర్పాటు చేస్తున్నారు. రైతు ఏమితప్పు చేశాడని ఒక వర్గంమీద పోరాటం సాగించడం ప్రభుత్వానికి ధర్మంకాదు. భూసంస్కరణలు చేస్తామంటున్నారు. భూస్వామికి ఏమాత్రము మిగలడములేదు. భూమితోపాటు Property Limitation Act ఎందుకు పెట్టరు? తతిమ్మా రాబడిదార్లమీద మీరు ఎందుకు Action తీసుకోరు. భూసంస్కరణలు పెడితే రైతు, భూస్వామి సంతోషముగా స్వీకరిస్తారు. భూస్వామి కూతుర్లకు పెళ్లిళ్లకు కట్నాలు యిచ్చేందుకుశక్తి వుండదు. Mill Owners లాయర్లు పెద్దపెద్ద కట్నాలుయిచ్చి పెళ్లిళ్లు చేస్తుంటె వీరు వెనుకకు చూస్తూ వుండవలసి ఉంటుంది. సోషలిస్టు సమాజము స్థాపిస్తామని అంటున్నారు. అలాంటప్పుడు రైతుల కూలీలమీద యీ పన్నులు వేస్తే వారి కుటుంబాలు వుదయంనుంచి రాత్రివరకు కష్ట పడుతుంటే Elections లో ఎలా నిలబడగలరు? వారికి రాజకీయాలు ఎట్లాతెలుస్తవి? కాబట్టి ఎప్పుడు ముందుకొచ్చేది? Capitalists,కు lawyers కు యీసభలో లాయర్లకు కోపం రావచ్చు. వారిమీద ప్రత్యేకమైన grudge మాకులేదు. అందరితోపాటు రైతాంగాన్ని కూడా మనుష్యులుగా గుర్తించి వారిమీద ప్రత్యేక పోరాటము వద్దుఅని ప్రభుత్వాన్ని కోరుచున్నాను. దానికి వ్యతిరేకముగాకూడ అందరితో సమానముగా తమతమ భేదాలు లేకుండా చెయ్యవలెను అన్నప్పుడు అన్నివర్గాలమీద సమానమైనట్టి దృష్టిని కేంద్రీకరించి సంస్కరణలు చెయ్యవలెను. అట్లా చేసినట్లయితే ప్రతివారుకూడా హృదయ పూర్వకముగా స్వీకరిస్తారు.

తరువాత మాజిల్లాలో వంశధారకు వెంటనే శంకుస్థాపన చేయించవలసి ఉంది. విశాలాంధ్ర ఏర్పాటు గురించి నెహ్రూగారు ప్రకటన చేశారని యిందాకనే మన కాళేశ్వరరావు గారు చెప్పారు. మన స్పీకరుగారు కూడా యిందాక వారి రూముకెళ్ళినప్పుడు చెప్పారు. చాలా సంతోషం. కాని విశాలాంధ్ర వచ్చి అందువల్ల మనపనులు వెనకబడిపోకుండా, అందులో శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు ముఖ్యమైనట్టువంటి వంశధారను వెనుకబెట్టకుండా పనులు

ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మధ్యతరగతి ప్రాజెక్టులలో ముఖ్యమయినది నారాయణపురం ప్రాజెక్టు. 1956 వ సంవత్సరానికి పూర్తి చేస్తామని చెప్పినను యింతవరకు కూడా అవి పూర్తికాలేదు సరిగదా ఇంకా ప్రారంభదశలో ఉండడం చాలా విచారకరం. ముఖ్యంగా అవి పూర్తి అయినట్లయితే రెవిన్యూ చాలా వస్తుంది. కొన్ని ప్రాజెక్టులు తయారు అయినా యింకా వాటికి ఈ సరికి యింకా లక్షలకొలది వడ్డీలు యిచ్చుకోవలసి వస్తుంది. కాని భూమి సాగులోకి రాలేదు. మా జిల్లా వంశధార, నారాయణపురం ప్రాజెక్టులు తయారు అయినట్లయితే వెంటనే వాటిమీద రెవిన్యూ వస్తుంది. ప్రభుత్వానికికూడా యెక్కువ లాభదాయకంగా వుంటుంది. కుటీర పరిశ్రమలను అభివృద్ధి చేస్తామంటున్నారు. Cottage Industries అంటే కేవలం బొమ్మలు తయారు చేయుడం, బట్టలు కుట్టుకోవడమే కాదు. ఆ వృత్తులవారికి Co-operative colonies కల్పించండి. తరువాత ఒక క్రమపద్ధతిలో వారికి వలసిన మెటీరియల్ యివ్వండి. అప్పుడు ఒక యింట్లో తయారైంది యింకొయింట్లోకి, యింకోయింట్లో తయారైంది మరొక యింట్లోకి సాయుదాయకంగా వారు గృహ పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం వుంటుంది. అయితే Cottage Industries ను అభివృద్ధి పరుస్తున్నామని చెప్పి భారీ పరిశ్రమలను మాత్రం వెనుకకు నెట్టడానికి వీల్లేదు. Industrial Development ఆంధ్రదేశంలోనే వెనుకబడివుంది. ఈరోజు మన ప్రభుత్వం ఏమి శ్రద్ధ తీసుకున్నారు. ముఖ్యమైనటువంటి మాంగనీసు గనులున్నప్పటికికూడా ఈ రాష్ట్రంలో మాంగనీసు గురించి ఒక కర్మాగారంగాని, ఉక్కు తయారు చేయటంగాని, యిన్ని ఆనకట్టలు తయారైనప్పటికికూడా యిక్కడ cement factories గాని నిర్మించబడలేదే? Industries లో ఆంధ్రదేశం చాలావెనుకబడిఉందే! ప్రత్తి పండించినప్పటికీ Yarn Industry ని Develop చెయ్యకుండావున్నారు. ఈ మధ్యనే పత్రికల్లో చూశాము. తమిళనాడులో Yarn factories ను యిప్పటికీ అభివృద్ధి చేస్తున్నారు. ఐతే మనరాష్ట్రానికి మనప్రభుత్వం తీసుకొన్న చర్య యేమిటి? Industrial గా ఎప్పుడైతే devolop కాదో ఆదేశానికి భావి యేమాత్రం కూడా వుండదు. భావిభాగ్యోదయం కావాలంటే రాష్ట్రానికి ముఖ్యంగా factories ను అభివృద్ధి చెయ్యడం అత్యంత అవసరం. దాన్ని గురించి ప్రభుత్వం వచ్చే budjet కైనా ఈ Second five-year plan లో యెక్కువ ప్రాముఖ్యం యిచ్చి Industrial గా ఆంధ్రదేశాన్ని ముందుకు తీసుకెళ్ళాలని కోరుతూ వున్నాను.

శ్రీకాకుళం జిల్లా 8 సంవత్సరముల క్రితం విడిపోయినప్పటికీ యిప్పటికీ ఆ జిల్లాకు ఒక Headquarter గాని, Headquarters buildings గానీ కట్టకుండా అద్దె బిల్డింగ్సులోనే ఉంచుతున్నారు. ఇప్పటికే ఆంధ్రదేశ Budget deficit Budget అన్నప్పుడు యిండ్లగురించి అద్దెలిచ్చుకొని అనవసరంగా దుబారా ఖర్చులు పెట్టుకోవడం ఏమి శ్రేయస్సు? పైగా ఒక జిల్లా

అంటూ విభజించేటప్పుడు జిల్లాకు తగిన హంగులన్నీ వుండాలి. అప్పుడే జిల్లా తాలూకా రూపము దాని తాలూకా ఔన్నత్యం. ఇప్పటికి శ్రీకాకుళం జిల్లాకు సెషన్ జడ్జి కోర్టు లేదు. కలెక్టరేటు లేదు. D. S. P. Office లేదు. District Magistrate Court లేదు. First Class College కూడా లేదు. వెనకబడ్డ జిల్లాను వెనగ్గానేవుంచి దూరపు జిల్లాను దూరంగానే పెట్టుతుండడం ప్రభుత్వానికి యేమైనా న్యాయంగా వుందా? అని మనవి చేస్తున్నాను. దానిని గురించి మన ముఖ్యమంత్రిగారు తమ సమాధానంలో శ్రీకాకుళంజిల్లా గురించి ప్రత్యేకించి మాట్లాడవలయునని కోరుతూ ఇంతటితో విరమించుతున్నాను.

SRI D. VENKATARAVANAPPA:—అధ్యక్షా! ఈ సమావేశమున మన ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈ Budget ను నేను హృదయపూర్వకముగా బలపరుచుతూ, కొన్ని సూచనలను వారి దృష్టికి తేబోవుచున్నాను. ముఖ్యముగా మనకు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మన ప్రభుత్వం వారు మన దేశఅభ్యుదయమునకై ఎన్నో విధములుగ కృషి చేస్తున్నారు. వ్యవసాయ విషయంలో నైతేనేమి, కర్మాగారములు స్థాపించు విషయంలో నేమి, తిండిపదార్థములు ఎక్కువ ఉత్పత్తిచేసి దేశములో క్షామమును పారద్రోలి ప్రజలను కాపాడిన విషయాల్లోనేమి, దేశానికి, ప్రజలకు ఎక్కువ సహాయపడి పేరు వడసినారు. అయితే మన ముఖ్యమంత్రిగారు నివేదికలో ఒక సలహానిచ్చినారు. ఇప్పటి రోజులు మారాయి. ప్రజలలో గ్రామ అభ్యుదయం విషయమై Village బడులుకాని లేదా చిన్నచిన్న ఆస్పత్రులుకాని కోరడంలేదు. వారు కళాశాలలు, విద్యుచ్ఛక్తి, పాలిటెక్నిక్ మొదలగు విషయములు కోరేటటువంటి పరిస్థితికి వచ్చినారని వారు తెలియజేసినారు. ఈ విషయములో నేను వారితో ఏకీభవించలేక పోతున్నాను. ఎందుకంటే మనదేశము పల్లెలతో కూడినటువంటిది. ముఖ్యముగా వ్యవసాయముపై ఆధారపడినటువంటిది. ఈ వ్యవసాయము జరుగుటకుగాను ప్రజలు అనేకమంది పల్లెలలోనే నివశిస్తున్నారు. ఇట్టి పల్లెలకు సౌకర్యాలు ఏర్పాటుచేసినగాని మనము నిజమైన ప్రజాప్రభుత్వమును స్థాపించినవారముకాము. పల్లెపట్టులలో ఎలాటి అభ్యుదయము కనబడటములేదు. మన గవర్నమెంటువారు చేసినటువంటి పనులన్నియు పట్టణ సీమల్లోనేగాని, లేదా గొప్పగొప్ప నగరవాసులకేగాని, గ్రామసీమవాసులకు యిది ఎంతమాత్రము అనుగుణ్యముగా లేవు. అందుకోసరమై ముఖ్యముగా మనప్రభుత్వము వారు అచ్చటచ్చట పాఠశాలలను ఏర్పాటు చేయడము, పశువులయొక్కయు, ప్రజలయొక్కయు చికిత్సాలయములు ఏర్పాటుచేసి వారికి తగువైన వైద్య సౌకర్యములు కల్పించవలెను. నీటివసతులు లేనటువంటిచోట నీటివసతులు ఏర్పాటుచేయాలి. ముఖ్యముగా అనంతపురం జిల్లా ఎలాంటి పెద్ద ప్రాజెక్టులు

లేక నిరంతరము బీదరికంగావుండె జిల్లా. అనేకములైన చెరువులు, కట్టుకాలువలు తెగిపోయి చాల హీనదశలో వుంటూవున్నాయి. కేవలము వర్షాధారముపై ప్రజలందరు ఆధారపడి వుండుటవలన వారి జీవనము నిండా కష్టముగాయున్నది. అందువల్ల ఈ జిల్లాలో పాడుపడినటువంటి చెరువులు వగైరాలకు మరమ్మతు చేయించి గ్రామ ప్రజలకు ఎక్కువ సౌకర్యములు కలుగజేయగలరని వారిని కోరుచున్నాను. మూడవదేమిటంటే, మన ప్రజాప్రభుత్వము సోషలిస్టు సమాజమునకు దారితీయుచున్నదని యిది ఏకొద్ది సంవత్సరములలో అంటే 20 లేక 25 సంవత్సరములలో నిదానముగా అటువంటి సమాజము ఏర్పడగలదని మంత్రిగారు ఉదహరించినారు. ఇది వాస్తవము. ఎందుకంటే ఈనాడు వారు చేసినటువంటి పన్నులు Graded Taxation, Income-Tax, Surcharge duties వీటిని పరిశీలించినట్లయితే బీద ప్రజలకును, గొప్ప భూస్వాములకును మధ్యగల తేడాను క్రమేపిఒకఅందుబాటుకు తెచ్చేటట్టుగా మనకు కనబడుతున్నది. అయితే మన కమ్యూనిస్టు సోదరులు ఈ విషయమై అంత తృప్తి పడక యిప్పటిలోనే యింత త్వరలోనే ఈ Socialistic Pattern of Society ని స్థాపింపబడలేదని వారు ఆగ్రహముతో వున్నారు. కాని యింత త్వరలో యిట్టి పరిస్థితికి పూనుకున్న యెడల ప్రజల్లో ఆందోళన అల్లకల్లోలములు చెలరేగి లేనట్టి అనర్థములకు మన దేశము గురి అగును అని నేను తలంచుతున్నాను. అట్లా కాకుండా మన భారత ప్రధాని ప్రపంచ శాంతిదూత అని పేరుగణించుకొన్న మన జవహరలాల్ నెహ్రూగారు ఈ ఉద్యమాన్ని మందగమనంతో సాధించు చున్నందుకు వారికి ఎంతైనా జోహారులు అర్పించు చున్నాను. ఈ వాణిజ్య పంటల విషయంలో చెరుకు ఉత్పత్తి దారులకు నిండ దెబ్బగా ఉన్నది. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా పడినప్పటికి ఎందుచేతనో పంట అంత సమృద్ధిగాలేదు. అయితే చెరుకుబెల్లం చేసే పద్ధతికూడా ఎక్కువ విలువైనది, నిండాప్రయాస అయినది. దానికి తగిన market లేకపోవటం మాత్రమేకాక ప్రభుత్వంవారు వీటిపై పన్ను ఎక్కువగా విధించడం చెరుకు పంట దారులకు ఒక విధమైన జుగుప్స నిస్పృహ కలిగించుచున్నది. ప్రభుత్వంవారు ధరలపెంపకానికి ప్రోత్సాహముకలిగిస్తారని కోరుతున్నాను N.E.S. Blocks విషయం తీసుకుంటే దురదృష్టవశాత్తు మంత్రిగారు ఇక్కడలేకున్నారు. వాటిని స్థాపించే విషయంలో contiguity observe చెస్తామని చెప్పారు. అయితే మా హిందూపురం తాలూకా గోరంట్ల చిన ముత్తూరు ఫిర్కాలలో ఒక ప్రక్కన హిందూపురం వారికి మరొక ప్రక్క పెనుగొండ తాలూకాకు సంబంధించిన రొద్దం ఫిర్కాలోను కదిరి మొదలగుచోట్ల స్థాపించినారు కాని మా ఫిర్కాలు వదలినారు. రాబోవు ఆగస్టు నెలలో 50 N.E.S. Blocks ఏర్పాటు చేస్తారని విన్నాము. అప్పుడైనా వాటిని తప్పక ఏర్పా చేస్తారని ఆశిస్తున్నాను. నేడు మనం పల్లెటూళ్లను

బాగుచేసి పలువిధాలైన సౌకర్యాలు కలుగచేసినకాని మనం నిజమైన ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించినవారము కాము. అట్లాకానిచొ ప్రజలలో నిస్పృహ కలిగి ముందు ప్రభుత్వానికి లోటుబడి ఎక్కువ తొందరకు కారణం అవుతుంది అని వారికి తెలియజేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

SRI P. GOPALU REDDI:— అధ్యక్షా! ముఖ్య మంత్రిగారు ప్రవేశపెట్టిన Budget నూతనమైన సూత్రాలతో రాష్ట్ర ఆదాయాన్ని అధిక పరచడానికి మార్గాలువిశేషంగా కనబడకపోయినాప్రస్తుతంవుండే పరిస్థితులలో ఇంతకుపైగా అభినందనీయమైన Budget తయారుచేయలేని పరిస్థితులలో బహుశా వారు మనఅందరి ఆమోదం ఉండేట్లా సూచిస్తూ కొన్ని అంశాలలో మాత్రం కొంత అభివృద్ధి కలుగజేసినందుకు వారిని నేను అభినందిస్తున్నాను. అయితే యీ బడ్జెటు సమావేశంలో మొదట మన సభ్యులు వారి చెరువు, వారి ఆనకట్ట అని మాత్రమేగాక general discussion లో అందరము కూడా ప్రభుత్వం గడచిన సంవత్సరం చేసినటువంటి కార్యాలలో సభ్యులు తిరిగి హెచ్చరిస్తూ తిరిగి సూచిస్తూ వచ్చిన విధానాలను బట్టి రాబోయే సంవత్సరంలో జరుపుకోవలసిన పద్ధతులు వాటినిఆచరణకు తేవలసినపద్ధతులు మొదట ప్రభుత్వానికి తెలియజేయవలసి ఉంటుంది. అదే Budget మీద General discussion సిద్ధాంతం అని నేను నమ్ముచున్నాను. కొంతమంది మిత్రులు ఆతురతతో మరల చెప్పుకోడానికి అవకాశం ఉంటుందో, ఉండదో అని తమ చెరువు విషయం మరచిపోతామనో కొంత చర్చలు జరగడం మన సభకు ఉపయోగంలేదని అభిప్రాయపడుతున్నాను. మొదటగా కొత్త పన్నుల విషయం ప్రధానంగా ఉండడం రాబోయే సంవత్సరములో మన రాష్ట్ర ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోడానికి కావలసిన ఏర్పాట్లకు ఏదైనా కొత్త విధానాలు సూచించి తద్వారా ఏదైనా అధిక ఆదాయం పొందడానికి మార్గాలు సూచించడం అలవాటు. అయితే ఇటీవల మనం కొన్ని పన్నులు విధించిన కారణం చేత పన్నులు ఈ పరిస్థితిలో సూచించబడలేదు. ఆదాయం, వ్యయం రెండూ చూస్తే గత సంవత్సరంకన్న ఈ సంవత్సరం ఏ మాత్రం మేలుగాలేని పరిస్థితులలో ఉన్నాయి. అధిక అభివృద్ధి తలంపువున్న ప్రభుత్వాలు deficit బడ్జట్టు తయారు చేయగలుగుతాయి. ఆంధ్ర రాష్ట్రం మాత్రమే ఈ ప్రకారం Deficit Budget తయారుచేసిన మనం అనుకోవలసిన ప్రమేయంలేదు. ఈ సందర్భములో కొన్ని విషయాలు వ్యవసాయానికి, కొన్ని చదువుకు గాని, విశేషంగా దోహదం కల్పించడానికి ప్రత్యేకించబడిన పద్దులు అభినందనీయాలు. ఏ విషయములోను మన ప్రజలకు నేడు కలిగిన కోరికలన్నీ ఒకే సమయములో తీరిపోగలుగుతాయని మనం భావించడం సాధ్యంకాని విషయం. ముఖ్య మంత్రిగారు చెప్పినట్లు ఈనాడు ప్రజలనుంచి వచ్చే కోరికలు సామాన్యమైనవికాక—స్కూలు, రోడ్డు, బావి అనికాక—కాలేజి, Industries, చెరుకు ఫ్యాక్టరి ఇటువంటి పద్ధతిలో కోరికలు పెరిగిపోతున్నాయి. దీనికి కొంతమంది వేరేభావంతో అర్థం చేసుకున్నారు. ఈనాడు

చిన్న బావుల విషయం కలెక్టరుకో, R.D.O. కో సంప్రదిస్తే జరిగిపోయే విషయాలుగా పరిణమిస్తున్నాయి. ఏ చెరుకు Factory కో, Industrial Research Institute కో, పెద్ద ఆసుపత్రికో ప్రభుత్వాన్ని కోరవలసి ఉంటుంది. అటువంటి పెద్ద విషయాలు ప్రభుత్వస్థాయిలో జరుగవలసినవి. ఆ పద్ధతిని మనం సభలో మనవిచేస్తే ప్రభుత్వానికి తగిన సలహా యిచ్చిన వారంఅవుతాము. ఈ సంవత్సర కాలంలో మనమందరమూ అప్పుడప్పుడు తెలుపుతున్న విషయాలలో గ్రామ ఉద్యోగుల జీతాలను గురించి అనేక పర్యాయాలు చెప్పినాము. ప్రభుత్వం ఆలోచిస్తున్నది అని చెబుతున్నారే కాని ఆ విషయమై ఖచ్చితంగా రేపురాబోయే ఫసలీనుంచి అయినా వారికి జీతాలు రైత్వారీలో ఉండే వారితో సమానంగా అయినా జమీందారీ గ్రామాలలో ఉండే ఉద్యోగస్తులకు ఇస్తామని సూచనగానైనా ఈ బడ్జటులో కనిపించ నందుకు విచారంగా ఉన్నది. 5, 6 సంవత్సరాలైన తీసుకున్నప్పటికి యీ ప్రాంతాల్లో ఖచ్చితమైన హామి యివ్వకపోతే వారి కష్టాలను మనం ఏమాత్రం కూడా ప్రభుత్వం దృష్టికి తెచ్చినా గమనించలేదని అనుకోవడంలో అతిశ యోక్తి ఏమాత్రం ఉండదు. రాబోయే సంవత్సరానికి అయినా వారికి కనీస జీతాలను యివ్వడానికి ఏర్పాట్లు చేస్తారని దానికి కావలసిన Provision కు వీలుగా తయారుచేయవలసిందని మనవిచేస్తున్నాను. జిల్లా బోర్డులు ఈనాటికి Special Officers చేతిలోవుండి బాగుపడే పరిస్థితులలోలేవు. Special Officers కాకుండా Direct Elections పెట్టడానికి కొన్ని లక్షల రూపా యలు అవుతుంది. అందుచేత Special Officers ద్వారానే జిల్లాబోర్డులను పరిపాలిస్తే బాగుంటుందనే ఉద్దేశంతో Elections లేకుండా మనంఅందరం ఎంత అందోళనచేసినా Special Officers క్రిందనే ఉంచారు. జిల్లా బోర్డు రోడ్లన్నీ ప్రత్యేక దృష్టితో చూచినట్టు కనిపిస్తుంది. జిల్లా బోర్డు రోడ్డు అయినా, పంచాయితీ రోడ్డు అయినా, Highways అయినా అన్నీ ప్రజలదగ్గరనుంచి వచ్చిన డబ్బుతో వేయబడిన రోడ్లనే విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకొనివస్తు న్నాను.

రోడ్లు చెడిపోయినా, వాటిని మరమ్మతులు చేయకుండా వుండటంవల్ల ప్రజలవద్ద వసూలుచేసిన డబ్బు వృథాగా పోయిందనే విషయాన్ని ప్రభు త్వమువారు గుర్తించి, చెడిపోకుండావున్నప్పుడే పరిస్థితుల్లో ఉండేట్లుచేయుటకు జిల్లా బోర్డులకు తగినటువంటి ద్రవ్య సహాయము చేస్తారని ఆశిస్తున్నాను. చాలా ధనం ఖర్చుపెట్టి ప్రణాళికల అభివృద్ధిని మనము ఏ విధంగా చేస్తు న్నామో, ఆవిధంగా జిల్లా బోర్డులవారు ఆ ప్రాంతీయ ప్రజలవద్దనుంచి 100కి 25 వంతుల Contribution తీసుకుంటే, 100 కి 50 వంతులు ప్రభుత్వం వారు ఇవ్వగలిగితే అన్ని రోడ్లు బాగుచేసుకోవడానికి అవకాశం ఉంటుంద నెన్ని ప్రభుత్వము వారిక ఒక సలహా ఇస్తున్నాను. దీనిని వారు పాటిస్తారని ఆశిస్తునాను.

ఈ నాడు ప్రాథమిక విద్యావిధానం డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ల చేతులలో పెట్టబడి ఉన్నది. దీనిని అజ్మాయిషీచేసేవారు, వారు ఒక్కరే తప్ప ఇంకె వ్వరూలేరు. దాని మీద అజ్మాయిషీకొరకు, ఒక non-official సంఘమును జిల్లాకు ఒకటిగా, తాలూకాకు ఒకటిగావేస్తే ఈవిద్యావిధానం బాగుపడుతుందనే అభిప్రాయం సభ్యులందరుకూడా చెప్పవలసిన విషయమే. తాలూకా బోర్డులు అంతరించిననాడే ప్రాథమిక విధ్యావిధానమునకు చేటు కలిగిందని ఈ దినం చెప్పక తప్పదు. తాలూకా బోర్డులు పోయిన తరువాత కొంత కాలము జిల్లా బోర్డుల అధ్వర్యము క్రింద ఉన్నారు. అవి పోయిన తరువాత special officers వచ్చారు. వారు వచ్చిన తరువాత తనిఖీచేయడానికి అధికారిలేనప్పుడు, ప్రత్యేక మనిషిలేనప్పుడు రైతు మెత్తనైతే గుణ్ణం తన ఇష్టము వచ్చినట్లు పోతుందనే విధంగా ఈ ఎలిమెంటరీ పాఠశాలల వ్యవ హారం జరుగు తున్నది.

చిత్తూరు జిల్లాకు సరియైన నీటి వనరులులేవు. అక్కడ చిన్న చిన్న నదులు 2, 3 మాత్రమే ఉన్నాయి. అందుల్లో వర్షములు కురిసినప్పుడు మాత్రమే నీరు పారుతూ ఉంటుంది. అటువంటి పరిస్థితులలో ప్రభుత్వం వారు ఈ జిల్లాకు నందికొండనుంచిగాని, తుంగభద్రనుంచిగాని, గోదావరి నుంచిగాని, ఈ నాటికి, ఈ తరానికికూడా నీరు తేగలిగే అవకాశాలులేవనీ విషయం ప్రభుత్వానికికూడా తెలుసును. అక్కడ విధ్యుచ్ఛక్తి నీరుతోడే బావులవల్ల, దిగుడు బావులవల్ల, సేద్యం చేస్తున్నారు. ఆ ప్రాంతానికి విధ్యుచ్ఛక్తి ఇస్తాము, ఇస్తాము అని చెబుతున్నారేకాని, అది ఇంతవరకు జరుగ లేదు. ఈ వాదన సక్రమమైనటువంటిదికాదని నేను ఈ నాడు ధృడంగా చెప్పగలను. ఈ వాదన మద్రాసు ప్రభుత్వకాలంనుంచికూడా వస్తున్నది. అనవసరంగా వ్యక్తులపరంగా స్కీములు తయారుచేసి ప్రభుత్వ డబ్బును లక్షల కొద్ది ఖర్చుపెట్టడం జరుగుతున్నది. ఈ నాడు చిత్తూరు జిల్లాలో వేసిన స్కీములలో ఎన్ని remunerative గా ఉన్నాయి? ఎన్ని remunerative గా లేకుండా ఉండే పరిస్థితులలో execute చేయబడి నాయో గమనిస్తే తెలుతుంది.

పంచాయితీలలో ఏ ఐదు మందో ఇండ్లకు లైట్లు పెట్టుకుంటే విధ్యుచ్ఛక్తి ఇచ్చారు. 350 పంపులు వేసుకుంటామని lines ఇవ్వమంటే అది unremunerative అని చెబుతున్నారు. ఇటువంటి స్కీములు అన్నీవేస్తే పంచాయితీ బోర్డులలో లైట్లు వెలుగుతుంటే ఇది ఏ విధంగా unremunerative కాదో విధ్యుచ్ఛక్తి శాఖామంత్రిగారు విశదపరిస్తే సంతోషపడుతాము. ఇక 4 యేండ్లు తరువాత అయినాకూడా మా గ్రామాలకు రాగలిగినవి మేము సంతోషంగా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని మనవి చేస్తున్నాను.

Sri G. NAGESWARA RAO—అధ్యక్షా! మన ముఖ్య మంత్రి గారు ప్రతిపాదించిన ఈ బడ్జెటును నేను బలపరచలేకుండా ఉన్నాను. ముఖ్యంగా మన రాష్ట్ర జనాభాలో మెజారిటీగావుండే క్రింది తరగతి ప్రజానీకమునకుగాను ఈ బడ్జెటులో ఏ మొత్తముకూడా కేటాయించక పోవడము అనేది జరిగింది. ఈ క్రింది తరగతి ప్రజానీకంలో ఉండేవారు ముఖ్యంగా వ్యవసాయ కూలీలు వారికి లేని పరిస్థితులు కలిగినప్పుడు, పనులు కల్పించుటకుగాని చిన్న చిన్న అప్పులుయిచ్చే సౌకర్యాలు కలుగజేయుటకు గాని ఏమీ కేటాయించలేదు. రోజువారీ కూలీ చేసుకొనేవాళ్లకు సంవత్సరములో ఏ 4, 5 మాసములో పనిదొరికి, తరువాత పనులుదొరకక పస్తులు పడుతు బాధపడుతూ ఉంటారు. అటువంటి వారికి పనులు కల్పించే నిమిత్తం ఎటువంటి మొత్తమును కేటాయించలేదు. ఈ వ్యవసాయ కూలీలకు సంబంధించిన సమస్యలకు దేనికికూడా ప్రభుత్వంవారు ప్రాధాన్యత ఇవ్వలేదు. ఉదా.—కూలి రేటును రు1-8-0 నిర్ణయించామని ప్రభుత్వంవారు చెప్పారు. దీనిని 12 జిల్లాలలో ఏ 14 గ్రామలలోనో అమలు జరుపుతున్నామని చెప్పింది. అది ఇప్పటికి 7, 8 మాసముల క్రింద చెప్పడం జరిగింది. ఆ రేటును ఎంతవరకు Implement చేసినారో తెలియచేయలేదు. ఈ వెనుకబడిన 14 గ్రామాల్లో శ్రీకాకుళం, విశాఖపట్టణం, చిత్తూరు జిల్లాలలోను, వ్యవసాయం అంటే తెలియని ప్రాంతాలలోను, ఆర్థిక పరిస్థితులు వెనుకబడిఉన్న ప్రాంతాలలోను వున్నాయి. ఇటువంటి గ్రామాల్లో రూ 1-8-0 కూలి రేటు అనేది Implement చేస్తున్నామని ప్రభుత్వం చెప్పింది. అసలు దానిని ఎంతవరకు Implement చేశారో, దానిని ఎంతవరకు ఇవ్వగలిగారో, అసలు వ్యవసాయ కూలీల యొక్క పరిస్థితులు ఏమిటో, మీరు ఎంతవరకు తెలుసుకున్నారు? అనే విషయాలు తెలియచేయలేదు. గతములో దీనిని డెల్టా గ్రామాల్లో అమలు జరపాలని చెప్పాము. కాని డెల్టా గ్రామాల్లో ఎందుకు అమలు జరుపలేదో బడ్జెటు ఉపన్యాసంలో వస్తుందని అనుకున్నాను, కాని రాలేదు. ఇకనైనా తగిన చర్య తీసుకొని కూలీల కనీస వేతనం రోజుకు రూ 1-8-0 ను డెల్టా తాలూకాల్లో వెంటనే అమలు జరుపాలని కోరుతున్నాను.

బంజరు భూములనుగురించి ఈ అసెంబ్లీ గతంలో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. కాని pass అయినా దానికి వ్యతిరేకంగా ప్రభుత్వమువారు కొన్ని G.O. లను సృష్టించి అభ్యంతరము లేని పొరంబోకులను బంజరు భూములను వ్యవసాయ కూలీలకు, సాగుదార్లకు దక్కకుండావుండే పాలసీని (policy) ప్రభుత్వము అవలంభించినది. అభ్యంతరము లేని బంజర్లను, పొరంబోకులను, వ్యవసాయ కూలీలకు, పేద ప్రజానీకానికి ఉచితంగా పంచిపెట్టకుండా, రాజకీయ బాధితులని పేరు చెప్పి 1942

నుండే సాగుచేసుకుంటున్నా కూడ, వాటికి అధికంగా పెనాలిటీలు కట్టి అనేక ఇబ్బందులకు గురిచేసి తుదకు ఆ భూములనుండి వాళ్లను తొలగించి రాజకీయబాధితులకు కట్టబెడుతున్నారు. అయితే రాజకీయ బాధితులకు భూములు ఇవ్వవద్దని మేము చెప్పడములేదు. వారు పేద వారు అయివుండి వుంటే అటువంటి రాజకీయ బాధితులకు తప్పకుండా ఎవరూ ఆక్రమించుకోకుండా ఉన్న భూములు ఏమైనాఉంటే ఇవ్వవచ్చునని చెబుతున్నాము. ఎంతో కష్టపడి, పేద ప్రజానీకం సాగుచేసుకుంటున్నటువంటి భూములను రాజకీయ బాధితులకు ఇవ్వడము అనే పాలసీని ప్రభుత్వం అమలు జరుపుతున్నంత కాలము ఇది ప్రజానీకంలో ఒక మండే సమస్యగాను, ఒక పెద్ద అసంతృప్తిచెందే సమస్యగాను వుండిపోతుంది. అందువల్ల ఈ విషయంలో ప్రభుత్వంవారు తగిన చర్యను వెంటనే తీసుకోవాలని కోరుచున్నాను.

మొన్న సంజీవరెడ్డిగారు నేను అడిగిన ఒక ఉపప్రశ్నకు సమాధానం చెపుతూ అసలు సాగుచేసేవాళ్లని యెవర్నీకూడా తొలగించడంలేదని, అటువంటి కేసు లేమైనావుంటే చూపించమని చాలాకోపంగా మాట్లాడారు. నిజంగా చూస్తే రొంపేరులో కొన్ని వందలనుందిని తొలగించినది. అసలు వాళ్లు 1942 వ సం॥ నుంచీ సాగుచేస్తున్న సాగుదారులు. అదేవిధంగా అన్నితాలూకాల్లోనూ కూడా వందలాది ఉదాహరణలున్నాయి. ఈ రోజున సాగుదార్లను తొలగించి రాజకీయ బాధితులకు యిచ్చిన ఉదాహరణలు కొద్దిగా చెబుతాను. రాజోలు తాలూకా అంతర్వేదికసప F.L.C. సొసైటీ సాగుచేస్తూన్న 226 ఎకరాలలో 158 ఎకరాలు, అమలాపురం తాలూకా నిమ్మకాయల కొత్తపల్లిలో హరిజన సొసైటీ చేస్తూన్న 75 ఎకరాలు, నర్సాపురం తాలూకా లింగన బోయినచెర్లలో పూజీ గీతపనివారు చేసుకుంటూన్న 50 ఎకరాలు రాజకీయ బాధితులకు యిచ్చారు. నూజివీడు తాలూకా రేమిల్లిలో హరిజనులు చేసుకుంటూన్న 120 ఎకరాలను రాజకీయబాధితులకు యివ్వడానికి ప్రయత్నం చేస్తూంది. అందుచేత యిప్పుడు సంజీవరెడ్డిగారు చెప్తున్నది నిజంకాదు. కనుక ఆ policy ని ప్రభుత్వం సవరించుకోకపోతే యీ పేద ప్రజానీకానికి చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. వాళ్ళను ఏ మాత్రంకూడా సంతోషపర్చలేరు. అందుచేత వేరే ఖాళీగావుండే భూములను వాళ్లు నిజంగా పేద రాజకీయబాధితులైతే యివ్వవచ్చును. ఈనాడు ప్రభుత్వం అవలంభించే విధానం యేమిటంటే పొరంబోకు (Porambokes) భూములను హరిజనులకు, పేదవారికి అయితే యివ్వకపోడం, అదే సర్వే నంబరుగల 'భూమిని రాజకీయబాధితులకైతే నిరభ్యంతరంగా యిచ్చెయ్యడం. దీనికి కొత్తపేట తాలూకా గంటిబంజరులాంటి ఉదాహరణలు ఎన్నోవున్నాయి. పేద ప్రజలకు అభ్యంతరమనిచెప్పి రాజకీయబాధితులకు యిచ్చే policy మార్చుకోవాలి. ఇండ్ల స్థలాల విషయంలో ఈ స్కీము 1952 లో అమల్లోకి వచ్చింది. ఈ నాల్గు సం॥ లోపున శ్రీకాకుళం జిల్లాలో 300 స్థలాలిచ్చామని లచ్చన్నగారు చెప్పారు. ఇది ఎంతో ఆశ్చర్యాన్ని కల్గజేస్తోంది. అయితే అప్పటినుండి

యింతవరకు ఆ జిల్లాకు కేటాయించిన మొత్తమెంతో చెప్పలేదు. ఈ విధంగాచూస్తే యీ రోజున యిండ్ల స్థలాల విషయంగురించి యెంత అందోళన జరుగుతున్నదో, ఎన్ని petitions వున్నాయో, ఎన్ని enquiries జరిపినారో, ఎన్ని గ్రాంటుచేసినారో చెప్పలేదు గ్రాంటు చేసిన వాటిల్లో నూటికి 10 కేసులుకూడ equire చేయడంలేదు. అవి ఆగిపోయి అలాగే వున్నాయి. అందుచేత యిండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ఏమీ శ్రద్ధ తీసుకోలేదు. ఆందోళన అందోళనగానే వుండిపోయింది. 1952 వ సం॥ నుంచీకూడా గోదావరి లంక భూముల విషయంలో అసెంబ్లీలో ఒకే ధోరణిలో అందోళన జరుగుతూనేవుంది. అయినప్పటికీ దీనినిగురించి గత మంత్రివర్గంగాని, యిప్పటి మంత్రివర్గంగాని యే విధమైన శ్రద్ధ తీసుకోలేదు. ఈ labour Co-operative Societies లో హరిజనులు, వెనుకబడిన తరగతులవారు వున్నారు. ఈ లంక భూములను మొదటినుంచీ యీ పేదవాళ్లే బాగు చేశారు. ఈ లంక భూములను వీళ్లకే నామమాత్రపు lease కి యివ్వాలని అనేకమంది సభ్యులు అసెంబ్లీలో చెపుతున్నారు. అయినప్పటికీ వినలేదు. పాటకు పెట్టడం యే భూస్వామికో కట్టిపెట్టడం జరుగుతోంది. దానికి 3 సంవత్సరముల సగటు రేటు అనిచెప్పి ఒక విధానం అవలంభిస్తూ ఆ సగటు రేటు యిస్తేనే labour Societies కు యీ భూములిస్తామని, సగటు రేటు యివ్వకపోతే పాటకు పెడతామని చెపుతూంది. ఈ భూములను పాటకుపెట్టే విధానాన్ని ప్రభుత్వం యింతవరకు అవలంభిస్తూనేవుంది ఆ కారణంగా సగటు రేటు యెక్కువగుటవలన Society లు ఈ భూములను తీసికొనలేక పోతున్నవి. అవి పాటకు పెట్టడంవల్ల భూస్వాములతో వెనుకబడిన తరగతులవారు, హరిజనులు పోటీపడలేక లంకలు పోగొట్టుకుంటున్నారు. హరిజనులమీద ప్రభుత్వానికి నిజంగా దృష్టి వున్నట్లయితే, నిజంగా హరిజనులను అభివృద్ధి చేయాలనివుంటే లంక భూములన్నిటినీ కూడా నామమాత్రం రేటు పెట్టి పేదప్రజానీకానికి (Society లకు) lease కి యివ్వాలి. ఎకరానికి రూ 25 ల లోపు రేట్లు పెట్టి, ఈ Labour Society లకు lease కిచ్చే పద్ధతి ప్రభుత్వం అవలంభించాలని మేము కోరుతూ వున్నాం. ఈ విధానము ప్రభుత్వం అవలంభిస్తే లేబరు సొసైటీలు లంక భూములను చేసుకోడానికి వీలౌతుంది. ఎకరానికి 25 రూపాయలలోపు కాకుండా ఎకరానికి రూ 250, 270 లు రేటు సెస్సులతో కలుపుకుని యీ రేటు శిస్తు, యీ పేదవాళ్లు శిస్తు చెల్లించవలసి వస్తూంది. చెల్లించకపోయినట్లయితే ఆ యింట్లోవుండే ఆస్తులన్నీ వేలము వేసుకుని ప్రభుత్వం పట్టుకుపోతుంది. అందుచేత యేమిటంటే క్రింది తరగతులకు చెందిన ప్రజానీకానికి యే సమస్యలోనూకూడా ప్రభుత్వం ప్రాముఖ్యత చూపలేదు. చూపదలచుకోలేదన్నట్లుకూడా నాకు అర్థమౌతోంది. అందుచేత ఈ లంక భూముల విషయంలో మూడవ వంతు భూమిని పచ్చుగడ్డికిగాను, దూడలను మేపుకోడానికి భూస్వాములకు మినహాయిస్తూ ఒక G.O. చేశారు. ఇది యెంతమాత్రం సరికాదు. ఆ G.O. ను రద్దుచేసి ఆ 3 వ వంతునుకూడా

సొసైటీలకు యివ్వాలని మేము కోరుతున్నాము. పాటకు పెట్టిన లంకలలో పుగాకు మొదలైన వ్యాపారపంటలు పండించుకొనుటకు అవకాశమున్నది. కాని, అదే భూమిని యే Labour Society కో lease కి యిస్తే వ్యాపార పంటను పండించుకోకూడదు. వాళ్లు పండించినట్లయితే 3 వ వంతు వ్యాపారపన్ను (Commercial Tax) అదనంగా విధిస్తున్నారు. అందు చేత యిదిచాలా అన్యాయం. పాటకుపెట్టిన లంకల్లో యే విధమైన అవకా శంవుందో lease కిచ్చే లంకలోకూడా అదే అవకాశాన్ని కలుగజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. హరిజనుల విషయం తీసుకుందాము. గత సంవత్సరం మొత్తంకంటె వెనుకబడిన తరగతులవార్కి యీ సంవత్సరం కొంత మొత్తాన్ని యెక్కువ చేశారు. అదేవిధంగా criminal tribes కి కూడా కొంత మొత్తాన్ని యెక్కువ చేశారు. ఇందుకు చాలా సంతోషమే కాని హరిజనులకు (Schedule కులాలకు) గత సంవత్సరం కేటాయించిన మొత్తంనుండి 1,62,900 రూపాయలు యీ బడ్జెట్‌నుంచి తగించారు. హరి జనులు అంటరానివాళ్లని, వాళ్లను అభివృద్ధి చేయాలని చెబుతూ వాళ్ల అభి వృద్ధికోసం కంకణం కట్టుకున్నామని బడ్జట్‌లో యింత మొత్తాన్ని తగ్గిం చివేసింది. అనగా Scholarships స్కూలింగు విషయంలో గత సంవ త్సరం 9,90,000 రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం ఆ మొత్తం నుండి 41,000 రూపాయలు తగ్గించింది. ఇండ్ల స్థలాల విషయంలో గత సంవత్సరం 2 లక్షల 60 వేలు వుంటే యీ సంవత్సరం 60,000 రూపా యలు తగ్గించింది. ఇంతకుముందు ఉచితంగా యిండ్లస్థలాలు యివ్వాలని pass అయితే ఈరోజున (half the cost) సగం ఖరీదు భరించాలని ఈ బడ్జట్‌లో పెట్టారు. ఇది హరిజనులపట్ల చాలా అన్యాయం. అదే విధంగా పాఠశాలల నిర్మాణం, మరమ్మత్తులకోసం 49,700 రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం 10,000 రూపాయలు తగ్గించారు. మంచినీటి బావుల, మార్గాలు(Pathways) స్మశానాలు మొదలైనవాటి నిర్మాణమరమ్మతులకోసం గత సంవత్సరం 3,68,700 రూపాయలు కేటాయిస్తే యీ సంవత్సరం 68,700 రూపాయలు తగ్గించారు. అందుచేత తగ్గించిన మొత్తాన్ని బడ్జట్‌లో మళ్ళీ చేర్చాలని కోరుతున్నాను. 1953 వ సంవత్సరంలో గోదావరికి విపరీతమైన వరదలు వచ్చాయి. ఈ వరదలవల్ల ఉభయగోదావరి జిల్లాలలోనూ అనేక తాలూకాలలోని ప్రజలకు చాలా నష్టముకలిగింది. ఈ నష్టపడిన ప్రజలకు ప్రభుత్వం కొన్ని అప్పులు యిచ్చినమాట నిజమే. ఆ అప్పులను వసూలు చేయడానికి ప్రభుత్వం యిప్పుడు పూనుకుంది. మార్చి నెలాఖరులోపుగా రెండు వాయిదాలుగా యీ అప్పు తీర్చాలని లేకపోతే జప్తు చేస్తామనిచెప్పి నోటీసులుకూడా జారీచేసినట్లు తెలుస్తుంది. ఆ అప్పులను ప్రభుత్వం యీ నాడు వసూలుచేయడం అంటే వాళ్లను అధోగతిపాలు చెయ్యడం అన్నమాట. ఆ అప్పులను యిప్పుడు వసూలు చేయకుండా కొంత కాలం ఆగాలని కోరు తున్నాను. కౌలుదార్ల చట్టాన్ని తీసుకొనివస్తామని, ఆ బిల్లు త్వరలోనే పవేశపెడతామని రెవిన్యూ మంత్రిగారు పదేపదే చెప్తున్నారు. కాని యింత

వరకు అటువంటిదేమీ లేదు. అనేక మంది కౌలుదార్లు యీ బిల్లు యెప్పుడు వస్తుందని శాసనసభ్యులను అడుగుతున్నారు. ఎంతో మంది భూములనుంచి తొలగించబడ్డం, కోర్టులకు యీడ్వబడటం జరుగు తున్నాది. కౌలు రైతుల బిల్లు తెస్తామని అప్పుడే రెండు మూడు సంవత్సరాలనుంచి అంటున్నారు. ఇది జరుగకపోవడంవల్ల భూస్వాములైనయినాందార్లకు లాభము చేయడము, పేదప్రజలను బాధపెట్టడము జరుగుతోంది. అందుచేత వెంటనే ఈ కౌలు రైతులకు రక్షణనైనా కలుగజేయడానికి ఒక ordinance నైనా జారీచేయాలని కోరుతున్నాను. ఈ బడ్జట్‌లో క్రింది తరగతుల్లో మెజారిటీగావున్న పేదప్రజానీకానికి యే విధమయిన సహకారం లేదు. అందుచేత ఈ బడ్జట్‌ను నేను బలపర్చలేక పోతున్నాను.

SRI P. SURYANARAYANA :—అధ్యక్షా ! Government of India వారు national Highways క్రింద గ్రాంటు చేసినప్పటికీకూడా ఈగ్రాంటును శ్రీకాకుళం జిల్లాకి వినియోగపర్చడంలేదు. శ్రీకాకుళంనుండి ఆముదాలవలస రైల్వే స్టేషనుకు 8 మైళ్ళ దూరముంది. ఆ రోడ్డును చాలా సంవత్సరాలక్రిందట సగంవరకు వేయడం జరిగింది. తారు రోడ్డైనా యింత వరకూ వేయించలేదు. అక్కడక్కడ మూడు మైళ్లు మట్టుకు sample రోడ్లు వేస్తున్నారు. మన మంత్రులు కర్నూలునుంచి శ్రీకాకుళం వచ్చేటప్పుడు మైలు దిగివస్తున్నారు. వారు చూసేవుంటారుకూడా. మంత్రులు శ్రీకాకుళంలో జిల్లా యావత్తూ తిరుగుతున్నారు. అదంతా దూండురాయేగాని, తారు రోడ్డుగాని, సిమెంటు రోడ్డుగాని ఏమీలేదు. వారికి యిదంతా తెలిసినప్పటికీ శ్రద్ధవహించి వేయించుటలేదు. తతిమ్మా ప్రాంతాల్లో ఎక్కడచూచినా తారు రోడ్లు, సిమెంటురోడ్లు అయివున్నాయి. ఇప్పుడైనాసరే మంత్రులు గమనించి రోడ్లు వేయించాలని మనవిచేస్తున్నాను. వెనుకబడిన శ్రీకాకుళం జిల్లాను అలా వుంచేయడం మంచిదికాదని నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను. అందుచేత యిప్పటికైనను మంత్రులు గమనించి వెనుకబడిన శ్రీకాకుళం జిల్లా ఒక్కదానినే అలా వుంచివేయడం మంచిదిగాదని వారికి తెలియజేస్తున్నాను. శ్రీకాకుళం జిల్లాలో అనేక వేల గ్రామాలు వున్నాయి. ఆ వేల గ్రామాలకు నేటివరకు రోడ్లు లేవు. సరికదా కొన్ని గ్రామాలకు దారులుకూడా లేవు. దారులు వుంటే మార్గాలు రైతులు అయితేనేమి, భూములు కలవారు అయితేనేమి భూములు కలిపివేసి దారులు లేకుండా గట్లమీదనుంచే నడుస్తున్నారు. ప్రభుత్వం గమనించి వెంటనే , Collector కు Strict instructions యిచ్చి సర్వే చేయించి రోడ్లు వేయించవలెనని కోరుతున్నాను. గౌరవనీయులైన మంత్రిగారు వాటిని చూచి నేటికి 6 సంవత్సరములైనది. మేము వచ్చినపుడెల్ల చెప్పగా budget లో 8 లక్షల రూపాయలు దయచేయించారు. ఆ 8 లక్షల రూపాయలు సరస్వతీ కటాక్షమేగాని ధనరూపంలో యిప్పటి వరకు ఖర్చు కాలేదు. Revenue మంత్రిగారు యిక్కడకు వచ్చినపుడు 6లక్షల రూపాయలు వచ్చేఏటికి budget లో provide చేశాము, అది తప్పకుండా

ఖర్చు అయ్యేటట్లు చూస్తామని చెప్పారు. సుమారు నాలుగు మాసాల క్రిందట గౌరవనీయులైన ప్రధాన మంత్రిగారు శ్రీకాకుళంకు వచ్చారు. వారికి విద్య అంటే చాల అభిమానము. మా కాలేజీలో ప్రవేశించి అది అంతా ఎలావుందో చూశారు. అప్పటికి శ్రీకాకుళంలో గాలి వాన వచ్చి పైకప్పులు, రేకులు వగైరాలు ఎగిరిపోయినాయి. అసలు యీ కాలేజి Townhall Club, Government కు యిచ్చామువకదా అని క్లబ్బువాళ్లు బాగుచేయించడం లేదు. Townhall Club గదా అని, వాళ్ళే బాగుచేయించుకుంటారని Government వూరుకొంటున్నారు. మొత్తంమీద College భవనం మాత్రం రాలిపోతున్నది. అది అంతా మంత్రిగారు స్వయంగా చూచారు. అప్పుడు Headmaster పిల్లలందరు చెప్పగా వారితో నేను యీ budget లో చూస్తాను; వచ్చే సంవత్సరం కట్టించడానికి ఏర్పాటు చేస్తాను అని Public speech లో చెప్పారు. శ్రీకాకుళంలోని ప్రజలు, స్కూలు కట్టువాళ్లు అంతా ఎంతో సరదాగానిర్వుత్సాహంగా వున్నారు కాని నేటి budget లో దానినిగురించి యేమీ లేదు. శ్రీకాకుళం జిల్లాలో 40 హైస్కూల్లువున్నాయి. 40 High schools లోను సుమారు 800 మంది School final పరీక్ష సంవత్సరంవారీగా pass అవుతూ వుంటారు. అందులో కనీసం 400 మంది అయినా college కి రావడానికి అవకాశం వున్నది. విశాఖపట్నం, విజయనగరాలలో ఆ జిల్లా ప్రజలకే ఆ కాలేజీలు provide చేస్తున్నాయిగాని శ్రీకాకుళంనుంచి వెళ్ళినవారిని చేర్చుకోవడం లేదు. ఇదిఅంతా గౌరవనీయులైన మంత్రిగారికి తెలిసిన సంగతే. కాబట్టి వెంటనే శ్రీకాకుళం జిల్లాలో college ని నెలకొల్పవలసిందిగా కోరుతున్నాను. ప్రస్తుత పరిస్థితులలో విద్య ముఖ్యంగా తీసుకొంటున్న రోజులలో కూడా ఆ కాలేజీని నిర్లక్ష్యము చేయడం ప్రజలకు చాలా అసంతృప్తి కలుగుతోందని తమకు మనవిజేస్తున్నాను. రెండవది law land order వుండాలి. Collector Court శ్రీకాకుళంలోను, Police Superintendent Office విజయనగరంలోను వున్నాయి. దానినిగురించి గత budget లో 3 లక్షల రూపాయలు sanction చేశారు. ఈ budgetలో అదికూడా లేదు. శ్రీకాకుళంనుంచి ఇచ్ఛాపురం 85 మైళ్ళు. ఇచ్ఛాపురంనుంచి విశాఖపట్టణం 75 మైళ్లు. ఇచ్ఛాపురంనుంచి విశాఖపట్టణం జిల్లా కోర్టుకు వెళ్లుతున్నారు ఇప్పుడు విశాఖపట్టణం పూర్వంలాగా లేదు. పెద్దపెద్ద కార్ఖానాలు తయారవుతున్నాయి. Oil industry తయారవుతున్నది. అక్కడ కొన్ని వేల మంది ప్రజలున్నారు. సింధియాలో కొన్నివేల మంది ప్రజలున్నారు. Harbour లో కొన్నివేల మంది ప్రజలున్నారు. ఇక్కడనుంచి వెళ్ళినవారు అక్కడ సరైన వసతిలేక యిబ్బంది పడుతున్నారు. ఆస్పత్రికి వెళ్లినవారు కూడా చెట్లక్రింద వుంటున్నారు. పెద్ద పట్టణం అయిపోయింది. అందుచేత అక్కడనుంచి జిల్లా జడ్జికోర్టును శ్రీకాకుళం తెప్పించమని తమతో అంటే మొన్న డిప్యూటి మినిష్టరుగారు జిల్లా మేజస్ట్రేట్లనే జిల్లా జడ్జీలుగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆ proposal కూడా పోయేట్లు కనిపిస్తున్నది. కాబట్టి ఒక జిల్లా జడ్జిని ఏర్పాటు చేయించి ఒక జిల్లా కోర్టు యిప్పించమని మిమ్మల్ని ప్రార్థిస్తున్నాను. ఈ దఫా అయినా మీరు కనికరించి ఆ ఏర్పాటు చెస్తారని ఆశిస్తున్నాము.

THE HON. DR. B. GOPALA REDDI:— ఎందుకు చెయ్య లేకపోతున్నారో గమనించారా?

SRI P. SURYANARAYANA:— శ్రీకాకుళంనుంచి టెక్కలికి R.D.O. Office తీసుకపోయారు. దానికి నిరుడు budget లో R.D.O. Office కట్టించడానికి provide చేశారు. దానికి యీ సంవత్సరం budget లో తగ్గించేసి ఏదో token grant గా రూ. 1,000 లు చేసినట్లు కన్పిస్తున్నది. ఈ సంవత్సరం అయినా R.D.O. Office టెక్కలిలో నిర్మించమని మిమ్ములను కోరుతున్నాను. టెక్కలిలో ముఖ్యమైన రోడ్డు కచేరీకి వెళ్ళే రోడ్డు తారు రోడ్డుగా వేయడానికి District Board లో ఇదివరకే sanction అయి చాలాకాలమయింది. ఆ రోడ్డును అయినా వేయించమని మిమ్ములను టెక్కలి ప్రజల తరఫున వినయపూర్వకంగా కోరుతున్నాను. Treasury Deputy Collectors office యీ 6 సంవత్సరాల నుంచి విశాఖపట్టణం లోనే వున్నది. దాని భవనానికి చాలా యెక్కువ సొమ్ము అవసరం లేదు. ఎక్కడైన చిన్నది కట్టినట్లయితే సరిపోతుంది. దానికి లక్షలు అవసరంలేదు. కొన్ని వేలైతే సరిపోతుంది. ఇక్కడనుంచి టపాలు వెళ్లడం అక్కడనుంచి టపాలు రావడం యిక్కడనుంచి జిల్లా Collector ఒక పర్యాయం తనిఖీకి రావడం యిది అంతా travelling ఖర్చులు, టపా బిల్లల ఖరీదుల వగైరా లకు చాల ఖర్చు అవుతోంది. కాబట్టి ఆ సొమ్ముతో మనకు యిక్కడ ఒక భవనం తయారవుతుంది. కాబట్టి ప్రభుత్వము గమనించి అదైనా ఏర్పాటు చేయవలసిందని చెప్పుతున్నాను. Minor Courts అభివృద్ధికి ఒక ప్రణాళిక వున్నది. Central Government వారు దానికి చాలా సహాయం చేస్తున్నారు. శ్రీకాకుళం దగ్గర 16 మైళ్ల దూరంలో కళింగపట్టణం అనే చాలా ముఖ్యమైన పట్టణం వున్నది. పట్టణాలలో భీమునిపట్టణం. విశాఖపట్టణం Madras కళింగపట్టణం అనే పేరొందినటువంటి పట్టణాలు దానికి steamer లో వేరు శెనగ, జనుము. నార వగైరాలు రవాణా నడుస్తున్నది. ఇప్పటికి షుమారు 3 సంవత్సరాలనుంచి అది బందు అయిపోయింది. Rally Company వగైరాల కంపెనీలు అక్కడ వుండేవి. ఆ Company లు, ఆఫీసులుకూడా ఎత్తే శారు. కాబట్టి యీ ప్రణాళికలో దానినికూడా పునరుద్ధరణ చేయవలసిందని గౌరవనీయులైన మంత్రిగారిని కోరుతున్నాను. ఈ కళింగపట్టణం వంశధార నది ఒడ్డున వున్నది. ఈ వంశధార నది ప్రతి సంవత్సరం కొన్ని యిండ్లను తన గర్భములోకి తీసుకొంటున్నది. District Board Office లో సగం భాగం నదీగర్భంలో కలిసిపోయింది. మంత్రులు యిక్కడికి వచ్చినప్పుడు చెపుతున్నాము. వస్తున్నారు. తనిఖీ చేస్తున్నారు. మొన్న నాగేశ్వరరావుగారు వచ్చినపుడు అది అంతా తనిఖీచేశారు. ఎన్నో చెప్తారు కాని దానిని నిర్లక్ష్యము చేస్తున్నారు. కాబట్టి గౌరవనీయులైన ముఖ్య మంత్రిగారిని నదికి యిరు ప్రక్కల కట్టలు కట్టించి వరదలనుంచి కాపాడవలసిందిగా కోరుతున్నాను. Chief Engineer శేషావతారంగారు వచ్చినపుడు నేనుగూడా వెళ్ళి వారికి

చూపించాను. తనిఖీ చేశారు. అన్నీ జరుగుతున్నాయి కాని అసలుమాత్రం జరగడంలేదు. ఇది అంతా గమనించి తగిన ఏర్పాట్లు చేయించి కళింగ పట్టణం నీళ్ళలో పడి కొట్టుకపోకుండా రక్షణ కల్గించవలెనని తమకు మనవి చేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

SRI B. APPA RAO: —అధ్యక్షా! వార్షిక budget సమావేశానికి వచ్చేటప్పుడు యేవో ఊహలు పెట్టుకొని యిక్కడకు వచ్చాము. budget చదివిన తరువాత చూస్తే గత గవర్నరుగారి budget కు యీ Budget కు యెక్కువగా మార్పేమీ లేనట్లు కన్పిస్తున్న ఒక విషయం వుంది. దీర్ఘంగా పరిశీలిస్తే మా నాయకులే చెప్పవచ్చు. "పిండికొద్ది రొట్టె" అది నిజమే కావచ్చు. కాని ఆ పిండిని రొట్టెగా చెయడంలోనే ప్రాంతీయ దురభిమానాలు ఆశ్రిత పక్షపాతం కూడా యీ budget లో కన్పిస్తోంది.

ఇది తీవ్రమైనటువంటి ఆరోపణ అని మా నాయకులు అనుకోవచ్చు. వారిస్వార్థము ఇందులో కన్పించదు గాని ఇది వారియొక్క మెత్తదనము; ఆశ్రితపక్షపాతమని అనుకోవలసివస్తుంది. ఈ బడ్జట్‌లో పన్నుల విషయము మనము తీసుకొందాము. ప్రభుత్వము ఆదాయాన్ని పెంచు కొనేసందర్భములో మనము ఎన్నికలలో ప్రజలకు ఇచ్చినటువంటి వాగ్దానాలు దృష్టిలో ఉంచుకోవలసిన అవసరమున్నది. మనము ఏ పార్టీద్వారా ప్రభుత్వాన్ని నిర్మాణముచేసుకొన్నామో ఆ పార్టీయొక్క ఆశయాలు సిద్ధాంతాలు కొన్నివున్నాయి. వాటిని దృష్టిలోపెట్టుకొని ఈ బడ్జట్‌ను ఏర్పాటు చేసుకొనేందుకు ధైర్యమైనటువంటి, సాహసోపేత మైనటువంటి చర్యలు తీసుకోవలసివున్నది. ఈ నాయకులు ఎక్కువ Department మీద ఆధారపడకూడదు. అన్నభుక్తులైనటువంటి ఆ Department వాళ్లు అన్నోత్పత్తిచేసే వాళ్లయొక్క శ్రమను దృష్టిలో పెట్టుకోరు. అది సహజంగా వారికి పరిపాటి అయిపోయింది. బ్రిటిషు పరిపాలనలో తర్ఫీదు పొందినటువంటి ఆ అన్నభుక్తులు exploitation కు అలవాటుపడి అన్నోత్పత్తుల శ్రమను దృష్టిలో పెట్టుకొనే అలవాటు పోయింది. దానిని సరిదిద్దవలసినటువంటి బాధ్యత ప్రజలనుంచి వచ్చి నటువంటి పార్టీ నాయకులమీద ఉన్నది. ఈ సందర్భములో ప్రజలకు వారు ఇచ్చినటువంటి వాగ్దానాలను దృష్టిలో పెట్టుకొనవలసిన అవసర మున్నది. ఉదాహరణకు ఒక విషయము తీసుకొందాము. రైతులు తప్పితే మాకు ఇంకెవరున్నారని పన్నులువేయడానికని చెప్పుతూవుంటారు. మొత్తము యీ గ్రామీణ ప్రజానీకం తాలూకు యావత్తు జీవితాన్ని ఆర్థికంగా control చేసేటటువంటి పెట్టుబడిదారులు మన రాష్ట్రములో ఎంత మందివున్నారు? ఎన్ని రూపాలలోవున్నారు? ఎవరు వారికి డబ్బు యిస్తు న్నారు? ఎవరు వాళ్ల వుత్పత్తులను control చేస్తున్నారు? డబ్బు ఎక్కడ వున్నది? ఒక్క విషయానికి మీరు సమాధానముచెప్పుతారా? మా

అనకాపల్లి మార్కెట్టులో ప్రభుత్వానికి అమ్మకం పన్ను రూపేణా వస్తున్నటువంటి ఆదాయం లెక్కలు తీసి ఈ సభముందుపెడతారా? Short notice question పంపిస్తే సమాధానము వుండదు కాబట్టి ఇప్పుడు అడుగుతున్నాను వచ్చేటటువంటి ఆదాయము ఏ విధంగా పోతుంది ? ఎందుకు ఒక వర్గ పక్షపాతముతోనే, ఒక వర్గ దృక్పథముతోనే వ్యవహరించాలి ఈ ప్రభుత్వము ? అదీ మెజారిటీ వర్గముతో చెలగాటంచేయడంతోనే ప్రజాస్వామికము ఎంతవరకు నిలువకలుగుతుంది ? ముందు మనము చేసినటువంటి wonders అంతటిని కొన్ని blunders వల్ల పాడుచేసికొనే గదా మనకు ఇంత opposition పెరిగింది. మా ఆవేదన అదే. ఇప్పుడుకూడా ప్రభుత్వము ఆ తప్పుమార్గంలో పడుతుందనే మేము ఆలోచిస్తున్నాము. ఉదాహరణకు ముఖ్యమైనటువంటి మార్కెట్లుగురించిన రిపోర్టు తీసుకోండి. ప్రభుత్వానికి వచ్చేటటువంటి ఆదాయము ఎక్కడికి పోతుందనే విషయము బోధపడుతుంది. ఇంకొక విషయము ఉన్నది. రెండవ పంచవర్ష ప్రణాళికలో పారిశ్రామిక అభివృద్ధి చేయడానికి మేము ఒప్పుకొంటున్నాము. కాని పరిశ్రమల విషయం ఆలోచించేటప్పుడు ఒక విషయాన్ని దృష్టిలోపెట్టుకోవాలి. కేవలము ఏదో ఒక వర్గముతో autocratic life కు అలవాటుపడి శ్రామికులను దృష్టిలో పెట్టుకోకుండా మాట్లాడుకుంటే ఏమీ ప్రయోజనముండదు. ఉదాహరణకు Sugar Factory వ్యవహారం యీమధ్యనే మన ముఖ్యమంత్రిగారు తీవ్రంగా deal చేశారు. నేను ముఖ్యమంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను. ఆంధ్ర రాష్ట్రములో ప్రజలయొక్క అండదండలుండి యావత్తుబలము వున్నటువంటి యీ ముఖ్యమంత్రిగారు ఎక్కడనుంచో పై రాష్ట్రము నుంచివచ్చినటువంటి ఒకబనియా తన orders ను మన్నించలేదంటే తాను ఏమిచర్య తీసుకొన్నారు ? ఇది పక్షపాతముకాదా ?

THE HON. DR. B. GOPALA REDDI :—వారు యీ వారంలో రావలసియుండినది. ఏదో కొన్నిపనులవల్ల రాలేకపోయినారు. ఈ నెలలో వస్తున్నారు మాట్లాడవచ్చును.

SRI B. APPA RAO :— వారితో మాట్లాడి వారిని సరిదిద్దవలసియుంటుంది. వారి విషయములో ఒకటేకాదు, ఇంకా అనేకమైనటువంటి విషయాలున్నాయి. ఆ విషయాలన్నీ దృష్టిలో పెట్టవలసి యుంటుంది. ఈ Sugar Factory తో రైతులు సహకరించడం లేదు. డబ్బు ఇవ్వడం

లేదు అంటే ఎక్కడనుంచి యిస్తారని అడుగుతున్నాను. శ్రమకుతగ్గ ఫలిత మున్నపుడు, ఫలితాన్నేఇవ్వకపోతే ఫలితానికిదగ్గ శ్రమనే శ్రామికులు పడతారనే విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. లేకపోయిన, పారిశ్రామికాభివృద్ధి జరుగదు. ఈ Factories జరుగవు. ఈవేళ మీరు Sugar Factory ని నిర్మించవలచుకొన్నప్పుడు, ఆ Factory కి ఆధారమైనటువంటి చెరుకును, పండించేటటువంటి రైతు, ఆ Factory లో చెరుకును పంచదారగా మార్చే టటువంటి కార్మికుడు వీరియొక్క భాగాన్ని, వీరియొక్క property ని, వీరి కష్టాన్ని దృష్టిలోపెట్టుకొని మీరు వ్యవహరంచేస్తే తప్ప వారికి సహాయము లభ్య మయ్యేటట్లు చేస్తే తప్ప మీరు Factories నిర్మాణం చేయడానికిగాని, పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవడానికిగాని వీలు ఉండదు అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి, ప్రజలద్వారా వస్తున్నటువంటి cess ఎంత ఉన్నది ? ఎంత గవర్నమెంటు తీసుకొంటున్నది ? దాన్ని ఏవిధంగా ఉపయోగిస్తున్నారు ? దీన్నిగురించి నేను లోగడ ఒక short notice question ఇచ్చాను. ఇచ్చినటువంటి cess ఎంతవరకు ఉపయోగించారు ? నేటివరకు Factory యజమానులు ఇవ్వవలసిన భాగాన్ని ఇవ్వలేదు. రూ 4-10-0 వస్తున్నటువంటి ఈ cess ను మూడు రూపాయలకే ఎందుకు నిర్ణయించారు. ఈ ప్రభుత్వము అనేటటువంటి ఆలోచన మా దృష్టిలో ఉన్నది. ప్రభుత్వము వాళ్ళను లొంగదీయలేకుండా ఉన్నదనే అభిప్రాయము మాకు ఉన్నది. అయితే దీంట్లో ప్రభుత్వాన్ని నడిపించే వారికి స్వార్థమున్నదనికాదు. ఇది వారి మెత్తదనము. ఆఫీసులో ఉన్నటువంటివారి అండదండలు వారికి ఉన్నాయి. వారి రిపోర్టులమీద ఆధారపడి ప్రభుత్వము వ్యవహారము చేస్తున్నదనే విషయము మా దృష్టిలో ఉన్నది. అందుచేత మేము పడుతున్నటువంటి శ్రమ నిష్ప్రయోజన మవుతున్నది. ఒకవేళ Factory వాళ్ళు అనుకోవచ్చును, ప్రభుత్వముయొక్క అండదండలు లేకనె మేము పెట్టుబడుల వల్లనే సాధిస్తున్నామని, కాని ప్రభుత్వముయొక్క అండదండలు కనుక ఈ Factory యజమానులకు లేకపోతే, ఈ Factories ఎక్కడ వెళ్ళుతాయో, ఎంతదూరము వెళ్ళుతాయో చూస్తామని మేముకూడా అనుకొంటున్నాము. ఆ విధముగా అనేటువంటి సాహసము, ధైర్యముకూడ మాకు ఉన్నది. అయితే ఒక విషయము మాత్రము ప్రభుత్వము గుర్తించాలి, మనకు opposition పెరుగుతూంది అంటే, మనము చేస్తున్నటువంటి అవకతవకలవల్లనే అది పెరుగుతూంది. ఇంకా ఇక్కడ ఈ మూడు కుర్చీలలో కూర్చొనిఉన్న కమ్యూనిస్టులు, ఇంకా

కొంతమంది సోషలిస్టులు మిగిలి ఉన్నారంటే. ఇల్లాంటి కొన్ని అవకతవకల వల్లనే. Taxation విషయములో మాత్రము మీకు ఒక విషయం దృష్టికి తీసుకొని వస్తున్నాను. పెట్టుబడిదారు దగ్గరనుండి మనకు రావలసిన డబ్బును ఏవిధంగా తీసుకోవాలని అనుకొంటున్నారు? ఇదేదో గవర్నమెంటుకు డబ్బు రాకూడదనేది మాదృష్టిలో పెట్టుకొని మాపార్టీవారు ప్రతిఘటిస్తున్నామనే భావము మీ బుర్రలో ఏర్పడిపోయింది. అంతేగాదు ప్రజాస్వామ్యాన్ని ఎంతవరకు నిలబెట్టుకోడానికి, ప్రజలవద్ద ఎక్కడనుంచి డబ్బు రావాలని, మీ ఆదాయాన్ని కూడబెట్టుకోడానికి మీరు ఈ సూచన ఇచ్చారు? ఈ surcharge ని వేయడంలో ఇది socialistic step అన్నారు. ఈ విధంగా గ్రామికులమీద వేసేటటువంటి పన్నైనా మీకు socialistic step గా కనిపించింది అని నేను అడుగుతున్నాను. ఇది బడ్జెటు కాబట్టి అడగడంలో ఏమీ జంకు ఉండకూడదు. మీకు ఎవరూ పెట్టుబడిదారులు కనిపించలేదా? వడ్డీ వ్యాపారస్తులు కనిపించలేదా? బస్సు యజమానులు కనుపించలేదా? Buildings కలవాళ్ళు కనిపించలేదా? Property ఉన్నవాళ్ళు కనిపించలేదా? మీరు పన్నులు తీసుకోడానికి, ఒకప్రక్కన ఉత్పత్తి పెంచుకోవాలని మనము మనము ఆలోచిస్తూ, రెండవ ప్రక్కన వాళ్ళు exhaust అయి అయిపోయినప్పటికి, వాళ్ళుతప్పితే మాకు ఇతర మార్గాలు లేవంటూ కేవలం ఒక్క దృష్టితోనే మీరు పోతూఉన్నారంటే, ఇది మీయొక్క స్వార్థభావము కాదుగాని మీరు ఆర్థికశాఖకు కేవలం లొంగిపోవటమే అని చెప్పవలసి యుంటుంది. ఆర్థికశాఖలో ఉన్నటువంటి ఉద్యోగస్తులు dictate చేస్తే ఆ dictation కు మీరు లోబడిపోతున్నారని నేను భావిస్తున్నాను. కాబట్టి విషయాన్ని మీరు పునారాలోచించుకొని సమగ్రంగా పరిశ్రమల పాలిసీని అభివృద్ధి చేసుకోడానికి ప్రయత్నించండి. రెండవది ఈ taxation ను ఇంకా అభివృద్ధి చేసుకోవాలి. మనకు ఇంకా డబ్బు వచ్చే మార్గాలు ఉన్నాయి. కాని దాన్ని కేవలం మోయగల్గినవారిమీదనే వేసి ఆ డబ్బును తీసుకొని రాష్ట్రాభివృద్ధికి ఇంకా ఎక్కువకృషి చేయవలసిందని మీకు మనవిచేస్తున్నాను. ఇంకొక విషయంకూడ చెప్పదలచుకొన్నాను. ఇప్పుడు జమీందారీ ప్రాంతాలు వెనుకబడివున్నాయని, ప్రాంతీయ దురభిమానము అనే విమర్శ ఉన్నది. మీరు జిల్లా ప్రాతిపదికగా minor irrigation కు అవకాశమివ్వమని లోగడ బడ్జెట్ సమావేశములోకూడ కోరి ఉన్నాను. 15 సంవత్సరములనుండి కోరుతున్నాము. అది న్యాయమైనటువంటి విషయము. కాని అది మీరు దృష్టిలో పెట్టుకోలేదు. Irrigation

విషయంలో ఈ జమిందారీ ప్రాంతాలను కేవలం ignore చేసినారని చెప్పక తప్పదు. న్యాయానికి మీరు కట్టుబడండి. మీరు ఇచ్చేటటువంటి Budget ఎటువంటిదో ఆలోచించండి. కేవలం పట్టణాలు పెరిగితే సరిపోతుందా? 20 లక్షల పైచిల్లరగా ఉన్నటువంటి Rural ప్రాంతాలకు మీరు చేసినటువంటి సేవ ఏది? సేవచేసి దానికి పన్నులు తీసుకోవడమనేది ప్రభుత్వ ధర్మము. సేవచేయకుండా పన్నులు తీసుకోవాలని అంటున్నారు. అందులోను అధికంగా తీసుకోవడం ఎక్కడి ధర్మమని నేను అడుగుతున్నాను. ఇది సవతితల్లిప్రేమ అనిపించుకొంటుంది. ఈవేళ రాజకీయ నాయకత్వము మీచేతిలో ఉండవచ్చు, కాని అది మారుతూ ఉంటుంది ఈ అన్యాయాన్ని అరికట్టడానికి మీరు నిజంగా కృషిచేయాలి. పట్టణాలలో మీకు కొంతమంది పెద్దలైనటువంటి స్నేహితులు ఉన్నారని మాకు తెలుసు. కాని పట్టణాలనే పట్టుకొని గ్రామీణ ప్రాంతాలవారిని మరచిపోతున్నారని మీకు ఒక విషయాన్ని ఉదాహరణగా హెచ్చరిక చేస్తున్నాను. లోగడ ఆర్థిక మంత్రిగారు పట్టణములలో ఉంటూ పల్లెలకు వెళ్ళకుండా ఉండేవారు. సమయము వచ్చింది. పరీక్షలలో ఆయన తప్పిపోయారు. ఇదిమాత్రము గుర్తించవలెనని హెచ్చరికచేస్తూ, నేను పార్టీ సభ్యుడుగా నా కర్తవ్యం ప్రకారం దీనికి వోటుచేయక తప్పదు కాబట్టి వోటు యిస్తున్నానని చెప్తూ ఈ అవకాశము ఇచ్చినందుకు అధ్యక్షులవారిని అభినందిస్తున్నాను.

The House then adjourned to meet again at 8-30 a.m. the next day.

KURNOOL: PRINTED BY THE SUPERINTENDENT, ANDHRA GOVERNMENT PRESS